RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 311 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, ఫిబ్రవరి, 15, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774




## అయ్యా తాసిల్దార్.. నీ ప్రతాపం
# ముసలి వాళ్ళ పైనేనా..?

- వందల కొద్ది కబ్జారాయులను వదిలేసి ముసలోళ్లపై కక్ష సాధింపులా..?
- ప్రభుత్వ భూముల్లో పెద్దల జోలికి వెళితే నీ తోలు తీస్తారని భయపడ్డావా !
- అమాయక దళిత వారిపై కేసులు బనాయించడం నీ హాబీ నా ?
- పేట1228 సర్వేనెంబర్లోనీ 100 సంవత్సరాలు పైబడిన వారి పైనానీ ప్రతాపం!
- ఏ నుండి జెడ్ వరకు పాసు పుస్తకాలు జారీ చేసిన ఘనత నీదేనా !
- 2783 ఎకరాల ప్రభుత్వం భూమిని కబ్జా చేసిన వారికి నీ దీవెనలా?
- ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి అమాయకులపైనేనా నీ ప్రతాపం..?
- కోర్టులో కేసులు ఉన్నాయంటూ రక్షక బటుల సమాచారం..!?
- నడవలేక మంచానికి పరిమితమైన వారిపై రెవెన్యూ శాఖ వేధింపులు ?

12లో..





## అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం
# మరింత బలోపేతం

- ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు - అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు
- అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది - ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ

వాషింగ్టన్,ఫిబ్రవరి14 : అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాలద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్–అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి.ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్–అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని,మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు.

ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెం ట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు.

ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు.



### మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ యూ ఆర్ గ్రేట్ అంటూ..!
## ప్రధాని మోదీకి ట్రంప్ స్పెషల్ గిఫ్ట్..

(తెలంగాణ పత్రికబ్యూరో) ఫిబ్రవరి14: అమెరికా పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయ్యారు ప్రధాని మోదీ. తొలుత బస చేసిన బ్లెయిర్ హౌస్‌కు వెళ్లారు ప్రధాని మోదీ. అక్కడ ఇద్దరి భేటీ సందర్భంగా ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది.ట్రంప్ తన గుర్తుగా,ఓ బుక్‌ను మోదీకి బహూకరించారు.తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. భారత్‌లో పర్యటన సందర్భంగా అక్కడ దిగిన ఫొటోలతో కూడిన బుక్‌ను గిఫ్ట్‌గా ఇచ్చారు. భారత్‌తో,ము ఖ్యంగా ప్రధాని మోదీతో తనకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు,ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది.ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన హౌడీ మోదీ,ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన నమస్తే ట్రంప్ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయి.ఈ పుస్తకంపై మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ యూఆర్ గ్రేట్ అని రాసి ట్రంప్ సంతకం చేశారు. అనంతరం పుస్తకంలోని పేజీలను తిప్పుతూ వీరిద్దరూ ఉన్న ఫొటోలను మోదీకి, ట్రంప్ చూ పించారు.

అనంతరం వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇరు దేశాల పరస్పర వాణిజ్య, రక్షణబంధం బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు దేశాధినేతలు తెలిపారు. అమెరికా పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు తిరుగుపయనమయ్యారు.



## యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై
# కీలక నిర్ణయం
### విద్యాశాఖకు సీఎం ఆదేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి, 14,తెలంగాణ పత్రిక :
యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతీ నియోజకవర్గంలో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ స్థలాల సేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

వంద నియోజవర్గాల్లో నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నియోజకవర్గాల్లో స్థలాల కేటాయింపుల్లో పూర్తయిన వాటికి అనుమతులకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రతిపాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు.అనువైన స్థలంలేనిచోట ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలని సూచించారు. కలెక్టర్లు ఫీల్డ్ విజిట్ చేసి వీలైనంత త్వరగా స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.


# వన్ నేషన్ వన్ స్టూడెంట్
## కేంద్ర విద్యాశాఖ కీలక నిర్ణయం
## ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులందరికీ అపార్ ఐడీ

(తెలంగాణ పత్రిక బ్యూరో ) ఫిబ్రవరి13: దేశవ్యాప్తంగా ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులందరికీ అపార్ ఐడీ అందించాలని కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో విద్యాశాఖ ఆ దిశగా చర్యలు చేపట్టింది.వచ్చే జూన్ నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని ఇప్పటికే అన్ని యూనివర్సిటీల,కళాశాలల యాజమాన్యాలను ఆదేశాలు జారీచేసింది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ వన్ నేషన్–వన్ స్టూడెంట్ పేరిట 12 అంకెల ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ అదే అపార్ గుర్తింపు సంఖ్య ఇవ్వాలని కేంద్ర విద్యాశాఖ నిర్ణయించింది. అందులో భాగంగానే అపార్ ఐడీలను రూపొందించడంలో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది అంబేద్కర్ యూనివర్సిటీ.ఇప్పటికే 75 శాతం అపార్ ఐడీలను క్రియేట్ చేసింది.జాతీయ స్థాయిలో నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో రాష్ట్ర కళాశాల విద్యాశాఖ అధికారులు




వెల్లడించారు.రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థులకు పూర్తి స్థాయిలో అపార్ ఐడీ క్రియేట్ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లుతున్నట్లు తెలిపారు. సాంకేతిక పరమైన సమస్యలు వస్తే నిపుణులు వెంటనే ఆవిద్యార్థికి అవసరమైన సహాయాన్నిఅందిస్తూ అపార్ ఐడీ పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. దీంతో కేంద్ర విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాటి, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని అభినందించారు.100 శాతం అపార్ ఐడీలు అతి త్వరలోనే పూర్తిచేసి రికార్డ్ క్రియేట్ చేయాలన్నారు.

# ఫాస్ట్ ట్యాగ్ కొత్త రూల్స్..!
## పాటించకపోతే డబుల్ టోల్ తప్పదు! - బ్లాక్ లిస్ట్ లోకి వెళ్తే ఏం చేయాలి..?




(తెలంగాణ పత్రిక బ్యూరో) ఫిబ్రవరి14: జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాల వద్ద రద్దీని తగ్గించేందుకు, వాహనదారులు గంటల తరబడి వేచి ఉండకుండా త్వరగా తమ గమ్యస్థానాలను చేరేందుకు ఫాస్ట్‌ట్యాగ్ ప్రవేశ పెట్టారు.

**ఫాస్ట్ ట్యాగ్ కొత్త రూల్స్ పాటించకపోతే డబల్ టోల్ తప్పదు..!**

ఈ ఫాస్ట్ ట్యాగ్ విధానంతో డిజిటల్ ట్రాన్సాక్షన్స్ విధానాన్ని కూడా ప్రోత్సహించబడుతుంది.కాగా ఫాస్ట్ ట్యాగ్ లో కొత్త రూల్స్ వచ్చాయి.ఫిబ్రవరి 17 నుంచి ఈ నియమాలు అమల్లోకి రానున్నాయి.వాస్తవానికి, ఫాస్ట్ ట్యాగ్ బ్యాలెన్స్ ధ్రువీకరణకు సంబంధించిన నియమాలను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) అమలు చేస్తోంది. నూతన నియమాలకు తెలుసుకోకపోతే అదనపు ఛార్జీలు కట్టాల్సి వస్తుంది. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి,టోల్ ప్లాజాకు చేరుకున్నప్పుడు ఫాస్ట్‌ట్యాగ్ బ్లాక్‌లిస్ట్‌లో ఉండకూడదు. లావాదేవీ రిజెక్ట్ అయితే, రెట్టింపు టోల్ చెల్లించాల్సి ఉంటుంది.అంతే కాకుండా టోల్ ప్లాజాకు చేరుకోవడానికి ముందు 60 నిమిషాల కంటే ఎక్కువ కాలం ఫాస్ట్‌ట్యాగ్ బ్లాక్‌లిస్ట్‌లో ఉంటే,అది తెలిసి కూడా10 నిమిషాల పాటు బ్లాక్‌లిస్ట్‌లోనే కొనసాగితే పేమెంట్ రిజెక్ట్ అవుతుంది. అందుకే ఎప్పటికప్పుడు మీ ఫాస్ట్‌ట్యాగ్‌ను చెక్ చేస్తూ ఉండండి. ఫాస్ట్‌ట్యాగ్ బ్లాక్‌లిస్ట్‌లో చేరడానికి 60 నిమిషాల ముందు టోల్ దగ్గర స్కాన్ చేసిన 10 నిమిషాలలోపు (మొత్తం 70 నిమిషాల్లో) రీఛార్జ్ చేసుకోవాలి.ఇలా చేస్తే లావాదేవీలు సక్సెస్ అవుతాయి.అదనపు భారం ఉండదు. ఇదొక్కటే కాదు కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేయకపోవడం,ఛాసిస్ నంబర్‌కు,వెహికల్ నంబర్‌కు మధ్య తేడా ఉన్నా,ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళ్తుంది.దీనికి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

**బ్లాక్ లిస్ట్ లోకి వెళ్తే ఏం చేయాలి..?**

ఈ అంశంపై చాలా మందికి క్లారిటీ రావడం లేదు.అందుకే ఉదాహరణతో తెలుసుకుందాం మధ్యాహ్నం1 గంటలకు మీ ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళ్లింది అనుకుందాం మీరు 2.30 గంటలకు టోల్‌ప్లాజాకు చేరుకున్నారు.మీ ట్రాన్సాక్షన్ రిజెక్ట్ అవుతుంది.ఇక్కడ దాదాపు గంటన్నర సమయం పట్టింది.అయితే 70 నిమిషాల్లోగా బ్లాక్‌లిస్ట్‌కు సంబంధించిన వివరాలు మీరు చూసుకొని దాన్ని సరి చేసి కేవైసీని పూర్తి చేయడం చేస్తే లావాదేవీలో ఎలాంటి ప్రాబ్లమ్ రాదు.ఇదొక్కటే కాదు మీ టోల్ రీడ్ పూర్తైంది అనుకుందాం 10 నిమిషాల తర్వాత మళ్లీ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళ్తే ఆ లావాదేవీ తిరస్కరించబడుతుంది. అందుకే ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ముందుగానే రిఛార్జ్ చేసుకోవడం మంచిది.



# బీసీల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

## - బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్- ఎంత జనాభాకు అంతేవాటా:కాంగ్రెస్ మాట- బిఆర్ఎస్ పాలనలో బీసీలకు అన్యాయం

తెలంగాణ పత్రిక,హైదరాబాద్ ఫిబ్రవరి 14: బీసీ కుల గణన అనంతరం బీసీ డెడికేషన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా 42 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ భవిష్యత్తులో న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను స్వాగతిస్తున్నామని అన్నారు. బీసీల కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ మహా యజ్ఞానికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.ఎంత జనాభాకు అంతవాటా అనేది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే స్ఫూర్తికి నిలబడి పనిచేస్తుందని రాష్ట్ర ఆవిర్భావం నుంచి పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం అన్ని వర్గాలను ముఖ్యంగా బీసీలను అణగదొక్కిందని స్థానిక ఎన్నికల్లో 34 శాతంగా ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించి వారికి తీరని అన్యాయం చేసిందని, ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల కోసం అప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాన్ని మాజీ సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని అయితే ఇప్పుడు అదే పార్టీ ఎమ్మెల్సీ కవిత బీసీ రిజర్వేషన్ల కోసం రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం బీసీ సమాజం గమనిస్తుందని, ఒక వేలు ఎదుటివారి వైపు చూయిస్తే మిగిలిన మూడు వేళ్ళు మనల్ని చూస్తాయని ఆమె గమనించాలని చురక అంటించారు. అధికారంలో ఉన్న సమయంలో బీసీలకు అన్యాయం చేసిన పార్టీ ఆ అంశంపై పోరాటం చేస్తాం అనడం అవకాశవాద రాజకీయానికి అతి పెద్ద ఉదాహరణ అవుతుందని అన్నారు. రాష్ట్రం అధికారంలోకి వచ్చిన తొలిదశలోనే 28 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశారని బీసీ



సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీటిని నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఈ విద్యాలయాలలో బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ, ఇతర వర్గాల లోని పేద విద్యార్థులు కులాలకు మతాలకు అతీతంగా విద్యను అందిస్తున్నామని రాష్ట్రంలో వంద నియోజకవర్గాలలో సుమారు 12 వేల కోట్ల రూపాయలతో వీటిని నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని గత ప్రభుత్వం క్యాంప్ ఆఫీసులకు, కలెక్టర్ కార్యాలయాలకు, కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వ గురుకులాల నిర్మాణాలను పట్టించుకోని విషయం తెలంగాణ ప్రజలందరికీ విధితమేనని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సకల వసతులతో ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మాణాలు చేపట్టిందని ఇవి దేశానికే ఒక రోల్ మోడల్ గా నిలుస్తాయని అన్నారు. మహాలక్ష్మి స్కీంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలు సంఖ్య భారీగా పెరిగిందని, మహాలక్ష్మి స్కీమ్ వెనకబడిన పేద వర్గాల మహిళలకు వరంగా మారిందని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

# ముస్తఫానగర్ సమస్యలపై అధికారులకు వినతి పత్రం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామ సమస్యలపై శుక్రవారం రోజున తహసిల్దార్ ఎంపీడీవో లకు వినతి పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా గ్రామంలో త్రాగునీటి సమస్య వీధిలైట్లు రాకపోవడంతో రాత్రి పూట ఊరు మొత్తం అంధకారంగా మారి పోతుంది రాత్రిపూట విష పురుగులు వీధి కుక్కలు పందుల బారిన పడి గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు చెత్త సేకరణ కూడా సరిగా చేయడం లేదు ముస్తఫానగర్ గ్రామానికి హెల్త్ సెంటర్ మంజూరు చేసి చాలా రోజులు అవుతుంది స్థలం కోసం ప్రభుత్వ భూమి ఉన్నటువంటి ప్రాంతంని మార్కింగ్ చేసి ఇవ్వమని చాలాసార్లు విన్నవించినాము అది కూడా తొందరగా పూర్తి చేయమని కోరుచున్నాము పై సమస్యల కోసం అధికారులకు వినతి పత్రం అందించామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు ఐలేని నర్సింగరావు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శివంది దేవేందర్ మాజీ వార్డ్ మెంబర్ ఫోరం మండల అధ్యక్షులు బండ రమేష్ టిఆర్ఎస్ నాయకులు బండరాములు వీరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ బిజెపి అధ్యక్షులు ఓంకార్ యాదవ్ స్వగృహానికి తెలంగాణ రాష్ట్ర కుర్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాలశెట్టి రావడంతో ఆయనకు సంబంధించిన జరిగింది

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 శుక్రవారం ఉదయం న్యాల్ కల్ మండలం లోని వడ్డీ గ్రామంలో బీజేపీ న్యాల్ కల్ మండలం మాజీ అధ్యక్షులు ఓంకార్ యాదవ్ స్వగృహానికి తెలంగాణ రాష్ట్ర కుర్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాలశెట్టి కుర్మ రావడం జరిగింది ఈ సందర్భంగా ఓంకార్ యాదవ్ వారికీ సన్మానం చేసిన అనంతరం మాలశెట్టి కుర్మ మాట్లాడుతూ రానున్న రోజు ల్లో బీసీ కీ రావలసిన రిజర్వేషన్ ఇచ్చి న్యాయం చేయకుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం పై ఉద్యమలు చెప్పడతాం అని వారు అన్నారు బీసీ లు ఎక్కడ దగ్గొద్దు మా రిజర్వేషన్ మాకు ఇవ్వాలని వారు అంన్నారు ఈ కార్యక్రమం లో కుర్మ సంక్షేమ సంఘం న్యాల్ కల్ మండలం అధ్యక్షులు నర్సప్ప ఓంప్రకాష్ నర్సింలు తదితరులు ఉన్నారు



# సాయి ఎక్సలెంట్ స్కూల్ నందు డార్విన్ పరిణామ క్రమంపై అవగాహన సదస్సు

### ఈ సదస్సులో పాల్గొన్న లాయర్ మక్కడ



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని, సాయి ఎక్సెంట్ స్కూల్ నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక సాయి ఎక్సలెంట్ స్కూల్ పాపకొల్లు రోడ్డు జూలూరుపాడు నందు జన విజ్ఞాన వేదిక బాధ్యులకు ఏర్పాటుచేసిన ఓరియంటేషన్ ప్రోగ్రాంలో లాయర్ మక్కడ మాట్లాడుతూ, పిల్లల లో ముడనమ్మకలుతొలగిపోయే బావి భారత పౌరులగా నేటి తరా నికి బంగారు భవిష్యత్తు ఏర్పడేలా చెయ్యాలని ఆయన వివరించారు అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ అరెబోయిన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి విద్యార్థులను చైతన్య వంతులుగా తీర్చిదిద్దే విధంగా మంచి విద్య నీ అందిస్తూ బట్టి పట్టి చదివే విధానం ను పిల్లల లో తొలగించి లెసన్స్ పై అవగాహన వచ్చేవిధంగా యోగ కార్యక్రమాలు మరియు ఆటలు పాటలు కో సర్క్యులర్ కార్యక్రమాలు పాఠశాల లో నిర్వహిస్తూ ప్రతి విద్యార్థి లో మానసిక ఉల్లాసం పెంచేలా చెయ్యడమే మ కర్తవ్యం గా భావిస్తున్నాము కావున నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని అనేది మా సాయి ఎక్సలెంట్ స్కూల్ యొక్క ముఖ్య ఉద్దేశం అదేవిధంగా తన చుట్టూ ఉన్న వాతావరణ జీవన శైలిని మార్చుకునేవిధంగా తయ్యారు చేస్తాము అని ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన సదస్సు ద్వారా వివరించడం జరిగినది అదేవిధంగా అనేక మంది ప్రముఖు లు పాలొన్నారు, వారిలో ముఖ్యులు రాష్ట్ర బాధ్యురాలు, ఏ. కస్తూరి , జె వి వి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్ రావు గారు, జె వి వి, జిల్లా శాఖ సెక్రెటరీ సిహెచ్ .తిరుమల పాలు మొదలైన వారు పాల్గొన్నారు.

# టీజీఐఐసీ భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి

## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక): జిల్లాలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఐఐసీ) కీ కేటాయించిన భూముల భూసేకరణ వేగంగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా టీజీఐఐసీ, రెవెన్యూ, సర్వే అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేటాయించిన ఆయా మండలాల్లో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికీ కేటాయించిన భూముల భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చెయ్యాలని సూచించారు. మండలాల వారీగా తహసీల్దార్, సర్వే అధికారులు కేటాయించిన ప్రభుత్వ, పట్టా, అసైన్డ్ భూములు ఎన్నో పరిశీలించాలని సూచించారు. భూసేకరణ పూర్తి కాగానే భూమి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకోవాలని టీజీఐఐసీ అధికారులకి తెలిపారు. కొన్ని భూముల వివరాలు పాత విధానంలో ఉన్నందున కొత్త భూసేకరణ వివరాల ప్రకారం పత్రలు తయారు చేసుకోవాలి. భూసేకరణను డ్రోన్ ద్వారా కొలతల తీసుకుంటే సులభంగా.. వేగంగా పని పూర్తి అవుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను సంబంధిత ఆర్డీవోలు ఎల్లప్పుడూ పర్యవేక్షణ



చెయ్యాలన్నారు. టీజీఐఐసీ, రెవెన్యూ, సర్వే అధికారుల సమన్వయముతో భూసేకరణ వేగంగా పూర్తి చెయ్యాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు సదానందం, చంద్రకళ, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధ, డీజీఎం ఉమా మహేశ్వర్, డిఈ జ్యోతి, డిఎం మహేశ్వర్ మండల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ పై తిరుగుతున్నాడని

# దళితుని రెండు చేతుల నరికివేత

## - దళిత యువకుని చేతులు నరకడం దుర్మార్గపు చర్య- కులోన్మాధులను కఠినంగా శిక్షించాలి- తమిళనాడు రాష్ట్రం 10 కోట్ల పరిహారం అందించాలి- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 14: తమిళనాడు రాష్ట్రం శివగంగా జిల్లాలో దళిత యువకుడు అయ్యస్వామి బుల్లెట్ బైకును కొనుగోలు చేసి నడుపుతుంటే జీర్ణించుకోలేని అగ్రవర్ణ ఆధిపత్య యువకులు పాశవికంగా ఆ యువకుని రెండు చేతులను నరకడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా దళితులను ఇంకా మనుషులుగా చూడడం లేదని ఈ వివక్షతలను రూపుమాలపాల్సిన పాలకులే పెంచి పోషిస్తున్నారని పాలడగు నాగార్జున వారన్నారు.ఈ దేశంలో మోడీ మతోన్మాదాన్ని తీవ్రంగా పెంచి పోషిస్తున్నాడని మోడి మూడోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత దళితులపై దాడులు తీవ్రమయ్యాయని అన్నారు.మన్మధర్మ శాస్త్రం సూచించిన వర్ణ వ్యవస్థను అమలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు.ఉత్తర భారత దేశంలో దళితులపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయి అన్నారు. అదేవిధమైన పరంపరను కొనసాగించడానికి దక్షిణ భారతదేశంలో బీజాలు వేస్తున్నారన్నారు. మతపరమైన దాడులపై స్పందించినంత వేగంగా కులోన్మాధ దాడులపై ఈ పాలకులు స్పందించడం లేదన్నారు.బుల్లెట్ బైక్ పై తిరిగే అర్హత ఈ దేశంలో దళితులకు లేదా అన్నారు.భారత రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులు దళితులకు వర్తించవా అన్నారు.దళిత యువకుని



చేతులు నరికిన ఆధిపత్య వర్గాల యువకులను ఫాస్ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి 45 రోజుల్లో కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు న్యాయవ్యవస్థ త్వరితగతిన శిక్షల విధించకపోవడంతోనే దళితులపై ఆధిపత్య కులాలు మరింత పెట్రేగిపోతున్నాయని వారన్నారు. సమసమానత్వాన్ని నెలకొల్పాల్సిన పాలకులు అసమానత్వలను సృష్టిస్తున్నారని ఆధునిక ప్రజాస్వామ్య సమాజంలో ఈ వివక్షతలు మంచిది కాదన్నారు.

## విద్యార్థులకు ఎటువంటి

# ఇబ్బందుల్లేకుండా చూడాలి

### గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 14 ( తెలంగాణ పత్రిక): ఇల్లందు మండలం రొంపేడు గ్రామం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను తనిఖీ చేసి సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. ఈ తనిఖీలు భాగంగా తరగతి గదిలో విద్యార్థినీలతో మమేకమై విద్యార్థులు ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాం శాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా?మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? మోనూ ఎలా ఉంది?అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థినిలు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలను అవరోధించాలని, వసతి గృహంలో కానీ పాఠశాలలో కానీ ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వన్డే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీకు వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు నిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకోవటానికి అన్ని సదుపాయాలు కల్పించాలని, దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఛాంపియన్షిప్ సాధించిన దీక్షిత్ ని అభినందించిన జిల్లా ఎస్పీ

చుంచుపల్లి మండల రిపోర్టర్ ఫిబ్రవరి 14( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని రుద్రంపూర్ ప్రాంతానికి చెందిన, దీక్షిత్ ని అభినందించిన, జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజ్ ఐపీఎస్, ఈనెల తేదీ 11/02/2025 నుండి 12/02/2025 జే. న్ గవర్నమెంట్. పాలిటెక్నిక్ రామంతాపూర్ హైదరాబాదులో జరిగినటువంటి స్టేట్ లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రుద్రంపూర్ పాలిటెక్నిక్ లో ప్రథమ సంవత్సరం చదువుతున్న జరుపుల దీక్షిత్ అథ్లెటిక్స్ విభాగంలో పాల్గొని 100మి, 200మి లాంగ్ జంప్ లో మూడు బంగారు పతకాలు డిస్కస్ త్రో లో, 400మి లో రెండు రాజత పతకాలు సాధించి ఛాంపియన్షిప్ సాధించాడు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పతాకాలు అందించి అభినందిస్తూ క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని చెప్పటం జరిగింది, ఈ కార్యక్రమంలో



ఎం టి ఓ సుధాకర్ రావు ,జాతీయ క్రీడాకారులు ఎండి బాబ్జి, అమిత్, కోచ్ డి. సుష్మ భాయ్ మల్లికార్జున్ రావు న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ సభ్యులు నాగరాజు,శ్రీనివాస్, వేణు, నరేష్ అభినందనలు తెలియజేశారు,

## పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు జోహార్లు




ఊరుకొండ ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక):నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకట బలరామయ్య సెంట్రల్ స్కూల్ వారు వారి సుమారు 400 మంది విద్యార్థినీ విద్యార్థులతో ఊరుకొండ మండల కేంద్రంలో వీర జవాన్లకు నివాళి అర్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వీర జవాన్లకు జై జవాన్ అమర్ హే అమర్ హే వీర జవాన్ అమర్ హై అంటూ నినాదాలు చేస్తూ ఊరుకొండ మండల కేంద్రంలోని వీధుల వెంట ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా మేకల శ్రీనివాసులు మాజీ సర్పంచ్ నవ భారతీయ అసోసియేషన్ అధ్యక్షులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మరియు పలువురు స్కూల్ యాజమాన్యాన్ని అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి

# ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న అనిల్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా శుక్రవారం గాంధీభవన్ లో ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డిని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్టిపల్లి అనిల్ రెడ్డి కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అమరవీరుల స్థూపం నుండి గాంధీభవన్ వరకు జరిగిన ర్యాలీలో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనారెడ్డి, ఇండియన్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ శ్రవణ్ రావు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్, గుర్రం శ్యాంసుందర్ రెడ్డి, గజ్వేల్ యువజన కాంగ్రెస్ నాయకులు నందకుమార్, శ్రవణ్ రెడ్డి, మహబూబ్, ముకుంద్ రెడ్డి, కార్తీక్, ప్రశాంత్, నాగరాజ్ యాదవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ప్రకృతి విధ్వంసం తక్షణ మేలుకొలుపే మార్గం

ప్రపంచ మానవాళి ఇప్పుడు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ప్రకృతి విధ్వంసం. పర్యావరణ మార్పుల ద్వారా ఎదురవుతున్న సమస్యలు, అకాల వర్షాలు, వరదలు, విపరీతమైన ఎండలు,మారుతున్న రుతువులు ఇదీ ప్రస్తుతం ప్రపంచ పరిస్థితి. ఎడారుల్లో వరదలు వస్తున్నాయి, హిమాలయాల్లో మంచు మాయమవుతున్నది. ఓవైపు నగరాలు మునిగి పోతున్నాయి. మరోవైపు గ్రామాలు నీటి కోసం అల్లాడుతున్నాయి. రుతువులు గతి తప్పుతున్నాయి. కరోనా వంటి కొత్త జబ్బులు భయపెడుతున్నాయి. వీటన్నింటికీ మూలం అంతరిస్తున్న అడవులు, కనుమరుగవుతున్న పచ్చదనం. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితహారం కృషి హైదరాబాద్ సిగలో మరో కలికితురాయి చేరింది. 2020 సంవత్సరానికిగాను హైదరాబాద్ మహానగరం 'ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్'గా గుర్తింపు పొందింది. ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనాభా విపరీతంనైజేషన్, అర్బోర్ డే ఫౌండేషన్ సంయుక్తంగా హైదరాబాద్‌కు ఈ పురస్కారాన్నిచ్చాయి. జనాభా పెరగటమే కాదు, పెరుగుతున్న ప్రజల అవసరాల కోసం జరుగుతున్న అభివృద్ధి ప్రకృతికి గొడ్డలిపెట్టు అవుతున్నది. సహజ వనరులను విచక్షణారహితంగా వాడుతున్నా రు. మరి ఈ విధ్వంసా నికి అంతం లేదా, పౌరులుగా మన బాధ్యత ఎంతన్నది ఒక్కసారి ప్రతీ ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. మన వంతుగా ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు, పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ఎలా నడుం బిగించామన్నది ముఖ్యం. ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యతగా పర్యావరణ హితానికి పాటుపడాలి. నడిచే ప్రకృతి పాఠశాల: పద్మశ్రీ జాదవ్ పయంగ్ సమాజ హితాన్ని కోరుతూ చేసే నిస్వార్థ ప్రయత్నం ఆలస్యంగానైనా గమ్యాన్ని ముద్దాడుతుంది. పద్మశ్రీ, ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన జాదవ్ మొలాయ్ పయంగ్ ప్రయాణమే ఇందుకు తిరుగులేని ఉదాహరణ. పర్యావరణ మార్పులు తద్వారా ఎదురయ్యే సమస్యలపై ఎవరూ మాట్లాడని సమయంలోనే ఆయన ఆచరణ మొదలుపెట్టారు. దేశానికి ఈశాన్య ప్రాంతం మజులీలో ఆయన చేసిన ప్రకృతి యజ్ఞం ఓఅడవినే సృష్టించింది. ఫలితం గురించి ఆశించకుండా ప్రయత్నాన్ని మాత్రమే కొనసాగించారు. ఈ అవిరళ శ్రమలోఆయన ఎక్కడా ఫలితంపై ఆశ వీడలేదు, గుర్తింపును ఆశించలేదు. పనిచేస్తూ వెళ్తే వాటంతటవే అవార్డులు వచ్చాయి. అమాయకపు మొఖం, బోసి నవ్వుతో కనిపించే అరువై నాలుగేండ్ల పయంగ్ ఆశయాల ప్రయాణం బ్రహ్మపుత్ర నది అంతటి విశాలమైనది. ఇటీవల నా అసోం పర్యటనలో ఆయనతో కొంత సమయం గడపటం, అత్యంత స్ఫూర్తిదాయకమైన ఆయన అనుభవాలు పంచుకోవటం అదృష్టంగా భావిస్తున్నా. స్వయంగా 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్'లో పాల్గొని మమ్మల్ని జాదవ్ పయంగ్ ఆశీర్వదించటం మా భవిష్యత్ కార్యక్రమాలకు ఆక్సిజన్‌లా భావిస్తున్నాం. నలభై ఐదేండ్ల కింద ఆయన యుక్త వయస్సులో ఉన్నప్పుడు అసోం మజులీ తీరంలో కొన్ని పాములు, ఇతర నీటి జంతువులు చనిపోయి ఉండటాన్ని గుర్తించిన పయంగ్ అప్పుడే ప్రమాదాన్ని పసిగట్టారు. తీరం కోతకు గురికావటం, జంతువులు, సరీ సృపాలకు నిలువ నీడలేదని గుర్తించి కొన్ని వెదురు మొక్కలు నాటి సంరక్షించారు. అలా పెరిగిన వెదురువనం క్రమంగా చిన్న జంతువులకు ఆవాసంగా మారింది. ఇది గుర్తించిన జాదవ్ క్రమంగా బ్రహ్మపుత్ర నదీతీరం వెంట మొక్కలు నాటుతూ వెళ్లారు. అలా ముప్పై ఏండ్ల పాటు ఏకంగా 1,360 ఎకరాల్లో అడవిని పెంచారు. అనతికాలంలోనే సమీప మైదాన ప్రాంతాలన్నీ పచ్చదనం పరుచుకోవటం మొదలైంది. కొన్నేండ్ల తర్వాత అటుగా వచ్చిన అటవీ అధికారులే ఆశ్చర్యపోయారు. జాదవ్ కృషిని గుర్తిస్తూ ఆయన పేరు పైనే మొలాయ్ అడవిగా (మొలాయ్ రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్) అధికారికంగా నామకరణం చేశారు. జాదవ్ పెంచిన చిట్టడవి క్రమంగా చిక్కటి అడవిలా విస్తరించింది. ఉడతలు, జింకలు, రైనోలు, ఏనుగులు, బెంగాల్ టైగర్‌లతో పాటు వందలాది రకాల పక్షులు, జంతు జాలా నికి ఆవాసంగా మారింది. ఏటా సీజన్‌లో వందకు పైగా ఏనుగుల గుంపు మొలాయ్ అటవీ ప్రాం తంలో కొన్ని నెలల పాటు సేద తీరుతాయి. అసోం అడవుల్లో వేటగాళ్ల బుల్లెట్లకు బలవుతున్న రైనోలు ఇక్కడ మాత్రం స్వేచ్ఛగా విహరిస్తాయి. దివంగత అబ్దుల్ కలాం చెప్పినట్టు ఉడతను పెంచుకుంటే వెళ్లిపోతుంది, పక్షిని పెంచుకుంటే ఎగిరిపోతుంది. కానీ, చెట్టును పెంచితే ఆ రెండూ మన ఆవరణలోనే వచ్చి చేరుతాయనే నానుడి మొలాయ్ అడవితో నిజమైంది. ఒంటరి ప్రకృతి సైనికుడిలా జాదవ్ పయంగ్ చేసిన కృషిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి 2015లో దేశంలోనే అత్యున్నత 4వ పౌర పురస్కారం పద్మశ్రీతో సత్కరించింది. మాతో గడిపిన సమయంలో ఆయన జీవన పయనాన్ని నెమరువేసుకున్నారు. బ్రహ్మపుత్ర నది, అసోం, మజులీ, అడవితో తన అనుబంధాన్ని పంచుకున్నారు. పర్యావరణ మార్పులు, మానవాళికి పొంచి ఉన్న ముప్పుపై ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించటం ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా గుర్తించాలని అన్నారు. పర్యావరణ విద్యను తప్పనిసరి చేయటమే కాదు, ప్రకృతి పాఠాలు తరగతి గది నుంచి బాహ్య ప్రపంచానికి మారాలని ఆకాంక్షించారు. కేవలం పుస్తకాల్లో ఉన్నది బోధించకుండా, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నేటి పౌరులకు అర్థమయ్యేలా చేయాలని జాదవ్ పయంగ్ చెప్తున్నారు. ప్రకృతి పునరుజ్జీవనం అనేది ఎవరో చేసేది కాదని, ప్రతీ పౌరుడూ విధిగా అనుసరించాల్సిన బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న జనాభాను, వారి అవసరాలను తీర్చే అభివృద్ధిని ప్రస్తుత పరిస్థితుల్లో కాదనలేమని, కానీ, అడవులు, సహజ వనరులపై పడుతున్న భారాన్ని మాత్రం తగ్గించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వనరులను కాపాడుతూనే అభివృద్ధి చేసే ప్రత్యామ్నాయ మార్గాలపై పరిశోధనలు జరగాలని తెలిపారు. ఈశాన్య హిమాలయాలకు పొంచి ఉన్న ముప్పుపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వరదలు, రుతువుల్లో మార్పులు,అనూహ్య వ్యాధులకు ప్రకృతి ప్రకోపమే కారణమని జాదవ్ అంటున్నారు. మన రాష్ట్రంలో వనజీవి రామయ్య వంటివారున్నారు. జాదవ్‌ను చూస్తే మన రామయ్య గుర్తుకువచ్చారు. ప్రకృతి కోసం పరితపించే ఇలాంటి మనుషులు ఇంకా పెరగాలి. ఇది కేవలం ఏ ఒక్కరి బాధ్యతనో కాదు. మనందరి సమష్టి బాధ్యత. అడవుల విధ్వంసం- పర్యావరణహిత చర్యలు: గ్లోబల్ ఫారెస్ట్ వాచ్ నివేదిక ప్రకారం భారతదేశం 2000-23 మధ్య 2.33 మిలియన్ హెక్టార్ల (57,57,555 ఎకరాల) అటవీ భూమిని కోల్పోయింది. విచక్షణారహితంగాకొనసాగుతున్న అడవుల నరికివేతకు తోడు, అభివృద్ధి కార్యక్రమాల పేరుతో మళ్లించిన అటవీ భూమి కూడా ఇందులో ఉన్నది. అయితే, ప్రకృతిసంపదకు నిలయమైన ఐదు ఈశాన్య రాష్ట్రాలు అసోం, మిజోరం, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్‌లో ఈ అటవీ విధ్వంసం ఎక్కువగా ఉండటం మాత్రం ఆందోళన కలిగించే విషయం. మిగతా ప్రాంతాలతో పోలిస్తే అసోం 2050 నాటికల్లా 330 శాతం ఎక్కువ పర్యావరణపరమైన ప్రమాదాలను ఎదుర్కోబోతున్నది. రాష్ట్రం లో 60 శాతం జిల్లాలపై ఈ ప్రభావం పడుతుం ది. అలాగే దేశవ్యాప్తంగా అడవుల నరికివేత ద్వా రా జరుగుతున్న ప్రకృతి విధ్వంసం ఏటా 51 మిలియన్ టన్నుల కార్బన్‌డై ఆక్సైడ్ విడుదలకు సమానం.అంటే నిత్యం వివిధ కారణాలతో వెలువడే కర్బన ఉద్గారాలకు ఇది అదనం అన్నమాట.ఈ పర్యావరణ దుష్పరిణామాల వల్ల ఎదురౌతున్న భౌగోళిక పరిస్థితులను ఇప్పుడు మనమంతా ఎదుర్కొంటున్నాం..

# వైభవంగా గోమాత బారసాల

కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 14.కోరుట్ల పాత బజార్ లోని గడిబురుజు వద్ద గల సంతోషిమాత దేవాలయంలో ఉండే ఆవు 20 రోజుల క్రితం పురుడు పోసుకోని దూడకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా ఈ రోజు ఆలయ అధ్యక్షులు కొత్త సురేష్ స్వరూప దంపతులు మూగజీవాలు, విష్ణు స్వరూపమైన ఆవుకు బారసాలను ఆలయానికి భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా సంతోషిమాత అభిషేకం, అర్చన, అనంతరం గోపూజ నిర్వహించారు. గోవుల నిర్వహణ చూస్తున్న కొలిపాక భీమయ్య లక్ష్మి దంపతులు అన్నందం వ్యక్తం చేస్తూ కన్న వారిని పట్టించుకోని ఈ రోజుల్లో ఆవుకు బారసాల నిర్వహించడం అనేది చాల సంతొషంగా ఉందని, గతంలో ఆరోగ్య పరిస్థితి చాల ఇబ్బందిగా ఉందని గోమాత సేవ చేస్తున్నపటి నుండి ఆరోగ్య పరిస్థితి తో పాటు ఇంటి పరిస్థితి కూడా చాలా బాగుందని ఆనందం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు కొత్త సురేష్ మాట్లాడుతూ కోటి దేవతల స్వరూపం ఆవు ఆని గోపూజ చేస్తే ఎన్నో జన్మల పుణ్యం దక్కుతుందని అన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు దర్శనానంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించి బారసాల నిర్వహించడం చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నీలి పురుషోత్తం శోభ, పడిగెల దత్తాత్రేయ వరుస్క దంపతులు, శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.కోరుట్ల పాత బజార్ లోని గడిబురుజు వద్ద గల సంతోషిమాత దేవాలయంలో ఉండే ఆవు 20 రోజుల క్రితం పురుడు పోసుకోని దూడకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా ఈ రోజు ఆలయ అధ్యక్షులు కొత్త సురేష్ స్వరూప దంపతులు మూగజీవాలు, విష్ణు స్వరూపమైన ఆవుకు బారసాలను ఆలయానికి భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు.



ముందుగా సంతోషిమాత అభిషేకం, అర్చన, అనంతరం గోపూజ నిర్వహించారు. గోవుల నిర్వహణ చూస్తున్న కొలిపాక భీమయ్య లక్ష్మి దంపతులు అన్నందం వ్యక్తం చేస్తూ కన్న వారిని పట్టించుకోని ఈ రోజుల్లో ఆవుకు బారసాల నిర్వహించడం అనేది చాల సంతొషంగా ఉందని, గతంలో ఆరోగ్య పరిస్థితి చాల ఇబ్బందిగా ఉందని గోమాత సేవ చేస్తున్నపటి నుండి ఆరోగ్య పరిస్థితి తో పాటు ఇంటి పరిస్థితి కూడా చాలా బాగుందని ఆనందం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు కొత్త సురేష్ మాట్లాడుతూ కోటి దేవతల స్వరూపం ఆవు ఆని గోపూజ చేస్తే ఎన్నో జన్మల పుణ్యం దక్కుతుందని అన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు దర్శనానంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించి బారసాల నిర్వహించడం చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నీలి పురుషోత్తం శోభ, పడిగెల దత్తాత్రేయ వరుస్క దంపతులు, శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్, చైర్మన్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. శుక్రవారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని, ఆశీర్వదించారు. పాత పాల్వంచలోని,కట్టా అభి, కుమార్తె వివాహ ప్రధానం సందర్భంగా కొత్వాల,పాల్గొని, వధువును ఆశీర్వదించారు. చుంచుపల్లి మండలం బాదావత్ తండా ( ఎన్ కె నగర్) లో బాదావత్ చందానాయక్, కుమారుని వివాహ రిసెప్షన్ లో కొత్వాల, పాల్గొని, వదూవరులను ఆశీర్వదించారు. పోలీస్ ఏఎస్ఐ పాలకుల హరిబాబు,కుమార్తె వివాహ వేడుకల్లో,కొత్వాల, పాల్గొని, వదూవరులను ఆశీర్వదించారు. ములకలపల్లి మండల మాజీ జడ్పిటిసి బత్తుల అంజి సోదరులు బత్తుల దుర్గారావు, కుమార్తె వివాహం పెద్దమ్మ గుడి వద్ద జరిగిన సందర్భంగా ,కొత్వాల, పాల్గొని, వదూవరులను ఆశీర్వదించారు. పాత పాల్వంచలోని, కేటీపీఎస్ ఉద్యోగి లోగాని



రాంబాబు నూతనంగా నిర్మించనున్న గృహానికి శంకుస్థాపన కార్యక్రమంలో కొత్వాల దంపతులుపాల్గొని, వధువును అభినందించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, నాయకులు వై.వెంకటేశ్వర్లు, దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకానికి సెల్యూట్ చేసి అమరులైన వీర జవానులకు ఘనంగా నివాళ్ళు

## ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్



భద్రాచలం ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కేంద్రంలో పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు ఘనంగా నివాళ్ళు అర్పించారు. 14 ఫిబ్రవరి 2019 న జమ్మూ శ్రీనగర్ జాతీయ రహ దారిపై భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహన కాన్వాయ్ మీద లేథి పురా(అవంతిపురం సమీపంలో) కారుతో ఆత్మహుతి దాడి జరిగిందని, ఈ దాడి కారణంగా 40 మంది (సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ) సీ ఆర్ పీ ఎఫ్ సైనికులు మరణించిన ఫిబ్రవరి 14 అని అన్నారు. ఈ సందర్భంగా ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో రిటైర్డ్ ఏఎస్ఐ బైరు నరసింహారావు ఆధ్వర్యంలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేసి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, నాయకులు సుబ్బయ్య చౌదరి, నాళం సత్యనారాయణ, విష్ణు, మొలకల సుబ్రహ్మణ్యం, ఎస్ రాజబాబు, మురళీకృష్ణ, బందు నరసింహారావు, దాసు, ఐలయ్య, రాంబాబు, పంపన సత్యనారాయణ, పరిటాల సుబ్బారావు, బి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి పేరుతో ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని, స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్ విలేకర్లతో మాట్లాడుతూ, వసంత పంచమి పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నట్లు అన్నారు. అడ్మిషన్ల పేరుతో సంవత్సరం ఫీజులో కొంత ముందస్తుగానే కట్టించుకొని విద్యార్థులను అక్రమ పద్ధతిలో అడ్మిషన్లు పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్టు తెలిపారు. కావున ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల మాటలు ఊబిలో పడి విద్యార్థులు, తల్లిదండ్రులు మోసపోవద్దు అని అన్నారు. ప్రభుత్వం ఈ అక్రమ పద్ధతిలో అడ్మిషన్స్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోవాలి అలాగే చట్టపరమైన కేసులు నమోదు చేయాలని




అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పవన్ కుమార్, హైస్కూల్ ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రావణ్, చరణ్, మౌనిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు -రామ్ చరణ-9573375531.

# న్యాయమూర్తి పై జరిగిన దాడి

## న్యాయవ్యవస్థ పై జరిగినట్లే సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాసన్



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 14 ( తెలంగాణ పత్రిక):రంగారెడ్డి జిల్లా అదనపు జిల్లా న్యాయమూర్తి పై జరిగిన దాడి న్యాయమూర్తిపై శిక్ష పడిన ఖైదీ చెప్పు విసిరిన విషయాన్ని ఖండిస్తూ ఈరోజు భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాసన్ ప్రసంగిస్తూ గౌరవ న్యాయమూర్తిపై జరిగిన దాడి న్యాయ వ్యవస్థ పై జరిగినట్లే అని అన్నారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పీ.శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాదులు పల్లపు మస్తాన్ బాబు,పేరాల వెంకటేశ్వర్లు,పేరాల నాగరాజు, అవులూరి సత్యనారాయణ, పామరాజు తిరుమలరావు, తాతా లలిత, సాధనపల్లి సతీష్,మల్లేష్,గౌతమ్,బి. శారద,సంధ్య, తరుణి, విజ్జగిరి.. .కొత్తపల్లి రాంబాబు, పి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజన్న సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14:ఎల్లారెడ్డిపేట పట్టణ కేంద్రానికి చెందిన సాన నవీన్ కుమార్ వివాహానికి వెళ్లి వధూవరులను దంపతులను కుటుంబ సభ్యులు సంతోషంగా ఉందని అన్నారు ఆశీర్వదించడం జరిగింది

# ఉచిత మెగా వైద్య శిబిరం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 14 రాజపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం హైదరాబాద్ నాగోల్ చౌరస్తా వద్ద గల సుప్రజా హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ శిగ ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక వైద్య నిపుణులు,ఉచిత పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ చేపడుతున్నట్లు ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బోనాల పండుగలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-14 డిచ్ పల్లి మండలంకోరట్‌పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాల ఊరేగింపు చేపట్టగా, రూరల్ ఎమ్మెల్యే డా: ఆర్. భూపతి రెడ్డి పాల్గొన్నారు. పెద్దమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, రూరల్ ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అవినీతిపై నివేదిక అందించాలి




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-14 ఆర్మూర్ మండలంలోని మున్సిపాలిటీలోఅవినీతిపై నివేదిక ఇవ్వాలని బీజేపీ ఫ్లోర్ లీడర్ జీవీ నర్సింహరెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రాజును కలిసి విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో అక్రమంగా ఇంటి నెంబర్ల కేటాయింపు, కాలం చెల్లిన వాహనాల కొనుగోలు, దొంగ బిల్లులతో మొరం తరలింపు, తదితర అంశాలపై సీఎంవోకు ఫిర్యాదు చేశామని, దీంతో విచారణ చేయాలని అదనపు కలెక్టర్ కు ఉత్తర్వులు అందాయన్నారు. అయినా మున్సిపల్ కమిషనర్ నివేదిక ఇవ్వకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అక్రమార్కులపై ప్రభుత్వం సీరియస్ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు లక్ష్మీదే వి పల్లి మండల తాసిల్దార్



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలోని. ఎదురుగడ్డ కారుకొండ హేమచంద్రపురం, శేషగిరి నగర్, గ్రామపంచాయతీ మీదుగా నిత్యం మట్టితోవకాలు జరుగుతున్నాయి, రాత్రి అనకా పగలనకా ట్రాక్టర్లతో మట్టి తూలకాలు, జరుగుతున్నాయి. అక్రమార్కులకు వచ్చాక పలుకుతున్న రాజకీయ నాయకులు, నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు, ఇకనైనా ఈ మట్టి తోకలు ఆపేదెవరు. చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులు, నిత్యం ఏదో ఒక పత్రికలో వార్తల్లో వస్తున్నప్పటికీ, స్పందించని అధికారులు, ఇకనైనా లక్ష్మీదేవి పెల్లి తాసిల్దార్ చొరవ తీసుకొని, ఈ మట్టి మాఫియాను అరికట్టాలని, ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు కోరుకుంటున్నారు, నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో నిత్యం తోరకాలు జరుగుతున్నాయి, తాసిల్దార్‌నీ వివరణ కోరగా, మేము ఎలాంటి అనుమతులు ఇయ్యలేదు, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారు అన్నారు.

# మూడు వ్యవసాయ బావుల వద్ద కరెంటు మోటార్ల వైరు చోరీ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 14 రాజాపేట మండలం బేగంపేట గ్రామ రైతులకు చెందిన మూడు వ్యవసాయ బావుల వద్ద కరెంటు మోటార్ వైరు చోరీ అయినట్లు రైతులు తెలిపారు.శుక్రవారం వివరాలు చెప్పారు. మంత్రాల సుమన్, జెల్ల భాస్కర్,నీల ఉప్పలయ్య లకు చెందిన వ్యవసాయం బావుల వద్ద సుమారు ఒక్కొక్కరి మోటారుకు చెందిన 100 మీటర్ల వైరు చోరీకి గురైనట్లు చెప్పారు.దీంతో రైతులు భయాందోళనకు గురవుతున్నట్లు చెప్పారు.రాజాపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## నేడు సద్గురు సంత్ శ్రీ శ్రీ సేవాలాల్

# మహారాజ జయంతి ఉత్సవాలు

### బిజెపి లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని, బంజారాల ఉద్ధరణకు శాఖాహారిగా, బ్రహ్మచారి గా, సంఘసంస్కర్త గా, ఆద్యాత్మిక గురువుగా ఎన్నొ బోధనలతో బంజారాల మనోధైర్యాన్ని పెంచిన సద్గురు సంతు శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ని శనివారం జరుపుకోవడం, జరుగుతుందని ఈ వేడుకలను అందరూ విజయవంతం చేయాలని, లక్ష్మీదేవి పల్లి మండలం బిజెపి అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. దేశ హితంకోసం కష్టకాలంలో గోవుల సహకారంతో 'లదనీ' రవాణా వ్యవస్థను స్థాపించి, కొత్త కొత్త దారులు ఏర్పరచుకుంటు ఆహారధాన్యాలు, వాస్తు సామాగ్రిని ప్రజలకు, రాజులకు, ఆయుధాలను సైనికులను సమయానికి అందించి మన్ననలు పొందారని చెప్పారు. బంజారాలు దేశ నిర్మాణం, రక్షణ, పురోగతి లో చేసిన కృషి, సేవలు, త్యాగాలు, వారి ఆధ్యాత్మిక గురువుల ధార్మికత, వైవిధ్యభరిత జీవనంలోని సంస్కృతి వారసత్వ సంపద గణనీయమైనది. అచంచల దేశ భక్తితో బంజారాలు ఆంగ్లేయుల అరాచకాలను తీవ్రంగా ప్రతిఘటించినందుకు వారిని క్రిమినల్ ట్రైబల్స్ చిత్రీకరించి, వారి జీవన ఆధారమైన లద్ణిని వ్యవస్థను ధ్వంసం చేసి, మాన, ప్రాణాలను హరించారు. ఇలాంటి తరుణంలో జగదాంబ మాత అనుగ్రహంతో శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతిలో 15 ఫిబ్రవరి, 1739లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని గుత్తిలో జన్మించారు. బంజారాల ఉద్ధరణకు శాఖాహారిగా, బ్రహ్మచారి గా, సంఘసంస్కర్త గా, ఆద్యాత్మిక గురువుగా ఎన్నొ బోధనలతో బంజారాల మనోధైర్యాన్ని పెంచుతూ, సమాజంతొ పాటు ముఖ్యంగా బంజరాలలో , పరివర్తన, సంస్కరణకు తను ఒక ప్రయోగశాలగా మారి, బంజారాల ఉన్నతికి తన జీవితాన్ని జాతికి అంకితం చేసారు. త్యాగధనులైన శ్రీ సేవాలాల్ బంజారాల ఆరాధ్యదైవంగా సద్గురు సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ గా దేశంలోని 12 కోట్లు, విదేశాల లోని బంజారాలచే నిత్యం భోఘ భండారోతో పూజించ బడుతున్నాడు. వేల సంవత్సరాలుగా దాగి ఉన్న బంజారాల విశిష్టతను అక్టోబర్ 2024లో మహారాష్ట్రలోని పొరదేవి లో, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ బంజారాల విశిష్టతను ప్రపంచానికి ప్రకటిస్తూ, సభలో హాథిరాం బావాజీ, సంత్ సేవాలాల్ మహారాజ్, రాంరావు మహారాజ్ వంటి ఆధ్యాత్మిక మహనీయుల సేవలను కొనియాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, జయంతి (15ఫిబ్రవరి)ని అధికారికంగా గుర్తించి ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా నిర్వహించాలని కోరారు. అదేవిధంగా ఫిబ్రవరి 17వ తారీఖున ఎదురుగడ్డలో నిర్వహించే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## క్రీడలు మానసిక ఉల్లాసానికి

# శారీరక దృఢత్వానికి దోహదపడతాయి

### టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న



ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి దోహదపడతాయనీ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలో రాణించాలనీ బిఆర్ఎస్ జిల్లా నాయకులు, భూక్య జంపన్న తెలిపారు. జిల్లా లోని ఏటూరునాగరం మండలం, కొండాయి గ్రామంలో శ్రీ గోవిందరాజుల,నాగులమ్మ, జాతర సందర్భంగా జరుగుతున్న మెగా వాలిబాల్ క్రీడా మహొత్సవాలకు ముఖ్య అతిథిగా భూక్య జంపన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండు సంవత్సరాలు ఒక్కసారి జరుపుకునే వాలీబాల్ క్రీడా బృందానికి కృతజ్ఞతలు తెలిపి కొండాయి రాజీవ్ యూత్ టీమ్స్‌కి టీషర్ట్స్ అందించారు. అనంతరం శ్రీ గోవిందురాజులు, నాగులమ్మ,సారలమ్మ దేవతలను సందర్శించి దర్శనం చేసుకున్నారు. అనంతరం జంపన్న మాట్లాడుతూ యువత, విద్యార్థులు బాలభారత పౌరులుగా ఎదిగి సమాజంలో మంచి గుర్తింపు పొంది, తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏంపల్లి రాజు , పడిదల మహేందర్, మందసాగర్ , భూక్య రాజేష్, కుమార్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్

# ఇండ్లను వెంటనే అందజేయాలి

### పట్టణ బి.ఆర్.ఎస్ నాయకులు



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 జహీరాబాద్ పట్టణంలోని హెూతికే వద్ద పది ఎకరాల ప్రభుత్వ భూమిలో సుమారు 36 కోట్ల వ్యయంతో 660 డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించడం జరిగింది.. రాజకీయాలకతీతంగా అధికారులు లాటరీ పద్ధతిలో డ్రా తీసి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది ..2023 సంవత్సరం అక్టోబర్ 7 అప్పటి జిల్లా మంత్రివర్యులు హరీష్ రావు గారు, స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావు గారితో కలిసి పబ్జిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు...రెండు సంవత్సరాల కాలం గడిచినప్పటికీ ఇప్పటికీ అధికారులు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పజెప్పలేరు... స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు గారి ఆదేశాలతో ఈరోజు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బి.ఆర్.ఎస్ నాయకులు పరిశీలించడం జరిగింది... ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామారవి కిరణ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్లను లబ్ధిదారులకు అందజేయడంలో ప్రస్తుత ప్రభుత్వ అధికారుల అలసత్వం తగదని అన్నారు... గతంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలను అందించిన కూడా తిరిగి అధికారులు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయడం వల్ల లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు అని అన్నారు.. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి వెంటనే లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్‌లను అప్పజెప్పాలని లేనియెడలపార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు... కార్యక్రమంలో పట్టన పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాకేష్, సీనియర్ నాయకుడు ప్రభు యాదవ్, గణేష్ ,నరేష్ రెడ్డి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు...

## కేసీఆర్ జన్మదినం సందర్బంగా

# అన్ని గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం




### - బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక): ఈనెల 17న జరగబోయే తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో మొక్కలు నాటి కేసీఆర్ జన్మదినం ఘనంగా నిర్వహించాలని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో వృక్షార్చన క్యాలెండర్ను ప్రతాపరెడ్డి బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హరితహారం అనే బృహత్తరమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటి పచ్చని తెలంగాణగా మార్చడంలో కేసీఆర్ పాత్ర చాలా ముఖ్యమైనదని ఆయన అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి అనే కార్యక్రమాలను తీసుకొని పల్లెల్లో, పట్టణాల్లో హరితహారం ద్వారా మొక్కలు నాటడమే కాకుండా మొక్కలను సంరక్షించడం కోసం నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపారన్నారు. మొక్కలే మానవాళికి ఆక్సిజన్ అందించడంలో కీలకంగా ఉంటాయన్నారు. కాబట్టి ప్రజలందరూ మొక్కలను పెంచాలన్నారు. కేసీఆర్ జన్మదిన వేడుకల్లో బిఆర్ఎస్ కార్యకర్తలు వారి వారి గ్రామాల్లో మొక్కలు నాటి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయాలన్నారు.

కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గ్రీన్ ఛాలెంజ్ ను తీస్కొని మొక్కలు నాటడంలో రాజ్యసభ సభ్యులు సంతోష్ రావు నిర్ణయం అభినందనీయం అన్నారు. ఆయనతో పాటు కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడేం కృష్ణా రెడ్డి, గుంటుకు రాజు, జాఫర్ ఖాన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని పల్లెల్లో గిరి గిరి వడ్డీ బకాసురులు

### - గిరి గిరి లెక్కలలో పది సంవత్సరాల అనుభవం మా సొంతం అంటున్న వ్యాపారులు.- వడ్డీ వ్యాపారస్తులకు కొమ్ము కాస్తున్న పెద్దలు ఎవరు...?






పినపాక, పిబ్రవరి 14(తెలంగాణ పత్రిక ) పినపాక మండలం ఏజెన్సీ ప్రాంతం కావడంతో మండలంలో ఉన్న గ్రామాల్లో గిరిజనులు, నిరుపేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు . పనిచేస్తే కానీ పూట గడవని నిరుపేద కుటుంబాల అవసరాలను అదునుగా తీసుకొని వివిధ రకాల మహాలక్ష్ముల పేరుతో గిరి గిరి వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. కార్డులు ముద్రించి ఎంత తీసుకున్నారు వారానికి ఎంత కట్టాలి అనేది ఆ కార్డుపై రాస్తారు. గిరి గిరి వడ్డీ వ్యాపారానికి ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు ఉండవు. ప్రభుత్వానికి పన్ను, జీఎస్టీ కట్టాల్సిన పనిలేదు. వారంలో అన్ని రోజులు వీరి సొంతం. ఒకరు శుక్రవారం, ఒకరు శనివారం ఇలా ప్రతిరోజు వారాలు,గిరి గిరి వడ్డీల పేరుతో నిరుపేద కుటుంబాలకు డబ్బులు ఇచ్చి ఒక్కవారం కట్టకపోయినా ఘర్షణలక్కు తెరలేపి వార%శీ% వారం కట్టించుకుంటున్నారు . నిరుపేద కుటుంబాలు కావడంతో ఒక పూట తిండి తిని తినక పస్తులుండి మరి కడుతున్నారు. శుక్రవారం శనివారం ఉదయం 6 గంటలకే ద్విచక్ర వాహనం ఇంటి ముందుకు వచ్చి హారన్ మోగుతుంది హడావుడిగా ఇంట్లో సభ్యులు కార్డు,డబ్బులు పట్టుకొని వచ్చి కట్టాలి. ఆలస్యం అయితే నేను మిగిలిన గ్రామాలకు వెళ్లాలి అని కోపగించుకుంటారు. పినపాక మండలం, సీతారాంపురం పంచాయతీ, పెంటన్నగూడెం గ్రామం లో ఉదయం 6 గంటలకు వడ్డీ వసూళ్ల దందా మొదలుపెట్టి మండలంలోని మిగిలిన గ్రామాలకు అక్రమ వడ్డీ వ్యాపారం పేరుతో డబ్బులు వసూలు చేస్తుంటారు. గిరి గిరి వ్యాపారంలో నా అనుభవం 10 సంవత్సరాలు నన్ను ఏ అధికారులు అడ్డుకోలేదు.... అందుకోలేరు.... నా గిరి గిరి వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది. వేళల్లో పెట్టుబడి లక్షల్లో ఆదాయం కోట్లల్లో సంపాదన మండలం లో నా గిరి గిరి వడ్డీ వ్యాపారంను అడ్డుకునే అధికారులే లేరు అని బహిరంగంగా వడ్డీ వ్యాపారస్తులు చెప్పుకునే సందర్భాలు ఎన్నో....నిరుపేద కుటుంబాలను జలగల్ల పీల్చుకొని పీడిస్తున్న గిరి గిరి వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# యువత వ్యాపార రంగంలో రాణించాలి

### గోల్డెన్ బావర్చి యజమాన్యం అమీర్పేట్ మహేష్ కు సన్మానం

### షాద్నగర్ బీఎస్పీ ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్

తెలంగాణ పత్రిక:– షాద్ నగర్ ఫిబ్రవరి 24 :మన షాద్ నగర్ పట్టణంలో గోల్డెన్ బావర్చి ప్రారంభం సందర్భంగా ఈరోజు వెలి గ్రామ యువకుడు ఫౌండర్ తన జీవితంలో ఎన్నో సమస్యలను చిన్న వయసు నుండే వ్యాపారంలో నిలదొక్కుకోవాలని అదేవిధంగా తను వ్యాపార రంగంలో అత్యంత శక్తివంతుడు కావాలని తనకు సపోర్టుగా ఉంటానని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ అమీర్పేట మహేష్ కు సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా రాబోయే రోజుల్లో గోల్డెన్ బావర్చి ద్వారా మీరు ఎంతో ఉన్నతమైన స్థాయికి ఎదిగి యువకులకు సపోర్టుగా నిలవాలని మరియు తోటి యువకులను కూడా వ్యాపార రంగంలో వచ్చే విధంగా చేయాలని, యువత చెడు వ్యసనాలకు గురికాకుండా అతి చిన్న వయసులో కూడా వ్యాపార రంగంలోకి వచ్చి కొన్ని వడిదుడుకులు ఎదుర్కొన్న వాటిని సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లి తన జీవితంలో ఒక అత్యున్నతమైన స్థానాన్ని ఈ ప్రజాస్వామ్యంలో పొందాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో షాద్ నగర్ బీఎస్పీ ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్, విజయ్ ఫార్మసీ ఫౌండర్ విజయ్, అమీర్ పేట శేఖర్, తుప్పరి రమేష్, శరత్ చమార్, కేశవులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంధన గ్రామంలో

# ఎస్సీ వాడలో డ్రైనేజ్ పనుల ప్రారంభం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామాభివృద్ధికి మరొక ముందడుగు



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో కేశంపేట మండలం లింగంధన గ్రామంలోని ఎస్సీ వాడలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో డ్రైనేజ్ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామస్తులు ఈ అభివృద్ధి పనుల ప్రారంభాన్ని హర్షిస్తూ, నిధుల మంజూరుకు ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి బండెల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రైతుబంధు లాంటి పథకాలను కొనసాగిస్తోంది. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో లింగంధన గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంతో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు. మాజీ సర్పంచ్ రాంరెడ్డి,,గ్రామ కార్యదర్శి శ్రీశైలం,సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి,మండల ఎస్సి సెల్ ప్రెసిడెంట్ భాస్కర్,గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్. బాలయ్య,ఎన్. పురుషోత్తం, కమ్మదనం. నరేందర్ రెడ్డిఎన్. నర్సింలు,ఎన్. యాదయ్య,ఎన్. రాజు,ఎన్. శ్రీశైలం,ఎన్. వినయ్,ఎన్. ఇస్తారి,జి. ప్రశాంత్,ఆర్. సత్యం,ఎన్. ప్రశాంత్ తదితరులు. గ్రామస్థుల ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని గ్రామస్తులు హర్షిస్తూ, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన కృషిని కొనియాడారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా చేపట్టిన ఈ డ్రైనేజ్ పనులు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.

# మానవసేవే మాధవ సేవగా సేవలందించారు

### - బదిలీపై వెళ్తున్న మెడికల్ ఆఫీసర్ ను అభినందించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి14(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం భూంపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహించి శుక్రవారం బదిలీపై వెళ్తున్న సాయితేజస్వినికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శాలువాతో సత్కరించి వీడ్కోలు తెలిపారు.

ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ మెడికల్ ఆఫీసర్ తేజస్విని అందజేసిన సేవలు మరువలేని అభినందించారు. వైద్య సిబ్బందికి , రోగులకు ఇబ్బంది కలగజేయకుండా మానవసేవే మాధవసేవ అన్నట్టు సేవలందించాలన్నారు. అనంతరం ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్, సిబ్బంది మాట్లాడుతూ భూ%శీ%పల్లి గ్రామంలో ఉన్నతంగా ఆసుపత్రి నిర్మించారంటే బక్కి వెంకటయ్య కృషివల్లే అని కొనియాడారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ సాయి తేజస్విని, డిఎంహెచ్ఓ పల్వన్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ రేవతి లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పాల్వన్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ రేవతి, సూర్య ప్రకాష్, ఏఈ రిజ్వాన్, జేఈ మహేందర్, శ్యామ్, రమేష్, కిరణ్, ఆసుపత్రి సిబ్బంది ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల సమస్యలను పరిష్కరించే వారికి మా ఓటు

### గంభీరావుపేట మండల పట్టభద్రుల కన్వీనర్ మల్యాల రాజ్ వీర్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఈ రోజు ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారి గురించి గంభీరావుపేట మండల పట్టభద్రుల కన్వీనర్ మల్యాల రాజ వీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో డిగ్రీలు పీజీలు పీహెచ్డీలు పూర్తి చేసి అటు ఉద్యోగాలు లేక ఇటు ఉపాధి అవకాశాలు లేక అనేక రకాల ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని నవ మాసాలు కని పెంచిన తల్లిదండ్రులను కట్టుకున్న భార్యను కన్న పిల్లలను పోషించే పరిస్థితి కూడా ప్రభుత్వాలు కల్పించడం లేదని ప్రతి రాజకీయ పార్టీ కూడా చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని లేదంటే నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ఎలక్షన్ టైం లో అమలు గాని హామీలు ఇస్తూ నిరుద్యోగులను నిలువెల్లా ముంచుతున్నందున ఈసారి నిరుద్యోగులపక్షంగా కొట్లాడే ఏ వ్యక్తికైనా ఓట్లు వేసి గెలిపించుకుంటామని తమ యొక్క హక్కులను ఉపాధి అవకాశాలను రాబట్టుకుంటామని సమాజంలో చదువుకు సార్థకత చేకూర్చే విధంగా తలెత్తుకొని తిరిగే వ్యక్తిని నిలబడి గెలిపిస్తామని గంభరావుపేట మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్స్ ఓట్లు మొత్తం 599 ఉన్నాయి అందులో 3 90 పురుషుల ఓట్లు 198 ఓట్లు మహిళా గ్రాడ్యుయేట్స్ ఓట్లు ఉన్నాయి ఒక్క ఓటు కూడా గ్రాడ్యుయేట్స్ పక్షంగా పోరాడని వ్యక్తులకు ఓటు వేయమని తెలియజేస్తూ పట్టబద్ధుల సమస్యలు తీర్చే వ్యక్తికే ఓట్లు వేస్తామని పత్రిక ముఖంగా తెలియడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టబదుర్లు పాల్గొన్నారు

## 50 శాతం రాయితీపై పిఎస్బి ఎరువులు పంపిణీ చేసిన ఏవో



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14:కథలాపూర్ మండలంలోని వ్యవసాయ కార్యాలయంలో 50 శాతం రాయితీపై పిఎస్బి ఎరువులను మండల వ్యవసాయ అధికారి యోగిత శుక్రవారం రైతులకు పంపిణీ చేశారు కథలాపూర్ మండలానికి 360 కిలోల పిఎస్బి ఎరువులు ప్రభుత్వం సరపర చేసింది అన్నారు ఎరువులు కావలసిన రైతులు పాస్ బుక్ జిరాక్స్ తో ఏఈఓ లను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు

## 36000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 14. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కుంభ%శ్రీ% అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో. గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ 36,000 చెక్కును కోమటిరెడ్డి నరసింహారెడ్డికి అందజేసినారు, ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి మల్లారెడ్డి చిల్లర స్వామి పాలకూర్ల మత్స్యగిరి బండారు వెంకటరెడ్డి నల్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హై స్కూల్ కు "శ్రీను"చైర్స్ వితరణ..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి,ఫిబ్రవరి 14: మండలంలోని కోమటిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కు అదే గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు బిఆర్ఎస్ నాయకులు జల్లె శ్రీను కుర్చీలు బహుకరించారు.వేసవి దృష్ట్యా విద్యార్థులకు మినరల్ వాటర్ కోసం రూ.1000లు డిజిటల్ కార్డులో రిఛార్జ్ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ..పాఠశాల అభివృద్ధిలో భాగంగా ఉపాధ్యాయుల సౌకర్యార్థం కుర్చీలు వితరణ, విద్యార్థులకు త్రాగునీరు అందించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొట్టం చామంతి యాకమూర్తి, ఉపాధ్యాయులు ఇల్లందుల నరేందర్, రంగయ్య, మాధవ్,దయాకర్, బలరాం,మధుకర్ పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్లో యువకుడిపై కత్తితో దాడి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-14 నగరంలోని రైల్వే స్టేషన్లో యువకుడిపై కత్తితో దాడికి పాల్పడిన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వన్ టౌన్ ఎస్సై మొగులయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లాకు చెందిన బాబు అనేయువకుడు నగరంలో కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. బుధవారం రాత్రి రైల్వేస్టేషన్ లో నిద్రిస్తున్న సమయంలో ఓ దుండగుడు వచ్చి బాబు పక్కనే నిద్రించాడు. అతడి జేబులో నుంచి డబ్బులు తీసేందుకు ప్రయత్నించగా బాబు మెలకువ రావడంతో ప్రశ్నించాడు. దీంతో దుండుగుడు బాబును కొట్టాడు. బాధితుడు అక్కడే ఉన్న పోలీసును సంప్రదించగా.. దాడి చేసిన దుండగుడిని అక్కడి నుంచి పంపించివేశాడు. కాసేపటికి దుండగుడు మళ్లీ వచ్చి బాబుపై చిన్న కత్తితో దాడికి పాల్పడ్డాడు. గాయాలవడంతో అతడు ఆస్పత్రిలో చికిత్స పొందాడు. శుక్రవారం అతడి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.

## బైక్ పై అతివేగంగా వెళుతూ అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టి ఒక వ్యక్తి మృతి



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా మాసాయిపేట్ 44వ జాతీయ రహదారిపై శుక్రవారం నాడు బైకు అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ గ్రామానికి చెందిన రవి (27) శివకుమార్(29) మహేష్ ముగ్గురు పని నిమిత్తం తూప్రాన్ కు వెళుతుండగా మార్గమధ్యలో మాసాయిపేట వద్ద 44 జాతీయ రహదారిపై వేగంగా వచ్చి బైకు అదుపుతప్పి డివైడర్ కు ఢీకొట్టడంతో రవి అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు

## పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన ఎస్డిపిఓ



గరిడేపల్లి,ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక):వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ను కోదాడ ఎస్డిపిఓమామిళ్ళ శ్రీధర్ రెడ్డి తనిఖీ చేశారు.ఎస్డిపిఓ కి ఎస్ఐ సిహెచ్.నరేష్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,క్రైమ్ రికార్డులను తనిఖీ చేశారు.పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్డిపిఓ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు.డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు.సీసీ కెమెరాలు అవశ్యకత గురించి ప్రజలకు,వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలపై పోలీసులకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కలిగించారు.ఎవరైనా పోలీసుల సూచనలను బ్రేక్ చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎస్ఐ చలికంటి నరేష్,ఎఎస్ఐ రాములు,హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ,రైటర్ లింగయ్య,కానిస్టేబుల్స్, మహిళా కానిస్టేబుల్ స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మోటర్ ట్రైసైకిల్ అందించండి అంటూ వికలాంగుడి మనోవేదన - 25 సంవత్సరాలుగా ట్రైట్కసైకిల్ నోచుకోని వికలాంగుడు



గరిడేపల్లి,ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక):మోటర్ ట్రైసైకిల్ అందించాలంటూ వికలాంగుడు మనోవేదానికి గురవుతున్న సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం (అగ్రహారం) కుతుబుషాపురం గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆకుల రాజేష్ అనే వికలాంగుడు పుట్టుకతో ఫ్లోర్ వాకర్ తనకి కనీస అవసరాలకు వెళ్ళటానికి ఇబ్బందిగా ఉందని 25 సంవత్సరాలుగా ట్రై సైకిల్ కి దరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకు అందించకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కాళ్లు,చేతులు లోపం ఉన్న నేను నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడినని వచ్చే పెన్షన్ తో ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి నాకు ఓపిక చచ్చిపోతుంది అన్నాడు.నా కుటుంబం మీద ఆధారపడి బ్రతుకుతున్న నన్ను లంచం ఇవ్వానిదే పని జరగదు అంటూ కొందరు అధికారులు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.లంచం ఇవ్వటం లేదు కాబట్టి నాకు ట్రై సైకిల్ రావటం లేదంటూ వాపోతున్నాడు.నూటికి నూరుశాతం వికలాంగుడనైనా నాకు కనీసం ట్రై సైకిల్ అందించకపోవడం దురదృష్టకరమంటున్నాడు.ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ అర్హులైన వికలాంగులకు మోటర్ ట్రై సైకిల్ అందించాలని కోరుతున్నాడు.

## వైభవంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

### దేవతమూర్తులకు పట్టు వస్త్రాలంకరణ-దేవాలయ చైర్మన్ వెంకటేశ్వర్లు-రాధిక





తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 14:మిర్యాలగూడ మండలంలోని చిల్లా పురం గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం దేవాలయ శాశ్వత చైర్మన్ వెంకటేశ్వర్లు రాధిక దంపతుల కుమారుడు దినేష్ ఎం ఎస్ (యుఎస్ఏ) ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది.

చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వచనాలు తీసుకున్నారు.ఉదయము విగ్నేశ్వర పూజ పుణ్యాహ వాచనము మంటపారాధన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి సపరివార దేవత ఆవాహన, అష్టోత్తర కలశ ఆవాహన మూలమూర్తులకు అభిషేకం, మూలమంత్ర హోవనం, పూర్ణహుతి, వేద ఆశీర్వచనం పండితులచే ఘనంగా నిర్వహిం చారు.అనంతరం దేవత మూర్తులకు చైర్మన్ సాతులూరి వెంకటేశ్వర్లు రాధిక దంపతులు పట్టు వస్త్రాలు అందించగా,జానపాటి శ్రీను జ్యోతి దంపతులు పూల అలంకరణ చేశారు.రామాలయ నిర్మాణానికి ఆర్దికంగా ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్న,అన్నప్రసాద వితరణ దాత అయినటువంటి సాతురి అంజయ్య చిలకమ్మ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.ఇట్టి రామాలయ వార్షికోత్సవ కార్యక్రమం నకు కొంత మంది దాతలు వ్యాపా రవేత్తలు ప్రముఖులు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు తెలిపారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి చుట్టుపక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదం

ఆశీర్వచనం అందుకున్నారు.ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో అధ్యక్షులు సాతునూరి అప్పారావు సాతునూరిఅంజయ్య ఉపాధ్యక్షులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి జానపాటి శ్రీను సహాయ కార్యదర్శి అనుముల శ్రీనివాసరెడ్డి కోశాధికారి మల్లికంటి రేణుబాబు సభ్యుడు బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ మల్లికంటి వెంకటేశ్వర్లు మోదాల బాలయ్య జానపాటి విక్రమ్ కంచనపల్లి శ్రీనివాస్ నక్కల పెద రామలింగయ్య బుర్రి శ్రీనివాస్ రెడ్డి రాంబాబు మోత్కూరి సైదాచారి బూరబత్తుల సైదులు అనుముల సైదయ్య అనుముల సతీష్ చిలిపిరెడ్డి లింగారెడ్డి బొడ్డుపల్లి సైదయ్య గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ కమిటి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కృష్ణ నాయక్ ఎన్నిక



నూతనకల్,ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక)శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాల కమిటీని శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఎన్నుకున్నారు. మండలంలోని బక్క హేమ్లాతండ గ్రామానికి చెందిన గుగులోతు కృష్ణ నాయక్ ఉత్సవ కమిటీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. తుంగతుర్తి మండల కేంద్రలో జరిగే జయంతి ఉత్సవాలకు నియోజకవర్గంలోని గిరిజనులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. తన నియామకానికి సహకరించిన తుంగతుర్తి శమండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన కృష్ణ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన నేతలు అభినందనలు తెలిపారు.

## జనసేన ఆధ్వర్యంలో బ్లాక్ డే



కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 14.కోరుట్ల పట్టణం లోని కార్గిల్ చౌరస్తా ప్రాంతములోని జనసేన ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించినరు. 2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథిపురా (అవంతిపురా సమీపంలో) కారుతో ఆత్మాహుతి బాంబు దాడి జరిగింది. ఈ దాడి కారణంగా 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్ సైనికులు మరణించారు. అందుకు గాను ఈ రోజుని భారత దేశ బ్లాక్ డే గా పిలుస్తారు మాతృభూమి సేవలో వీర మరణం పొందిన మన ధీర సైనికుల ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకుంటు కోరుట్ల పట్టణ జనసేన మరియు సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కార్గిల్ చౌక్ వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు వోడ్నాల రామారావు మరియు జనసైనికులు చిలువేరి సాయికృష్ణ,మాసం విజయ్, తుమ్మ సురేష్,దాసోహం అనిల్, బత్తిని సంజీవ్, రాజేందర్ పేట, అభినవ్ అడ్లగట్ట సురేష్, శేఖర్, శ్రీనివాస చారి, అలాగే కోరుట్ల పట్టణ సనాతన ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు రాఘవులు, జగన్, సంపత్, జగదీశ్,విఘ్నేష్,గణేష్, మహేష్, మరియు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా స్వయంపాలన

### (సెల్ఫ్ గవర్నెన్స్ డే)దినోత్సవం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 14)మండల విద్యాధికారి, సదాశివపేట మండలం. సదాశివపేట పట్టణంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నెంబర్-1 నందు విద్యార్థులే వారి యొక్క టీచర్స్ గా స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. విద్యార్థులకు వారి టీచర్స్ ఏ విధంగా ప్రతిరోజు పాఠాలు బోధిస్తున్నారో, అదేవిధంగా బోధించే ప్రయత్నం చేయడం చాలా బాగుందని,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది ఎం.ఈ.వోతెలిపారు. నేటి స్వయం పాలన దినోత్సవంలో జిల్లా విద్యాశాఖాధికారి గా బిల్వనాథ్, మండల విద్యాధికారి గా చరణ్ తేజ్, హెచ్.ఎం గా ముఖేష్లు పాత్రలు పోషించారని, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం శివకుమార్, సిఆర్పి రాజేశ్వర్, టీచర్స్ మానస, ప్రియాంక, మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## రేషన్ షాప్ పై సివిల్ సప్లై రైడ్. 7 క్విం.ల బియ్యం లభ్యం,షాప్ సీజ్



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 14: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి రేషన్ షాప్ నెం.24 పై సివిల్ సప్లై డీఎస్ఓ ప్రేమ్ కుమార్,డిఏఎస్ఓ రమేశ్ లు స్థానిక ఆర్ఐ నరసింహారావు తో కలిసి శుక్రవారం రైడ్ చేశారు. రేషన్ షాపులో ఉండాల్సిన స్టాక్ కన్నా 7.క్వింటాల్ రైస్ అదనంగా ఉండడంతో సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ ఐ నరసింహారావు మాట్లాడుతూ.. సంబంధిత రేషన్ షాప్ డీలర్ బానోతు శాంతి పై 6 ఎ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 24 రేషన్ షాప్ ను అదే గ్రామానికి చెందిన షాప్ నెం.23 జల్లె నర్సయ్యకు తాత్కాలితంగా హ్యాండ్ వర్ చేసినట్లు ఆయన ప్రకటించారు

## ఉద్యాన శాఖ ద్వారా రైతులకు పంటలు సాగు చేసుకోవడానికిరైతులు సబ్సిడీ వినియోగించుకోవాలని అన్నారు



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 తెలంగాణ ఉద్యాన శాఖ ద్వారా రైతులకు పంటలు సాగు చేసుకోవడానికి డ్రిప్ పరికరాలను సబ్సిడీ ద్వారా అందిస్తున్నది దీనిలో భాగంగా శుక్రవారం రోజు ఉదయం రాయికోడు మండలం కర్చల్ ,మహమ్మదాపూర్, ఇటుకేపల్లి గ్రామాలకు చెందిన రైతులకు అందించిన డ్రిప్పు పరికరాలను సంగారెడ్డి జిల్లా ఉద్యాన శాఖ జిల్లా అధికారి సోమేశ్వర్ , తనిఖీ చేశారు హెచ్. ఓ. మౌనిక మేడం గారు మరియు మహీంద్రా ఈపీసీ డి .సి .ఓ జైపాల్ రెడ్డి మరియు కంపెనీ సిబ్బంది సాయికుమార్ పాల్గొన్నారు . మరియు రైతులు మున్నూరు మల్లేశం, బి.జగదీష్ ,సాలె విట్టల్ గారు పాల్గొన్నారు.రైతులు సబ్సిడీలో డ్రిప్పు పరికరాలు అందించడం వలన చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు

## గ్రామపంచాయతీ కార్మికుడిపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలి

### - గ్రామపంచాయతీ సిబ్బందికి రక్షణ కల్పించాలి
### - సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య




కొండపాక, ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక):కొండపాక మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్మికుడు నరసింహులు గ్రామ పంచాయతీ ముందర విధులు నిర్వర్తిస్తుంటే గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు హరికిషన్, మధులు అసభ్యంగా దూషిస్తూ దాడి చేయడం జరిగిందని వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శుక్రవారం రోజున స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో, ఎంపీఓ అధికారులతో చర్చించారు. గ్రామపంచాయతీ సిబ్బందికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. గజ్జె నరసింహులు పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు గ్రామంలో ఫ్లెక్సీలు తొలగిస్తుండగా గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామంలో ఉన్న చెత్తను, మురికిని శుభ్రం చేస్తూ ప్రజలందరికీ ఆరోగ్యాన్ని కల్పిస్తున్నటువంటి దళితులైన గ్రామపంచాయతీ కార్మికులపై దాడి చేయడం ఏంటని, కనీస విచక్షణ లేకుండా ప్రజలు ఉండగానే అసభ్యంగా దూషిస్తూ దాడి చేయడం జరిగిందని అన్నారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని, లేని యెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. దాడికి గురైన గ్రామపంచాయతీ కార్మికుడుని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం రమేష్ పరామర్శించారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి, జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య, బర్మ కొమురయ్య, జాలిగామ ప్రభాకర్, పల్లె శ్రీనివాస్, ఆరుట్ల నర్సింలు, గొడుగు నారాయణ, సుధాకర్, కొమ్ము ఆంజనేయులు, గణేష్, కుమారు, నరసింహాచారి, లచ్చవ్వ, ఎల్లవ్వ, కనకవ్వ, నాగవ్వ, ఐలయ్య గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి గుడిసెలు పీకటం అప్రజా స్వామికం

### మహా జన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణ కుమారి




కొత్తగూడెం ఆర్ సీ ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎటపాక మండల కేంద్రంలో, నాలుగు సంవత్సరాలుగా ఆదివాసి కుటుంబాలు లక్ష్మీదేవి పల్లి ఎటపాక మండలం లో ప్రభుత్వం స్థలంలో గుడిసెలు వేసుకొని కూలి నాలి చేసుకుంటూ అక్కడే జీవనం కొనసాగిస్తూ, ఉంటే అధికారులు హుటాహుటిన అర్ధరాత్రి పోలీస్ బలగాలతో వచ్చి ఆడవాళ్ళని అని కూడా చూడకుండా ఆదివాసి మహిళలతో అసభ్యకరంగా మాట్లాడుతూ గుడిసెలు కూల్చివేయడం, అత్యంత దారుణమని మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి ఆవేదన వ్యక్తపరిచారు,

ఈ సందర్భంగా ఆమె గుడిసెలు కూల్చిన ప్రదేశానికి వెళ్లి వాళ్లతో మాట్లాడారు,ఈ సందర్భంగా వాళ్లు అతి దారుణంగా మా గుడిసెలు కూల్చారని ఆమెతో మొరపెట్టుకున్నారు,ఈ సంఘటన అత్యంత దారుణమని కంగాల రమణకుమారి ఉద్ఘాటించారు, ఆదివాసీల పైన చిత్రహింసలు సరైనవి కావని సహించేది లేదని ఆమె హెచ్చరించారు.జరిగిన సంఘటన ఆదివాసి సమాజాన్ని అవమానపరిచారని దానికి వెంటనే క్షమాపణ చెప్పి ఎక్కడైతే గుడిసెలు పీకారో ఆ గుడిసెలు తక్షణమే అధికారులు పునర్నిర్మానం చేయాలని, జరిగిన నష్టాన్ని ప్రభుత్వమే భరించాలని,ఆమె డిమాండ్ చేశారు. ఆదివాసీలకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడం అధికారులకు సరైనది కాదని ఆమె పేర్కొన్నారు, ఇటువంటి దాడులు పునరావృతం అయితే ఆదివాసి తిరుగుబాటు తప్పదని ఆమె మరో మారు హెచ్చరించారు. ఆదివాసీలు అంటే అమాయకులుగా భావిస్తున్నారని చట్టాలను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారని రాజ్యాంగ బద్ధంగా అధికారులు నడుచుకోవట్లేదని ఆమె ఉద్ఘాటించారు. చట్టాలు ఉన్న గిరిజనులు బతుకులు దుబ్బరంగా ఉన్నాయని నిలువు నీడ కోసం జానడు జాగ కోసం షెడ్యూల్ ఏరియాలో కూడా ఆదివాసులు పడిగాపులు కాస్తుంటే చట్టాలు లేని వాళ్ళు కోట్లకు కోట్లు వ్యాపారాలు చేస్తూ బహుళ అంతస్తులు చట్టవిరుద్ధంగా కట్టుకుంటుంటే వారిని అధికారులు ప్రోత్సహిస్తున్నారని,ఆమె దుయ్యబెట్టారు,మరో మన్య పోరాటం చవిచూస్తారని ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని ఆమె హితవు పలికారు,అనేక ప్రజా సంఘాలు కుల సంఘాలు ఆదివాసులకు మద్దతు ప్రకటించారు.


## భక్తిశ్రద్ధలతో షబే-బరాత్ వేడుకలు...



హుజురాబాద్ ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక)ముస్లింల పవిత్ర మాసమైన షాబాన్ సందర్భంగా జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని జామే మస్జిద్ మరియు హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లాహ్ అలై దర్గాలో గురువారం రాత్రి భక్తి పారవశ్యంతో ముస్లిం సోదరులు షబేబరాత్ వేడుకలు జరుపుకున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మానవులందరి భవిష్యత్తుకు షబ్ ఎ-బరాత్ రాత్రి మార్గనిర్దేశనం చేస్తాడని ముస్లింల విశ్వాసం,ఈరోజు అల్లాహ్ తన భక్తుల'రిజక్ (జీవనోపాధి)ని తదుపరి సంవత్సరానికి నిర్ణయిస్తాడని రాబోయే ఏడాదికి ఎవరు ఏమి సాధిస్తారు? ఎవరికి ఎంత జీవనోపాధి లభిస్తుంది? ఇలా ప్రతి ముస్లిం యొక్క విధిరాత ఈరాత్రి నిర్ణయించబడుతుందని అల్లాహ్ అందరి పాపాలు క్షమించడమే కాకుండా, ఏడాది పొడవునా చేయవలసిన కార్యాలను కూడా తన సేవకులలో ప్రతి ఒక్కరికీ పంచిపెడతాడని .ప్రతి వ్యక్తి ఏడాదిలో చేసిన పాప పుణ్యాల లెక్కలు కూడా ఈ రాత్రికి అల్లాహ్ ఎదుట ప్రవేశపెట్టబడుతాయని ప్రతి ముస్లింల విశ్వాసం. షబ్ ఎ-బరాత్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేసి. పవిత్ర ఖురాన్ ను పఠించి మానవజాతి శ్రేయస్సు కోసం దువా చేశారు. జామే మస్జిద్ లో మత గురువులు మౌలానా నియాజ్ రజా, మౌలానా యాసీన్, మరియు ఖాజా పాషా,అల్లాహ్ సందేశాలను, ఖురాన్ లోని సూక్తులను వివరించారు. ప్రత్యేక నమాజు చదివించినారు గురువారం రోజు రాత్రంతా ముస్లింలు జాగారం చేస్తూ మసీదుల్లో నమాజులు ఆచరించారు. దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లాహ్ ఆలై సమాధులకు దర్శించుకునీ చాదర్లు సమర్పించారు. ఈ వేడుకల్లో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్. అంకుషావలి బీ దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు గౌసుద్దీన్, జలీల్, ఇమ్రాన్ హుస్సేన్, ,అల్తాఫ్ ఇమ్రాన్, ,తాజ్, తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన

### - రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణ- నిధులను వారం రోజులలో పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలి- మార్చి నెలలో పీఎం శ్రీ 3వ విడత, సమగ్ర శిక్ష 4వ విడత నిధులు వచ్చేలా చూడాలి- సమగ్ర శిక్ష, పీఎం శ్రీ పాఠశాలల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కార్యదర్శి




సిరిసిల్ల, ఫిబ్రవరి14,(తెలంగాణ పత్రిక):పీఎం శ్రీ, సమగ్ర శిక్ష క్రింద ఉన్న నిధులను వినియోగిస్తూ విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణి అన్నారు. శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణి మాట్లాడుతూ, సమగ్ర శిక్ష, పీఎం శ్రీ పథకాల కింద కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జిల్లాలకు విడుదల చేసిన నిధులు వారం రోజుల్లో పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని, పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు వీటిని వినియోగించాలని అన్నారు. జిల్లాలో పీఎం శ్రీ క్రింద ఎంపికైన పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి జరుగుతున్న పనులను సమీక్షించాలని, విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖల ద్వారా వచ్చే నిధులను వాడుకోవాలని, విద్యార్థులకు మంచి వసతులు కల్పన చేయాలని అన్నారు. పీఎం శ్రీ, సమగ్ర శిక్ష పథకాల కింద నిధుల వినియోగం చేయకపోతే కేటాయింపులు తగ్గే ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉంటూ నిధులను వినియోగిస్తూ అవసరమైన యూసి సర్టిఫికెట్లు పకడ్బందీగా అందించేలా చూడాలని అన్నారు. పాఠశాల స్థాయిలో పీఎం శ్రీ, సమగ్ర శిక్ష కింద అవసరమైన పరికరాలు, సామాగ్రిని కొనుగోలు చేయాలని అన్నారు.పీఎం శ్రీ క్రింద పాఠశాలలకు రెండవ విడతలో వచ్చిన నిధులను ఖర్చు చేయడంతో పాటు రాబోయే విడుదలలో వచ్చే నిధులను ఎలా వినియోగించాలో ప్రణాళికలు తయారు చేసి పెట్టుకోవాలని, ఇక పై కేంద్రం నుంచి వచ్చే నిధులు అవధులు కోవడానికి వీలు లేదని అన్నారు. ఫిబ్రవరి నెలలో నిధులు ఖర్చు చేసి వివరాలను సమర్పిస్తే, మార్చ్ మొదటి లేదా రెండో వారంలో మూడవ విడత నిధులు విడుదల అయ్యే అవకాశం ఉందని అన్నారు. సమగ్ర శిక్ష కింద ఉన్న నిధులు ఖర్చు పెడితే 4వ విడత నిధులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, సంబంధిత విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి

### అధికారులకు ఆదేశాలు:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 14:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా గత నెల 26న పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన గ్రామాలలో ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అవగాహన నిమిత్తం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలోని ఉదయాదిత్య భవన్లో సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,మేస్త్రీలకు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ముఖ్యంగా గత నెల 26 న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన గ్రామాలలో ఇండ్ల నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆమె అవగాహన కల్పించారు. ఇంటి నిర్మాణానికి తీసుకోవాల్సిన విస్తీర్ణం, చెల్లింపులు, వాడవలసిన సాంకేతిక అంశాలపై తెలియజేశారు.కొత్తగా నిర్మించిన ఇండ్లకు మాత్రమే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లింపులు చేయడం జరుగుతుందని, పాత ఇండ్లకు ఎలాంటి నిధులు ఇవ్వడం జరగదని ,అంతేకాక ఉన్న ఇంటికి కొనసాగింపుగా ఇల్లు నిర్మించినా బిల్లులు ఇవ్వడం జరగదని స్పష్టందశలలో చెల్లింపుల విధానాన్ని, అయా ఇంటి నిర్మాణంలో వాడాల్సిన సామాగ్రి,ఇతర సాంకేతిక సమస్యలు తదితర అంశాలపై వివరించారు.గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజకుమార్, ఆర్డిఓ, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ప్లాస్టిక్ ని తరిమి కొడదాం, భవిష్యత్తును కాపాడుకుందాం

### -కౌన్సిల్ ఫర్ గ్రీన్ రేవల్యూషన్ ప్రోగ్రాం ఆఫీసర్ పాలడుగు నగేష్




కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక ) :ప్లాస్టిక్ ని తరిమి కొడదాం భవిష్యత్తును కాపాడుకుందామని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రేవల్యూషన్ ప్రోగ్రాం ఆఫీసర్ పాలడుగు నగేష్ అన్నారు. శుక్రవారం వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠాశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా పుడమి నాయకులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ప్రోగ్రాం ఆఫీసర్ పాలడుగు నగేష్, జిల్లా ఇంచార్జి మామిడి శంకరయ్యలు పాల్గొని మాట్లాడుతూ పిల్లల్ని విద్యార్థి దశ నుండే పర్యావరణ పరిరక్షణకై విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.పర్యావరణంలో భాగంగా భూమాతను కాపాడాల్సిన బాధ్యత మన అందరిదని, మనం మట్టి, గాలి, నీరుకు నిత్యం సంబందం కలిగి ఉన్నామన్నారు. ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని మొక్కల రక్షణ, మొక్కలు పెంచే విధానం, ఔషద మొక్కల ఉపయోగంపై అవగాహణ కల్పించారు. ప్రతి పిల్లవానికి ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వచేయడం వంటి పలు అంశాలను పిల్లలకు అవగాహన కల్పించి పుడమి నాయకులను 6వ తరగతి నుండి 9వ తరగతి పిల్లలను ఇద్దరి చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్ గా ఎన్నుకొని కమిటీలు వేయడం జరిగింది అన్నారు .అనంతరం పురాతన చెట్టు ను మదర్ ట్రీ గా గుర్తుంచి చెట్టు కు చీర కట్టి ఒక దేవత గా సన్మానించడం అభినసీయమని అన్నారు. మెంటార్ టీచర్లు, బయో సైన్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, లీడ్ ఎర్త్ లీడర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్గురు సేవలాల్286వ జయంతి ఉత్సవాలు

### ఎన్ టి వి ఎస్, టి బి ఎస్ ఎఫ్. ఆధ్వర్యంలో యువత గిరిజన లంబాడీల ఆధ్యాత్మిక గురువు సేవలాల్ మార్గంలో నడవాలి:గూడూరు స్థానిక తహసిల్దార్ సంగు శ్వేతా





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ని అంబేద్కర్ సెంటర్ లో, ఎన్ టి వి ఎస్, టిబిఎస్ఎఫ్. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యతిది గూడూరు తాసిల్దార్ సంగు శ్వేతా మాట్లాడుతూ...బంజారాల ఆరాధ్య దైవం ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని, గూడూరు మండల కేంద్రంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, 300 సంవత్సరాల ముందు గిరిజనుల యొక్క ఆచారలు, కట్టుబాట్లను ఆధ్యాత్మికంగా ఆలోచించి విచ్ఛిన్నమవుతున్న, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే విధంగా, వివిధప్రాంతాల లో తిరుగుతూ, బంజారా హౌనత్వాన్ని కాపాడే విధంగా దేశంలోనే ప్రత్యేకమైన భాష, వేషధారణ, సంస్కృతి, సాంప్రదాయాలను బంజారా జాతి ప్రత్యేకతను, ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహారాజ్ అని, వారు చూపిన మార్గంలోనే గిరిజన యువత నడవాలని, గిరిజన జాతి సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎర్ర వీరస్వామి, ఎస్సై బి. గిరిధర్ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాగం పరశురాములు, అరవింద స్కూల్ కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్, ఆర్ఐ గుండెబోయిన మల్లయ్య, మాజీ ఎంపీపీలు నునావత్ రమేష్ నాయక్, చెల్పూరి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి, బిఆర్ఎస్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, కటార్ సింగ్, ఎన్ టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్న నాయక్, టీబీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య సురేష్ నాయక్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి భాస్కర్ నాయక్, అజ్మీర సురేష్, బోడ శరత్ నాయక్, వాంకుడోత్ సర్దార్ బాబు, బానోత్ వెంకన్న, బానోతు మోతి రామ్, జాటోత్ మంగీలాల్, బానోత్ కిషన్ సాదు, గిరిజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మైలారం గ్రామాన్ని సందర్శించిన ఎస్ఐ కరుణాకర్ రెడ్డి




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక):రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మైలారం గ్రామాన్ని ఎస్సై సందర్శించి మాట్లాడారు. ప్రజల రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని, ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

# బావి నిండా నీరు ఉన్నా త్రాగడానికి వీలు లేకపాయే? ఫొటోస్ కే పరిమితమైన స్పెషల్ డ్రైవ్ లు.




ఎలిగాడు, ఫిబ్రవరి14, (తెలంగాణ పత్రిక)– ముప్పిరితోట గ్రామ ప్రజలు అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లు, దూళికట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ముప్పిరితోట గ్రామంలో, ప్రాథమిక సొసైటీ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాల క్రితం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, ఆ మినరల్ వాటర్ ప్లాంట్ కోసం ఏర్పాటు చేసిన బోర్ ఫెయిల్ అవడంతో, గ్రామంలో ఉన్న రౌండ్ బాయ్ దాదాపు ఒక 90 సంవత్సరాల క్రితం, గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం అప్పటి ప్రభుత్వం గ్రామ ప్రజల దప్పిక తీర్చడానికి ఏర్పాటుచేసిన బాయ్ కి. వాటర్ కలెక్షన్ ఏర్పాటు చేసి. క్యాన్కు రూ. 5/– చొప్పున గ్రామ ప్రజల నుండి వసూలు చేసేవారని గ్రామస్తులు వ్యక్తం చేశారు. ఆ మినరల్ వాటర్ ప్లాంట్ నుండి వాటర్ క్యాన్కు రూ. 5/– చొప్పున, గత పది సంవత్సరాల నుండి గ్రామ ప్రజల వద్ద వసూలు చేసిన డబ్బుల్లో కాస్త కూసో అయినా ప్లాంట్ బాగుకోసం అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని రౌండ్ బాయ్ చుట్టూ పెరిగిన చెట్లుయొక్క ఆకులు రాలి బావిలో చెత్త చెదారం పేరుకుపోవడం వర్షాకాలం వస్తే చాలు బావి చుట్టూ మురుగునీరు, రచ్చ, పేరుకపోవడం చెత్త చెదారం, దోమలు, పురుగులు, ఉండడంతో మినరల్ వాటర్ ప్లాంట్ నుండి వాటర్ తెచ్చుకోవడమే మానేశామని, పక్క గ్రామాల నుండి తాగునీరు తెచ్చుకోవాల్సి వస్తుందని, ఇకనైనా సంబంధించిన అధికారులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శి, తగిన చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# వేసవి వడగాలులు నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

## వేసవి వడగాలుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల, ఫిబ్రవరి14(తెలంగాణ పత్రిక):వేసవి వడగాల్పుల నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వేసవి వడ గాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లోని ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు సరిగ్గా పని చేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలని అన్నారు.మార్చి నుంచి జూలై వరకు ఆశా కార్యకర్త నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు వరకు ప్రతి ఒక్కరి దగ్గర అవసరమైన మేర ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరిస్తూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో ఫైర్ ఆడిట్ నిర్వహించాలని అన్నారు.సమ్మర్ హీట్ వేవ్ నిర్వహణ కోసం జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాల వద్ద చల్లని త్రాగునీరు అందుబాటులో ఉండేలా చలి వేంద్రాల ఏర్పాటు చేయాలని అన్నారు. వడ గాల్పుల పై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. సాంస్కృతిక సారథి కళాకారులచే ఐ.ఈ.సీ మేటిరియల్ లోని అంశాలను బస్టాండ్,



మార్కెట్ వంటి ముఖ్యమైన ప్రదేశాల వద్ద ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు.జిల్లా అధికారుల ట్విట్టర్, ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ అకౌంట్ , జిల్లా వెబ్ సైట్ లలో కూడా హీట్ వేవ్ నుంచి సంరక్షించేందుకు చేపట్టే జాగ్రత్తల గురించి ప్రచారం చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఉన్న టీచర్లు, కార్యకర్తల ద్వారా గ్రామాలలో ప్రచారం చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి సమయాలను చేంజ్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ.రజిత, ఇన్చార్జి డిపిఓ శేషాద్రి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి వి.శ్రీధర్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది, ప్రోగ్రాం ఆఫీసర్లు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సంబంధిత ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన పవర్ పాయింట్ ప్రజెంటేషనకు హాజరైన వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగనన, ఎస్సీ వర్గీకరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని గాంధీ భవన్ ప్రకాశం హాల్ లో శుక్రవారం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, నియోజక వర్గ బాధ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగనన ఎస్సీ వర్గీకరణ పై పీసీసీ అధ్యక్షుడు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ చేపట్టని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టిందని పేర్కొన్నారు. వీటిపై పిసిసి అధ్యక్షుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని, గ్రామ గ్రామానా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కుల గణన ఎస్సీ వర్గీకరణ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టి ప్రజలకు నిజాలను వివరించాలని వారు సూచించారని తెలిపారు. కుల గణన సర్వేపై ప్రతిపక్షాలు అనవసరంగా



రాద్ధాంతం చేస్తున్నాయని, కులగణనతో తమ ఉనికి కోల్పోతామని బీ ఆర్ఎస్, బిజెపి నేతలు ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. గ్రామాల్లో రెండు పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు. కుల గణన ఎస్సీ వర్గీకరణ పై నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మంత్రులు నేతలందరినీ ఆకట్టుకుందని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షాలకు నూకలు చెల్లాయని వారిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు.

## పిసిసి అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నేత

నంగునూరు, ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ శుక్రవారం కలిశారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా కృషి చెయ్యాలని గాంధీ భవన్లో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, యండి ఇమ్రాన్ కు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి చైతన్యం చేయాలని కోరారు.



## చంద్ర మధుసూదన్ కుమారుని వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సీ ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాలవంచ మండల కేంద్రంలోని,ప్రముఖ కాంట్రాక్టర్ చంద్ర పూర్ణచంద్రరావు సోదరుడు చంద్ర మధుసూదన్ కుమారుడు రామ్ మనోహర్, వివాహ రిసెప్షన్ సందర్భంగా,రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు,మరియు సోదరుడు కొత్వాల ఉమామహేశ్వరరావు,లు పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు.

# స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి..

## - ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లు విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలం- బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్..

హుజురాబాద్ ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బి ఆర్ ఎస్వి రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ అన్నారు. ఈరోజు జమ్మికుంట పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సంవత్సరం ముగిస్తున్న ఇప్పటివరకు స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో పూర్తిస్థాయిలో విఫ్లమైందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు విద్యారంగాన్ని అన్ని రంగాల కంటే మెరుగ్గా ఉంచుతామని చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో విద్యార్థులను పట్టించుకోలేని పరిస్థితిలో ఉందని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి విద్యను కొనసాగిస్తున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టే లక్షల బడ్జెట్లో కేవలం రెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే అయితాయని వాటిని కూడా విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వానికి పేద విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో తెలుస్తుందన్నారు . ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వలన ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొచ్చి ఫీజులు చెల్లించాలని లేకపోతే హాల్ టికెట్లు ఇవ్వమని బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ఒకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు కాలేజీలు మూసివేసే ధోరణిలో ఉన్నాయని దీనివలన పేద విద్యార్థులకు విద్య దూరమయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు ప్రభుత్వం ఒకవైపు



కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతూ గ్రామీణ ప్రాంత కాలేజీలను అడ్రస్ గల్లంతయ్య విధంగా తయారు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని భ్రష్టు పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని దీనికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని రాష్ట్రంలో అతిపెద్ద వ్యవస్థ విద్యావ్యవస్థ అని అలాంటి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని లేనియెడల బి ఆర్ ఎస్ వి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు..

# బిజినెస్ మాన్ వర్సెస్ కామన్ మ్యాన్ -పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక) :మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజాంబాద్ పట్టభద్రుల ఎన్నికల ప్రచారం సందర్భంగా ధర్మారం, వెల్గటూర్, జన్నారం, ఆదిలాబాద్, జైనూర్ లో స్వతంత్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ యాదగిరి శేఖర్ రావు ప్రచారం చేసారు. ఆదిలాబాద్లోని లిటిల్ ఫ్లవర్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కామన్ మ్యాన్ వర్సెస్ కార్పొరేట్ మ్యాన్ మధ్య జరుగుతున్న పోటీ అని, కార్పొరేట్ మ్యాన్ ఎప్పటికీ కూడా బిజినెస్ బిజినెస్ వ్యాపారం తన కుటుంబం తన దగ్గర బంధువులు తనకు సంబంధించిన వ్యక్తుల గురించి మాత్రమే ఆలోచిస్తాడని, వ్యాపారస్తులు తన కుటుంబం గురించి ఆలోచించే వ్యక్తి, అందుకే తనని వ్యాపారంలో వ్యాపారస్తులు దిట్ట అంటారు. తన కేవలం వాళ్లంతా కూడా వ్యాపారానికి మాత్రం పని చేస్తారు, సేవ చేయడానికి కాదు అన్నారు. నేను సర్వీస్ మాన్ సేవ చేయడానికి వచ్చిన కాబట్టి వ్యాపారస్తులకి, సేవకుడికి మధ్య పారస్తునికి మధ్య పోటీ జరుగుతుంది. కాబట్టి అర్థం చేసుకొని తనదైన శైలిలో వాళ్ళందరికీ కూడా సమస్యలను సాధించి సమస్యలను తీర్చి మీ అందరిని కూడా సంతృప్తి చెందే విధంగా పనిచేస్తానని తెలియజేస్తున్నానారు. అందుకే నాకు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని మీ అందరిని మనవి చేస్తున్నాను అన్నారు. నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రజాబంధులతో వచ్చే జీతం ఏదైతే ఉందో దానిని పట్టభద్రులకే ఖర్చు చేస్తానని అన్నారు.




ఈ కార్యక్రమంలో రంగినేని పవన్ రావు ట్రస్మా జిల్లా అధ్యక్షులు, పురుషోత్తం రెడ్డి ఉపాధ్యక్షులు, అమీరొద్దీన్, పటాస్కర్, రాజేశ్వర్ గురూజీ, షబ్బీర్ ట్రస్మా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీ.ఈ.ఈ.టీ) లో విద్యార్థుల నమోదుకు చర్యలు:

## - 15 రోజులలో డీ.ఈ.ఈ.టీ యాప్ లో విద్యార్థులు నమోదయ్యే లా చర్యలు- డీ.ఈ.ఈ.టి యాప్ పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



సిరిసిల్ల, ఫిబ్రవరి14,(తెలంగాణ పత్రిక)డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీ.ఈ.ఈ.టీ) లో విద్యార్థుల వివరాల నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డీ.ఈ.ఈ.టి యాప్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీ.ఈ.ఈ.టీ) ను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని, ఇందులో నమోదైతే విద్యార్థులకు ఉన్న నైపుణ్యాల అర్హత ప్రకారం ప్రైవేట్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాల వివరాలు తెలుస్తాయని, నిరుద్యోగులకు పరిశ్రమలకు వారధిగా ఇది పనిచేస్తుందని అన్నారు. ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఇతర ఉపాధి కోర్సులు చదివిన విద్యార్థులు డీ.ఈ.ఈ.టి లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ %౦% ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగు అవుతాయని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో ఉన్న ఐటిఐ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాసైన విద్యార్థుల వివరాలను 15 రోజులలో డీ.ఈ.ఈ.టి లో నమోదయ్యే లా చూడాలని అన్నారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు , ఇతర ఉపాధి కోర్సుల కళాశాలలో, ఎంబీఏ కాలేజి విద్యార్థులు కూడా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రైవేట్ రంగంలోనే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే నోటిఫికేషన్ లో అర్హత కలిగిన ఉద్యోగాల వివరాలు కూడా విద్యార్థులకు చేరవేసేందుకు డీ.ఈ.ఈ.టీ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో జి.ఎం. ఇండస్ట్రీ హనుమంతు సంబంధిత ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నంగునూరు, ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చెప్యాల పద్మ(38) రక్త కణాలు తగ్గిపోవడంతో అనారోగ్యానికి గురై వారం రోజుల కిందట మృతి చెందింది. విషయం తెలుసుకున్న చల్లారం సుధాకర్ రెడ్డి తన తల్లి చల్లారం బాలమ్మ జ్ఞాపకార్థం రూ.5,000లు, చల్లారం రాజశేఖర్ రెడ్డి రూ.1,000లు, చల్లారం మహేందర్ రెడ్డి రూ.1,000ల ఆర్థిక సాయం శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్యాల నరసింహులు గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, లింగం, బాను, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

నంగునూరు, ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని తోకల కొండపై వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ తెలిపారు. బ్రహ్మోత్సవాలు భాగంగా 15వ తేదీన ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. 16వ తేదీన బండ్లు తిరిగే కార్యక్రమం కన్నుల పండుగగా జరుగుతుందని చెప్పారు. 17వ తేదీన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. అదే రోజు రాత్రి బెజ్జంకి కళాబృందం వారిచే ఒగ్గు కథ కార్యక్రమం ఉంటుందని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.



# 20న... ఛలో హైదరాబాద్..!

**-ఆరు గ్యారెంటీల అమలుకై సిద్దిపేటలో గోడ ప్రతులను ఆవిష్కరించిన నేతలు.**



సిద్దిపేట, ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీగా అమలు కోసం 20న సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నా చౌక్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు కె.ఎస్.అనిల్, కొంపెల్లి విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్ గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ ఆరు గ్యారెంటీల హామీలు ఇచ్చి వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 14 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ అమలు చేయట్లేదని మండిపడ్డారు. రైతు బంధును పదిహేను వేలు చేసి చెల్లిస్తామని,రైతు భరోసా పథకం వర్తింపజేస్తామని ప్రకటించి మాటలకే పరిమితం అయిందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన పేద ప్రజలకు నిష్పక్షపాతంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నిరుద్యోగులకు,విద్యార్థులకు హామీ ఇచ్చిన విధంగా నిరుద్యోగులకు నెలకు నాలుగు వేలు నిరుద్యోగ భృతిని మరియు విద్యార్థులకు ఐదు లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు ఇవ్వాలని కోరారు. రేవంత్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు,వాగ్దానాల అమలు చేయాలని ఫిబ్రవరి 20న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా నుండి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి. శ్రీకాంత్,న్యూడెమోక్రసీ పార్టీ నేతలు కే.ప్రశాంత్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు తడక లచ్చయ్య, పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్, ఆనంద్, పీవైఎల్ నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామా దాడి భారత ప్రజలు మరువలేనిది.!

**- అమరులైన జవాన్లకు నివాళి అర్పించిన బిఆర్ఎస్ నాయకులు.!**




చిన్నకోడూరు, ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక):పుల్వామాలో జరిగిన దాడి భారతదేశం మర్చిపోలేని దాని బిఆర్ఎస్ పార్టీ చిన్నకోడూరు మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. అమరులైన జవాన్లకు మండల కేంద్రం చిన్నకోడూరులో బిఆర్ఎస్ పక్షాన శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం కంటి నిండ నిద్రపోతుంది అంటే జవాన్ల ప్రాణ త్యాగ ఫలితమేనని, ప్రాణాలను పనంగా పెట్టి భారతదేశాన్ని కాపాడుతున్న సైనికులను ఉగ్రవాదులు మాటు కాచి విధుల నిమిత్తమై వాహనంలో ప్రయాణిస్తున్న భారత జవాన్లపైన బాంబులు వేయడం వల్ల పుల్వామాలో జవాన్లు వీరత్వం పొందడం బాధాకరమని అన్నారు. మరణించిన జవాన్లకు ఇదే మా నివాళి అని, అదేవిధంగా మా జవాన్లను కన్న తల్లిదండ్రులకు మా పాదాభివందనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బొడిగె సదానందం, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్ రెడ్డి, ఇట్టబోయిన శ్రీనివాస్, గుజ్జ రాజు, భట్టు లింగం, కుంట వినయ్ రెడ్డి, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, బైండ్ల సుధాకర్, పంపరి కనకయ్య, సాదక్, పడిగే లింగం, తడకమడ్ల శ్రీకాంత్, భాను తదితరులు పాల్గొన్నారు.

# శిథిలమైన సీసీ రోడ్డును బాగు చేసిన కాంగ్రెస్ నాయకులు..

**-హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**



చిన్న కోడూరు, ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో ప్రధానంగా ఉన్న శిదిలమైన సిసి రోడ్డును గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సొంత ఖర్చులతో బాగు చేశారు. గ్రామంలోని రోడ్డును బాగు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం ప్రకటించారు. ఈ రోడ్డుపై వెళు న్న కాలనీవాసులు, గ్రామస్తులు నిత్యం రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారు. తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ క్రమంలో గుంతల మయమైన సిసి రోడ్డును బాగుచేయాలని, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రామంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఎల్లయ్య ఆధ్వర్యంలో గుంతల మాయమైన సిసి రోడ్డును శుక్రవారం కాంగ్రెస్ నాయకుల సొంత ఖర్చులతో మరమ్మత్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఎల్లయ్య, ఎడ్ల రాజా వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చింతల దత్తు, దూది ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సీసీ రోడ్డుకు మరమ్మత్తు చేసి యువతకు ఆదర్శంగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులను కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

**-పరీక్షలు దగ్గర పడుతున్నాయి ఇష్టపడి చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలి**

**- పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక): విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని, పరీక్షలు దగ్గర పడుతున్నాయని ఇష్టపడి చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని, గుర్తుతెలియని వ్యక్తుల మాటలు విని మోసాలకు గురికావద్దని, తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినీ విద్యార్థులు గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలని, మనిషి మనుగడకు చదువు, సంస్కారము, క్రమశిక్షణ, పెద్దలను గురువులను గౌరవించడం చాలా ముఖ్యమని గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా పేర్కొన్నారు. స్థానిక జిడిఆర్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి అవగాహన కల్పించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా, గజ్వేల్ షీ టీమ్ బృందం అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతని, చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి వివరించారు. చదువుపై దృష్టి పెట్టి పది జిపిఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు డిపార్ట్మెంట్ తరపున ఘనంగా సన్మానించి రివార్డు అందజేస్తామని తెలిపారు. మహిళల భద్రత కోసం వివిధ అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శిల్పారెడ్డి, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాలలో ముందుండి నడిపించాలి



తెలంగాణ పత్రిక. ఫిబ్రవరి 14. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ జెడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు ఎంపిపి అరిగెల మల్లికార్జునరావు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య. డివైఎఫ్ఐ 2025 . క్యాలెండర్ శుక్రవారం ఆవిష్కరించారు మహనీయుల స్ఫూర్తితో ప్రతి సమస్యపై స్పందించాలని పోరాటాలు నిర్వహించి దేశఅభివృద్ధికి పాటుపడాలని అన్నారు

# పార్టీ ఫిరాయింపులపై కేసీఆర్, కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారు

**-15వ వార్డ్ ఇంచార్జ్ జంగం రమేష్ గౌడ్**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక): ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులపై కేసీఆర్, కేటీఆర్ లు మొసలి కన్నీరు కారుస్తున్నారని, టిడిపి ఎమ్మెల్యే తలసానిని మంత్రిగా చేసినప్పుడు కేసీఆర్ ను కేటీఆర్ ఎందుకు నిలదీయలేదని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ 15వ వార్డ్ ఇంచార్జ్ జంగం రమేష్ గౌడ్ ఘాటుగా విమర్శించారు. గజ్వేల్ పట్టణంలో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో టిడిపి ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ లో చేర్చుకున్నప్పుడు కేటీఆర్ కు వాస్తవాలు గుర్తుకు రాలేదా.!? అని రమేష్ గౌడ్ ప్రశ్నించారు. 2019లో 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు ప్రజాస్వామ్యం ఎటుపోయిందో కేసీఆర్ కేటీఆర్ లు చెప్పాలని నిలదీశారు. అధికార మదంతో ప్రతిపక్ష హోదా సైతం లేకుండా అప్పటి శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్కకు అన్యాయం చేయడం ఎవరు మర్చిపోలేదని గుర్తు చేశారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న కేసీఆర్ కనీసం శాసనసభలో దళితున్ని శాసనసభ పక్ష నేతగా కూడా చూడలేకపోయారని ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయింపులపై నేడు దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని అన్నారు. ప్రతిపక్షం ఒక బాధ్యతాయుతంగా ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, అలాంటి ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే విధంగా కేసీఆర్, కేటీఆర్ లు గతంలో వ్యవహరించిన తీరును అందరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. రాజకీయాల్లో ఎప్పుడూ విలువలు పాటించాలని సూచించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అసలు ఉండకూడదని ఒక దుర్మార్గమైన బుద్ధితో ఆనాడు కేసీఆర్ టిడిపి ఎమ్మెల్యేలను తన పార్టీలో కలుపుకొని రాజకీయాల్లో దుర్మార్గమైన పద్ధతులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. తాను చేసిన దుర్మార్గాలే నేడు వెంటాడుతుంటే ఇప్పుడు పెడబొబ్బలు పెట్టడం కేసీఆర్ కు తగదని హితవు పలికారు. మనకు ఒక న్యాయం మందికి మరో న్యాయం ఉండకూడదని అందరికీ ఒకే న్యాయం ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమాజంలో అధికారం ఎవరికి శాశ్వతం కాదని అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఎవరైనా అప్రజాస్వామిక చర్యలకు పాల్పడితే వారు తిరిగి వాటి ఫలితాలను భవిష్యత్తులో అనుభవించక తప్పదని జంగం రమేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఊడెం శ్రీనివాస్ రెడ్డి, జాకీర్ పాల్గొన్నారు.

# హార్ట్ స్ట్రోక్ తో చికిత్స పొందుతున్న రిపోర్టర్ బిసన్న ను పరామర్శించిన పెబ్బేరు ప్రెస్ క్లబ్ పత్రికేయులు

**-ఎబ్బేరు ప్రెస్ అధ్యక్షుడు బాలవర్ధన్**



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఎం.గోపాలకృష్ణ ఫిబ్రవరి 14: హార్ట్ స్ట్రోక్ తో బాధపడుతూ వనపర్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేడు స్టాఫ్ రిపోర్టర్ చింతకుంట బిసన్న ను పెబ్బేరు ప్రెస్ క్లబ్ రిపోర్టర్ లు పరామర్శించారు, అనంతరం బిసన్న ఆరోగ్యం పై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు, మెరుగైన చికిత్స అందించాలని సూపర్డెంట్ రంగారావు ను కోరారు, పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్, సహచర జర్నలిస్టు మిత్రులు టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ చేతుల మీదుగా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ రంగారావు ఆధ్వర్యంలో పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో జర్నలిస్ట్ ల ద్వారా సేకరించిన రూ.7500 లను శుక్రవారం ఆయనకు అందజేయడం జరిగింది. కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పరుశరామ్, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, సంయుక్త కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జర్నలిస్టు మిత్రుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ఫలితమే హాస్పటల్ కార్మికులకు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

**-ఏఐటీయూసీ నేత దుబాస్ రాములు వెల్లడి..**




కోటగిరి తెలంగాణ పత్రిక పిబ్రవరి 14.తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్స్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బాన్సువాడ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బాన్సువాడ ఎం.సి.హెచ్. హాస్పిటల్ లో పత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ.. హాస్పటల్లో పని చేస్తున్న, శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులు నాలుగు నెలల బకాయి జీతాలు చెల్లించాలని గత కొన్ని రోజులుగా వివిధ రూపాలలో నిరసన ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు . రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం స్పందించి తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ స్పందించి కార్మికులకు రావలసిన నాలుగు నెలల బకాయి వేతనాలు సంబంధించిన విధులను విడుదల చేశరన్నారు. కార్మికుల బకాయి వేతనాల కోసం కృషి చేసిన మంత్రి కమిషనర్ బాన్సువాడ సూపరిండెంట్ యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు . కార్మికులు ఐక్యంగా సంఘటితంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సయ్యద్ అమర్ అలీ,కళ్యాణి, సరోజ, లక్ష్మి, ఎం సరోజ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయాన్ని నిర్మించాలి...




నేరేడుచర్ల ( సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 14నేరేడుచర్లలో 45 సంవత్సరాల పూర్వం నిర్మించిన గ్రంథాలయం శిథిలావస్థకు చేరి పాఠకులకు అసౌకర్యంగా ఉన్నందున వెంటనే నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని సామాజిక కార్యకర్త మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రంథాలయాన్ని సందర్శించిన అనంతరం మాట్లాడుతూ విద్యాలయాల తర్వాత నిరుద్యోగులకు, పాఠకులకు దేవాలయాలుగా విరాజిల్లుతున్న ఈ గ్రంథాలయం నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా లేకపోవడంతో పాలకీడు నేరేడుచర్ల మండల యువత మిర్యాలగూడ, హుజూర్నగర్ ప్రాంత లైబ్రరీలకు రోజు వెళ్లి చదువుకుని రావలసిన పరిస్థితి ఏర్పడిందని ఈ సమస్యను తీర్చేందుకు గత ప్రభుత్వంలో నూతన భవన నిర్మాణం ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేసిన నేటికీ టెండర్ల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో ఇప్పటివరకు నిర్మాణం చేపట్టలేదు. దీంతో అసౌకర్యంగా ఉన్న ఇండ్లలో చదువుకోలేక గ్రంథాలయాలలో చదువుకోవాలనుకున్న నిరుద్యోగ యువతకు ఉపయోగపడకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి అదనపు భారం ఏర్పడుతోందని వెంటనే నిర్మాణం చేపట్టి నిరుద్యోగ యువతకు, పాఠకులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని కోరారుఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు జింకల భాస్కర్, కాసాని నాగరాజు, నవీన్, మన్సూర్, వంశీ, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# లోకల్ బాడీ ఎలక్షన్ లలో సిపిఐ పోటీ చేస్తుంది




(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 14) త్వరలో జరిగే స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గం లో పార్టీ బలంగా ఉన్న చోట అభ్యర్థులు పోటీ లో ఉంటారని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు షఫీ అహ్మద్ అన్నారు. శుక్రవారం సదాశివ పేట లోనీ సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు షఫీ అహ్మద్ మాట్లాడు తూ ర్యాశన రేషన్ కార్డ్ ల కోసమ్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన లో దర?ఖాస్తులు తీసుకొని, మొన్న మల్లి ప్రజలనుండి రేషన్ కార్డు లకు దరఖాస్తులు స్వీకరించి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరయింది కాదన్నారు. మల్లీ ఇప్పుడు మీ సేవా లో రేషన్ కార్డు అప్లికేషన్స్ మల్లీ పెట్టాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తాజుద్దీన్, యాదమ్మ , రమేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం





### -ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి 14ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని విస్తృతంగా ప్రజలోకి తీసుకొని పోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సూచించారు.ఈ మేరకు శుక్రవారం రోజు వై ఎస్ ఎన్ గార్డెన్ లో నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రవేశపెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందేటట్లు ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు.స్థానిక సంస్థల టికెట్ల కోసం ఎమ్మెల్యేలు,మంత్రుల ఇండ్ల చుట్టూ తిరుగుతూ పైరవీలు చేయడం మాని,క్షేత్రస్థా యిలో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు.పైరవీలు చేస్తే టికెట్లు రావన్నారు.క్యాడర్ లో చిన్న చిన్న మనస్పర్ధలను పక్కనపె ట్టి ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.మండల స్థాయి నుండి బూత్ లెవల్ వరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు.ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడుతల వారిగా లబ్ధిదారులకు అందజేస్తోందని,రైతు భరోసా,రైతు భీమా,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి,రైతు రుణమాఫీ,ఉచిత విద్యుత్,500 కే గ్యాస్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,తో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని కావున గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థుల ను అత్యధిక మెజార్టీ తో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాళ్ళన్నారు.కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండాలన్నారు.

# సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న అశ్వారావుపేట నియోజవర్గ నాయకురాలు వగ్గేలపూజ...

చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ శివారు నందు జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ నాయకురాలు వగ్గేల పూజ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ కమిటీ సభ్యులు పూజ ను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు బోడెపుడి విజయలక్ష్మి, నియోజకవర్గ ఆదివాసి నాయకులు తంబళ్ల రవి , మాజీ సర్పంచ్ లు పూసం వెంకటేశ్వర్లు, కుంజ సావిత్రి, మాజీ ఎంపీటీసీ లు కారం రాధా, కారం వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు, మారుతి సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ పద్దం వెంకట్ రాములు, చల్లా జానకి రాములు, కాక లక్ష్మయ్య, కారం నరసింహారావు, వరస వీరభద్రం, కాకా సురేష్, తేజావత్ వెంకన్న, ఆంగోత్ లక్ష్మణ్ , కంటి బుల్లయ్య, పోడియం



రాఘవయ్య, తూర్పాక నరసింహారావు, తూర్పాక పున్నమయ్య, బండి రామకృష్ణ, కనితి శ్రీను, భూక్య రవి , పద్దం వెంకటేశ్వర్లు, ఇరప భద్రయ్య, కడియం నరసింహారావు, పద్దం యశోద, కంటి ఆదెమ్మ, కనితి పుల్లమ్మ, కారం ఉష , చీదర పోతమా, తేజావత్ శీను, యువ నాయకులు శ్రావణ్, బాద్షా, యాకుబ్ పాషా, బానోత్ రాజ్ కుమార్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అమరులైన వీర జవానులకు ఘనంగా నివాళ్ళు

### -జాతీయా పథకానికి సెల్యుట్ చేసినఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్

భద్రాచలం ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కేంద్రంలో పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు ఘనంగా నివాళ్ళు అర్పించారు. 14 ఫిబ్రవరి 2019 న జమ్మూ శ్రీనగర్ జాతీయ రహదారిపై భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహన కాన్వాయ్ మీద లేథి పురా(అవంతిపురం సమీపంలో) కారుతో ఆత్మహుతి దాడి జరిగిందని, ఈ దాడి కారణంగా 40 మంది (సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ) సీ ఆర్ పీ ఎఫ్ సైనికులు మరణించిన ఫిబ్రవరి 14 అని అన్నారు. ఈ సందర్భంగా ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో రిటైర్డ్ ఏఎస్ఐ బైరు నరసింహారావు ఆధ్వర్యంలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేసి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో



అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, నాయకులు సుబ్బయ్య చౌదరి, నాళం సత్యనారాయణ, విష్ణు, మొలకల సుబ్రహ్మణ్యం, ఎస్ రాజబాబు, మురళీకృష్ణ, బందు నరసింహారావు, దాసు, ఐలయ్య, రాంబాబు, పంపన సత్యనారాయణ, పరిటాల సుబ్బారావు, బి రాజు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ ట్రైనింగ్ సెంటర్ ని సందర్శించిన ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్...

ఏటూరునాగారం ఫిబ్రవరి14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ, ఏటురునాగారం ఆదేశానుసారం సమగ్ర గిరిజన అభివృద్ధిసంస్థఏటురునాగారంగ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం హసన్ పర్తి వారి ఆధ్వర్యంలో యూత్ ట్రైనింగ్ సెంటర్ ఏటూరు నాగారం నందు గిరిజన మహిళలకి (13) రోజులపాటు ఉచితంగా జ్యూట్ బ్యాగ్ తయారీ నందు శిక్షణ నిర్వహించారు.ఈ శిక్షణ కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా ఐఏఎస్ శుక్రవారం సందర్శించారు.ఐటీడీఏ ఏటూర్ నాగారం పరిధిలోని గిరిజన మహిళలు (50) మంది దరఖాస్తు చేసుకోగా మొదటి బ్యాచ్ గా (35) మందికి ఎంపిక అయినా గిరిజన మహిళల కు శిక్షణ ఇవ్వటం జరిగింది. అభ్యర్థులు ఈ శిక్షణని చక్కగా వినియోగించుకొని ఆర్థిక పరంగా బలోపేతం చెందడానికి కష్టపడాలని అన్నారు.వీరికి సర్టిఫికెట్లు అందజేసిన తరువాత స్వయం ఉపాధి పొందే విధంగా అవకాశాలు కల్పించబడును అని



ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేష్ బాబు ,ఎస్ ఓ.ఐటిడిఏ ఏటూరు నాగారం,ఎం కొండలరావు, జేడీఎం ఐటీడీఏ, ఏటూరు నాగారం తౌటినాయుడు, ట్రైనర్ పాపారావు, సరస్వతి, జె ఆర్ పి లు మహిళలు పాల్గొన్నారు.

# నాటు సారా స్వాధీనం..

నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి14:- ఆర్మూర్: కమ్మర్పల్లిమండంలోని సర్పంచ్ తండాలో శుక్రవారం ఎక్సైజ్ పోలీసులు దాడులు చేశారు. తండాలోని బనావత్ బక్షి ఇంట్లో లీటరు నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అనంతరం తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.



# సేవాలాల్ మహారాజ్, జగదాంబ దేవి ఆలయంలో ఘనంగా చండీ హోమం

కోటగిరి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 14. కోటగిరి మండలంలోని దేవుని గుట్ట తండా గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆలయంలోని 22 మంది యువ దంపతులు చండీ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాజు శాస్త్రి మాట్లాడుతూ.... గ్రామంలోని లోక కళ్యాణం కొరకు గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని చండీహోమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటున్నామన్నారు. తండాలోని బంజరులందరూ ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉంటూ అభివృద్ధి చెందే విధంగా జగదంబదేవి సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ దీవెనలు తాండపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పౌరా దేవి రామ్ రావ్ మహారాజ్ శిష్యుడు శివ్ మహారాజ్ సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు వేణిగాళ్ళ సుధీర్ కుమార్ చౌదరి మాజీ సర్పంచ్ తుకారం గ్రామ నాయక్ కారోబార్లు జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు



కోలా సీతారాం నాయక్, మండల అధ్యక్షుడు వడిత్య తారాసింగ్, జైపాల్ యశ్వంత్ గంగారం పకిర పుండాలిక్ గంగారం దంపతులు, సేవాలాల్ సేన నాయకులు కొర్ర రవి వడిత్య కిషన్, గుగులోత్ సురేష్ గణేష్ మండలి యువకులు గోపాల్ కిషన్ పవన్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### -బద్దెనపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్
### -విద్యాలయం ఆకస్మిక తనిఖీ

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 విద్యార్థులంతా ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించేలా నిత్యం సాధన చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కిచెన్, స్టోర్ రూంలోని బియ్యం, ఇతర ఆహార పదార్థాలను సిద్ధం చేసే సరుకుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం 6వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు ప్రతి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మొత్తం ఎందరు విద్యార్థులు ఉన్నారు? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యాలయం ఆవరణ, పరిసరాలు శుభ్రం చేయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా మ్యాథ్స్, బాటనీ పాఠ్యాంశాలు బోధించారు. ఆయా పాఠ్యాంశాల్లో అనుమానాలు నివృత్తి చేశారు.



అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇట్టికార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ పద్మ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠాను పట్టుకున్న పోలీసులు

పాలకుర్తి ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక):పాలకుర్తి బస్టాండ్ సెంటర్లో మూడు బ్యాగులతో అనుమానా స్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలిసులు మహారాష్ట్ర కు చెందిన ఇద్దరు వ్యక్తులు ఒరిస్సా నుండి గంజాయి కొనుగోలు చేసి మహారాష్ట్ర కు తరలిస్తుండగా పట్టుకున్న పోలిసులు.వారి వద్ద నుండి 32 కేజీల గంజాయి,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలిసులు.



# గురిజాల ఇటుకాల పల్లి ఎంపీటీసీ లను ఒక్కొక్క దాన్ని రెండు ఎంపిటిసిలు చేయాలి

### -బిఆర్ ఎస్ మండల కమిటీ డిమాండ్.

నర్సంపేట ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక) నర్సంపేట రూరల్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం వీడుదల చేసిన ఎంపీటీసీ ల ఓటరు లిస్ట్ ప్రకారం .బాంజీపేట 1796 ఓట్లుచేంద్రయ్య పల్లి 1909 ఓట్లు .రాజు పేట 2025 ఓట్లు.లక్నేపల్లి 2547 ఓట్లు.కమ్మ పల్లి 2813 ఓట్లు.ఇటుకాల పల్లి 4904 ఓట్లు.గురిజాల 6029 ఓట్లు గా విభజించారని ఈ యొక్క ఎంపీటీసీ లలో గురిజాల అదేవిధంగా ఇటుకాల పల్లి స్థానాలు ఓట్ల పరంగా చాలా పెద్దగా ఉన్నాయనీ ఆయొక్క ఎంపీటీసీ స్థానాలను ఒక్కొక్క దానిని రెండు ఎంపీటీసీ లు చేయలని డిమాండు చేశారు.అభివ్రుది నిధుల కేటాయింపు లో ఎంపీటీసీ ల పరంగా నిధుల కేటాయింపు జరుగుతుంది కాబట్టి పెద్ద ఎంపీటీసీ లకు అభివ్రుది కీ ఆటంకం కలిగే అవకాశం ఉంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రజల సౌకర్యం కోసం ఎంపీటీసీలను



ఒక్కొక్క దాన్ని రెండు గా విభజించలని తెలిపారు.అదికారులు అప్రజాస్వామికంగా ఎంపీటీసీ ల విభజన చేశారని దానిని మరల పునఃపరిశీలన చెసి విభజించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,మోతే పద్మ నాభ రెడ్డి,మోటూరి రవి,కందుల రాజీ రెడ్డి,పుప్పాల బిమయ్య,దార రాజేందర్,పాశికంటి శంకర్ లింగం తదితరులు ఉన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నంగునూరు, ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని చెప్పారు. ఈ వృత్తిని సమర్థవంతంగా నిర్వహించడం ఎంతో కష్టంతో కూడుకున్నదని తెలిపారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా తమకు ఆ విషయం అర్థమైనదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఈవోగా సిద్ధాంత్, ఎంఈఓగా ఈశ్వంత్, హెచ్ఎంగా శ్రీనిత, ఉపాధ్యాయులుగా గౌతమ్, రమ్య, హాసిని, రామ్ చరణ్,



వరుణ్, తేజ, రిత్విక్, లక్ష్మణ్, అభిలాష్, శ్రీక్షిత్, శ్రీమాన్, అనురూప్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, చంద్రకాంత్, మంగ,రవళి పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చేర్యాల, ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక):చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం ఐదుగురు సభ్యులకు 73 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అనంతల మల్లేశం, టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ లు మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో పేద ప్రజలకు అన్ని పథకాలు అందుతున్నాయని, అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గర్నపల్లి చంద్రం, ఆరేపల్లి లక్ష్మయ్య, పెంబర్ల రాజశేఖర్, పోరెడ్డి నవీన్



కుమార్, మేడ బోయిన కుమార్, కొక్కొండ రవికుమార్, పోలోజు రాజబాబు, కొక్కొండ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం 13,08,802 రు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 14 శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రములో శుక్రవారము ఉదయం 10-00 గంలకు హుండీ లెక్కింపు కార్యక్రమము దేవాదాయశాఖ నుండి పర్యవేక్షణ నిమిత్తం కె.భాస్కర్, సహాయ కమీషనర్, మరియు దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్ కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ ల సమక్షములో హుండీ లెంక్కింపు జరిగింది. తేదీ 22.11.2024 నుండి 13.02.2025 వరకు ప్రధాన దేవాలయ హుండీలు 12,72,342రులు, అన్నదానము 36,460రు మొత్తం కలిపి 13,08,802రులు



వచ్చినవనీ ఇట్టి హుండీలో శ్రీ సాయి సేవా సంఘం వారు 60 మంది మరియు దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు లెక్కించారు.బహిరంగ వేలము దేవాలయము నందు మధ్యాహ్నం 2గంలకు కొబ్బరిచిప్పలు సేకరించుకొను హక్కు బహిరంగ వేలములు దేవాదాయ శాఖ అధికారి, అనువంశిక ధర్మకర్తలు మరియు కార్యనిర్వహణాధికారి వారి సమక్షములో నిర్వహించనైనది. వేలం నిర్వహించగా ఇద్దరు డిపాజిట్లు చెల్లించి వేలములో పాల్గొన్నారు. తదుపరి ఇట్టి బహిరంగ వేలము నందు పోటా పోటీగా పాడి శ్రీ బి. అంజిరెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి, తంగెండ గ్రామం వారు ఒక సంవత్సర కాలపరిమితికి రూ.2,45,000 లకు దక్కించుకున్నారు.

# ఉపాధ్యాయులకు ఒకరోజు వేతనం కట్

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి14:- నగరంలోనివినాయకనగర్ ప్రాథమికోన్నత పాఠశాలలోవిధులు నిర్వహిస్తున్న నలుగురుఉపాధ్యాయులకు ఒకరోజు వేతనం కట్చేస్తు డీఈవో అశోక్ శుక్రవారం ఉత్తర్వులుజారీచేశారు. పాఠశాలకు సమయానికిరాకపోవడంతో ముందుగా షోకాజ్నోటీసులు అందజేశారు. అనంతరంఉపాధ్యాయులు సంజాయిషీ ఇవ్వగా..ఒకరోజు వేతనాన్ని వెనక్కి తీసుకోవాలనిఆదేశాలు జారీచేశారు. అలాగేఇందల్వాయి మండలం తిర్మన్పల్లిప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ డిసెంబర్లోమూడు రోజులపాటు ఎటువంటిసమాచారం లేకుండా విధులకుగైర్హాజరయ్యారు. దీంతో కాంప్లెక్స్ హెచ్ఎంఫిర్యాదు మేరకు




విచారణ జరిపి, మూడురోజుల వేతనాన్ని వెనక్కి తీసుకోవాలనిడీఈవోఉత్తర్వులు ఇచ్చారు.

# లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి పలువురికి ఆహ్వానం

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక):లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ కు, మెదక్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డికి, మెదక్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డికి ఆహ్వాన పత్రికలను కే వెంకటాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దయాకర్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ బోనాల కొండాపూర్ శివారులో వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ నాయకులకు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఆదివారం రోజు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం జరుగునని, సోమవారం ఎడ్లబండ్లు తిరుగుతాయని అన్నారు. ప్రతి సంవత్సరము మాఘ మాసం నెలలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బైండ్ల వారి



ఆట పాటలతో డప్పు చప్పులతో భారీ ఎత్తున ఊరేగింపు తీయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ సిద్ధరాములు, కల్వకుంట పిఎసిఎస్ డైరెక్టర్ మహిపాల్, వార్డ్ మెంబర్ అక్కల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు జ్యోతిష్య శాస్త్రమే ఆధారం.

## -జ్యోతిష్య విద్వాన్ బ్రహ్మశ్రీ విరివింటి ఫణి శశాంక్ శర్మ.

కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 14.కోరుట్ల కు చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ శ్యామ్ సుందర్ శర్మ సిద్ధాంతి చే గణించబడిన విశ్వా వసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం సాయంత్రం స్థానిక వెంకటేశ్వర దేవాలయంలో జరిగింది .ఫణి శశాంక శర్మ, జ్యోతిర్విద్యా రత్నాకర. అనే బిరుదుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఫణి శశాంక శర్మ, మాట్లాడుతూ జ్యోతి శాస్త్ర మూలాలు తెలియకుండా జ్యోతిష్యం చెప్పడం దోషమని తెలిపారు. పంచాంగ గణితం చేయడం అనేక అంశాలతో కూడుకున్నదని నిరంతర సాధన అవసరమని ఆయన తెలిపారు .అలానే శృంగేరి జగద్గురువుల ఆశీస్సులు పొందిన శ్యామసుందర సిద్ధాంతి పంచాంగం ఈ ప్రాంతంలో ప్రాచుర్యంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన శృంగేరి శారదాపీఠం ఉభయ రాష్ట్రాల సంచాలకులు బ్రహ్మశ్రీ పసర్లపాటి బంగారయ్య శర్మ, మాట్లాడుతూ జ్యోతిష్యం



మూఢనమ్మకం కాదని ఆధ్యాత్మికతకు అభ్యున్నతికి పరమార్థ సాధనకు జ్యోతిష్య శాస్త్రమే మూలం అని అన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా పరిషత్ ఆధ్వర్యంలో శ్యాంసుందర్ సిద్ధాంతి నీ ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీభట్ల దత్తాత్రేయ శర్మ, బ్రాహ్మణ సేవా పరిషత్ అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్య, ప్రధాన కార్యదర్శి కలకుంట్ల నితిన్ ,ఆర్థిక కార్యదర్శి స్వరాజ్, రామకృష్ణ శాస్త్రి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం...





## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 14రక్త దానం మరొకరికి ప్రాణ దానం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన రక్త దాన శిబిరానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎంతోమంది ఆర్గాన్స్ ఇచ్చుటకు సంబంధించిన సరైన అవగాహన లేకపోవడంపై చాలామంది మరణించడం జరిగింది.ఈ మధ్యకాలం చాలా మందిలో అవగాహన వచ్చి రక్తదానం చేయడానికి ఎంతోమంది ముందుకొస్తున్నారు.ఈ సందర్భంగా రక్త దానం చేసే వారి ఎన్ని సార్లు రక్త దానం చేశారని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్యులు డిసిహెచ్ఎస్ రాజారం,చిన్న నాయక్ ఒక మంచి చొరవతో వైద్యులు బిజిగా ఉన్నపటికీ రక్తదానం చేస్తున్నారని,ఈరోజు ప్రత్యేకంగా డాక్టర్లు డాక్టర్ల కుటుంబాలు,ఫారా మెడికల్ సిబ్బంది,వైద్యులు,వైద్య సిబ్బంది రక్త దానం చేయడం మంచి కార్యక్రమని అన్నారు.డి సి హెచ్ ఎస్ రాజారామ్ ఇది ఒక మంచి అవకాశంగా తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్యం,రూపు రేఖలు మార్చేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని,దానికి అనుగుణంగా జిల్లా కలెక్టర్ గా నా సహాయ సహకారాలు అందిస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రక్తదానం చేసినటువంటి ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలుపుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరగాలని కోరారు.ఆస్పత్రిలో బ్లడ్ షార్ట్ ఏజ్ ఉన్నందున త్వరలో పెద్ద ఎత్తున ఒక మెగా క్యాంప్ రక్తదానం శిబిరం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి సి హెచ్ సి రాజారం,చిన్న నాయక్ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ టీముకు క్యాష్ రివార్డు





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-14 బాన్సువాడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంసాగర్ వద్ద 91 కిలోల గంజాయిని పట్టుకున్నందుకు నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ టీముకు క్యాష్ రివార్డుతో పాటు ప్రశంసా పత్రాలు డైరెక్టర్ కమలహాన్ రెడ్డి అందజేశారు.శుక్రవారం హైదరాబాద్ లోని డైరెక్టరేట్ కార్యాలయంలో నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ స్వప్న తోపాటు టీముకు రూ.30వేల క్యాష్ రివార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ ఖురేషీ, నిజామాబాద్ డీసీ సోమిరెడ్డి, ఎన్ ఫోర్స్ మెంట్ టీము పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించడమే నిజమైన దేశభక్తి.

కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 14. జగిత్యాల కోరుట్ల మండలంలోని సీపీఐ ప్రాంగంలో "భారత రాజ్యాంగం - నేటి సమస్యలు" అంశంపై ప్రెస్ మీట్ జరిగింది. ఇందులో జమాతే ఇస్లామీ ఇంద్ జిల్లా ప్రెసిడెంట్ ఇలియాస్ అహ్మద్ ఖాన్, మహ్మద్ మసుద్ అలీ, గోపం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ కోరుట్ల నాయకులు కొండబత్తిని శ్రీహరి, పిట్టల నారాయణ ముదిరాజ్, "నేటి ఉదయం" ఎడిటర్ బలిజ రాజారెడ్డి, జర్నలిస్ట్ మామిడి రాజు, గన్నారపు శంకర్, సత్యనారాయణ, అడ్వకేట్ ప్రేమసాగర్, ముంబై నాయకులు సూలం బాబురావు, నిమ్మ ముత్యాలరావు, మూలనివాసి మాలజీ, చేన్న విశ్వనాథం, పెద్ద దేవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ వర్తమానంలో దేశ ప్రజల రాజ్యాంగ హక్కులు అధికారాలు అరించబడుతున్నాయని, ప్రశ్నించే గొంతుకలు అణచివేయ బడుతున్నాయి. మరోవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పౌరుల రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణీయ మతోన్మాదం దేశ పౌరుల్ని విడదీసి హత్యకాండలు



సాగుతున్నాయి. అయితే నేడు ప్రజల పక్షాన నిటారుగా నిలబడి రాజ్యాంగాన్ని కాపాడడమే నిజమైన దేశభక్తి యని వక్తలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆరంభంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, సమసమాజం పోరాట యోధులు భగత్ సింగ్ లకు జైజైలు తెలుపుతూ ప్రెస్ మీట్ ప్రారంభించారు. చివర్లో భారత రాజ్యాంగం వర్ధిల్లాలి, రాజ్యాంగం అజేయం అంటూ నినాదాలు చేశారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 14,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం లోని కుకునూరుపల్లి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. విద్యార్థులు డిఈఓ, ఎంఈఓ, ఆర్జెడిలుగా వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# నగరంలో అర్ధరాత్రి బైక్ చోరీ

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:- 14నగరంలో అర్ధరాత్రి ఓ ఇంటి ముందు పార్క్ చేసిన బైకును దుండగుడు అపహరించాడు. ఈ ఘటన మూడో టౌన్ పరిధిలోని చోటు చేసుకుంది. నాందేవ్ వాడలో నివాసం ఉంటున్న రాజు గురువారం ఇంటి ముందు బైకు నిలిపాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ దొంగ వచ్చి బైకును ఎత్తుకెళ్లాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి.




# కుంభమేళాకు వెళ్లి వస్తూ రైలులో మహిళ మృతి

నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి14:- కుంభమేళాకు వెళ్లి వస్తూ రైలులో మహిళ మృతి చెందినట్లు నిజామాబాద్ రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. జైపూర్-హైదరాబాద్ ఎక్స్ ప్రెస్ రైళ్లోని ఎస్5 కోచ్లో తోటి భక్తులతో ప్రయాణిస్తున్న అనిత (59) అనారోగ్యంతో మృతి చెందిందన్నారు. మృతురాలిది కర్ణాటకలోని బీదర్ జిల్లా మిర్జాపూర్ గ్రామమని ఎస్సై వివరించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికమార్చురీకి తరలించామని చెప్పారు.



# మద్యం తాగేవాళ్లలో తెలంగాణ వారే టాప్



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-14 సౌత్ ఇండియాలో తెలంగాణలోనే అత్యధిక మంది మద్యం సేవిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ విషయాన్ని రాజ్యసభలో మంత్రి అనుప్రియ పటేల్ వెల్లడించారు.అదే సమయంలో దేశంలో, తెలుగు రాష్ట్రాల్లో మద్యం తాగేవారి సంఖ్య తగ్గిందని తెలిపారు. 2015-16 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-4 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ లో 34.9%, తెలంగాణలో 53.8% మంది పురుషులు మద్యం సేవించేవారని వివరించారు. 2019-21 నాటికి ఇది ఆంధ్ర ప్రదేశ్ లో 31.2%, తెలంగాణలో 50శాతానికి పడిపోయిందని పేర్కొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ఆయుధ పరిజ్ఞానం అవసరం

**- సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ**

**- జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్**

నంగునూరు, ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక): పోలీసుల విధి నిర్వహణలో, శాంతి భద్రతల రక్షణ కోసం సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆయుధ పరిజ్ఞానం అవసరమని సిద్ధిపేట పోలీసు కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అన్నారు. శిక్షణలో భాగంగా సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫైరింగ్ ప్రాక్టీస్ రేంజ్ లో పోలీస్ అధికారులకు 9 ఎం ఎం పిస్టల్, ఇతర ఆయుధాలతో శుక్రవారం ఫైరింగ్ చేశారు. జిల్లాలోని పోలీస్ సిబ్బంది ఎస్ఎల్ఆర్ ఇన్సాస్ వెపన్స్ తో ఫైరింగ్ ప్రాక్టీసు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఫైరింగ్ చేస్తున్న అధికారులు, ఇతర పోలీసు సిబ్బంది ఫైరింగ్ విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ బి.అనురాధ యం.పీ 5 రైఫిల్, గ్లాక్ పిస్టల్ తో ఫైర్ చేశారు. అనంతరం పోలీసు కమిషనర్ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ పోలీసు సిబ్బందికి వ్యూహాత్మక నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడమే కాక.. వారు వ్యూహాత్మకంగా ఆలోచించడం నేర్పిస్తారని అని తెలిపారు. దీనివల్ల పోలీసులు ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించే వీలు కలుగుతుందన్నారు. సమీపం నుంచి ప్రత్యర్థిని ఎదుర్కోవడం, ముష్కరులను నిరాయుధులను చేయడం, వ్యూహంగా మారి తలపడడం, నైపుణ్య అభివృద్ధి తదితర అంశాలపై పోలీసులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ అధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడం తో పాటు అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణలో నేర్పించిన మెళకువలను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని సూచించారు. ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని అభినందించారు. వారి త్వరలో రివార్డుతో పాటు అవార్డు ఇస్తామన్నారు. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇనస్పెక్టర్లు విష్ణు ప్రసాద్, ధరణి కుమార్, రాజేష్, కార్తీక్ రిజర్వ్



సబ్ ఇన్స్పెక్టర్లు రంజిత్, బాలకృష్ణ, సాయి చరణ్, నిరంజన్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో అధికారులకు సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు సూచనలు చేశారు. ఫైరింగ్ ప్రాక్టీస్లో పాల్గొన్న ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, సతీష్, పురుషోత్తం రెడ్డి, సుమన్ కుమార్, రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి జలాలకు పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ గ్రామ సమీపంలో తొమ్మిదవ ప్యాకేజీ కెనాల్ ద్వారా వస్తున్న గోదావరి జలాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం పూజలు చేశారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ తొమ్మిదవ ప్యాకేజీ కెనాల్ ద్వారా మలకపేట రిజర్వాయర్ నుండి గత మూడు రోజులుగా నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు బాకుర్ పల్లె తండా వరకు చేరుకున్న ఈ నీటిని రైతులు వ్యవసాయ పొలాలకు వినియోగించుకొని పంటలు ఎండిపోకుండా కాపాడుకుంటున్నారని అన్నారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లు చేసిన ప్రయత్నం ఫలించి సుమారు 500 ఎకరాలలో వరి పంటను కాపాడడం జరుగుతుందన్నారు సాగునీటిపారుదల ఈ ఈ. కిషోర్ తో మాట్లాడగా ఈరోజు నీటిని నిలిపివేయడం జరిగిందని దేవుని గుట్ట తండ దగ్గర జెసిపి పనులకు ఆటంకం అవడం మూలంగా నీటిని నిలిపివేశామని ఆ పనిని నీటిపారుదల శాఖ ఏఈ వెంకట్ రెడ్డి చేయిస్తున్నారనిచెప్పడం జరిగిందన్నారు ఇదే రోజు సాయంత్రం మలకపేట రిజర్వాయర్ దగ్గర షట్టర్ లేపి నీటిని విడుదల చేస్తామని అన్నారని తెలిపారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సాగునీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి మధ్య మానేరు నుండి 0.5 టిఎంసిల నీటిని మల్కపేట రిజర్వాయర్ కు పంపింగ్ చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి అని అన్నారు సంవత్సర కాలంలో 9వ ప్యాకేజీ కాలువ ద్వారా ఎగువమనేరుకు నీరంధించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు ఇప్పటికే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి రైతులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు శ్రీరామ్ సాగర్ నుండి మధ్య మానేరు ద్వారా మలకపేట రిజర్వాయర్ కు నీటిని తరలించడం జరుగుతుందని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ షేక్ గౌస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ డైరెక్టర్లు మిండేటి శ్రీనివాస్ నారాయణ రెడ్డి లక్ష్మారెడ్డి తిరుపతిరెడ్డి కృష్ణారెడ్డి రవీందర్ సూడిద రాజేందర్ నాయకులు మేడిపల్లి దేవానంద్ ముక్క శంకర్ చెన్ని బాబు మల్లారెడ్డి బండారి బాల్ రెడ్డి గంగయ్య రోడ్డ రామచంద్రం. వెంకటేష్ శ్రీకాంత్ రెడ్డి బాలు యాదవ్ రమేష్ ఎల్లా గౌడ్ హైమద్ సోనవేని రాజయ్య







సురేష్ వెంకటరెడ్డి నవీన్ నాయక్ అనవేని రవి తదితరులు పాల్గొన్నారు

# ఇద్దరు మహిళలు అరెస్ట్



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం ఊట్పల్లి గ్రామంలో గజెల్లి లక్ష్మి అనే వృద్ధిరాలు మెడల నుంచి బంగారు ఆభరణాలు లాక్కెళ్ళిన కేసులో ఇద్దరు మహిళలను అరెస్టు చేసినట్లు కోరుట్ల సీఐ సురేష్ బాబు గురువారం తెలిపారు జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన మౌనిక, రాయికల్ లో నివాసం ఉంటున్న రాజేశ్వరి ఈ దొంగతనానికి పాల్పడినట్లు కెమెరాల ద్వారా పోలీసులు గుర్తించారు ఈ మేరకు వారిని అరెస్టు చేశారు

# బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి14:-బోధన్: మండలంలోనికల్దుర్కి గ్రామంలో జరుగుతున్న బాల్యవివాహాన్ని అధికారులు శుక్రవారం అడ్డుకున్నారు. మహారాష్ట్రకు చెందిన బాలికకు కల్దుర్కి గ్రామానికి చెందిన అబ్బాయితో వివాహం చేస్తుండగా అధికారులు అడ్డుకున్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ గోపీ లక్ష్మి, బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బాలికను నిజామాబాద్ లో సీడబ్ల్యూసీ కేంద్రానికి తరలించారు.

# దామోదర సంజీవయ్య 104 వ జయంతి..

**-తొలి దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య**

**-ప్రమోషన్లలో రిజర్వేషన్లకు అధ్యుడు సమతావాది సంజీవయ్య**

**-బహుజనుల పక్షపాతి సంజీవయ్య**


**-మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఫిబ్రవరి 14: వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సమతా వాది మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి దామోదరం సంజీవయ్య 104 జయంతి ప్రోగ్రామును మహనీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ దళిత వర్గాల ఆశాజ్యోతి సమతా వాది సంజీవయ్య 20వ శతాబ్ది తెలుగు ప్రజల మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య నిరాడంబరుడు స్నేహశీలి దేశభక్తుడు బహుజనుల పక్షపాతి ప్రజల కోసం జీవితాంతం పోరాడిన నిజాయితీకి మారుపేరునిలిచిన గొప్ప జాతీయ నాయకుడిగా మన్ననలు పొందారు. జాషువా కావ్యకంఠ ప్రస్ఫుటంగా దామోదరం సంజీవయ్య జీవన చిత్రాన్ని అందంగా ఆవిష్కరించబడిన ది 38 సంవత్సరాల వయసులోనే ముఖ్యమంత్రిగా దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి గా దేశంలోని చిన్న వయసు ముఖ్యమంత్రిగా మనలను అందుకున్నాడు బహుముఖ ప్రజ్ఞాశాలి రాజాజీ మంత్రివర్గంలో మంత్రిగాను, నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా ను 1960వ సంవత్సరంలో దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రి గా రెండేళ్ల స్వల్ప కాలం మాత్రమే పని చేశారు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ఉత్తరాంధ్ర ప్రజల కోసం శ్రీకాకుళం వంశధార ప్రాజెక్టును శ్రీకాకుళం జిల్లాలో వంశధార సువర్ణముఖి పరిశ్రమలకు నీటి వసతిని సమకూర్చింది రాజకీయ నాయకుడు సంజీవయ్యరాయలసీమ ప్రాంతంలో అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాడు సంజీవయ్య సాగర్ ప్రసిద్ధికెక్కింది ఈ ప్రాజెక్టు ద్వారా కోడుమూరు పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు తాగునీరు సాగునీటి వసతి కల్పించబడింది గుంటూరు జిల్లా పులిచింతల ప్రాజెక్టు కూడా సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో శంకుస్థాపన చేశారు ఆయన హయాంలోనే 6 లక్షల ఎకరాలకు బంజరు భూమిని పేదలకు పంచారు సంజీవ నిస్వార్ధ ప్రజా సేవకుడు ప్రజా సేవకుడు వృద్ధాప్య జీవన భృతిని కార్మికులకు బోనస్ ఇచ్చే పద్ధతిని అవినీతి అవినీతి నిరోధక శాఖ ఏర్పాటు సంజీవయ్య ప్రభుత్వ కార్యాలయాలు తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు ఉత్తర్వులు జారీ చేశారు చట్టాలనుసరళతరం చేయడానికి తెలుగులో తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయడానికి లా కమిషన్ ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ హైదరాబాద్ వేర్వేరు కార్పొరేషన్ లో ఉన్న వాటిని ఏకం చేసి గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి ఇలా ఏర్పాటు చేశాడు హైదరాబాద్ లోనాంపల్లి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశాడు కమలా నెహ్రూ మహిళా కళాశాలను హైదరాబాద్లో ఏర్పాటు చేశాడు దేశంలో తొలి మహిళా పాలిటెక్నిక్ కళాశాల చర్మ కారుల సంక్షేమం పారిశ్రామిక అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వంటి ఆయన దృష్టికి దర్శనాలు సామాజిక జీవన స్థితిగతులను బట్టి వారిని బిసి జాబితాలో చేర్పించిన సంజీవయ్య అదేవిధంగా బలిజ కాపు ఆర్థిక స్థితిగతులను బట్టి వారిని కూడా మెరుగైన స్థితిలో పడ్డాడు. ఎస్సీ ఎస్టీ బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు సౌకర్యములు అమలు పరిచింది దామోదర సంజీవయ్య



మదరాసు రాష్ట్రంలో మంత్రిగానూ ఆంధ్ర రాష్ట్రంలో మంత్రిగానూ ఆంధ్రప్రదేశ్లో మంత్రిగానూ ముఖ్యమంత్రిగానే కేంద్రంలో నెహ్రూ ఇందిరాగాంధీ మంత్రివర్గంలో కేంద్ర మంత్రి గాను అదేవిధంగా ఆలిండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిన మహోన్నత వ్యక్తి దళిత వర్గాల ఆశాజ్యోతి భారత దేశ ప్రజలకు ప్రదాత నీతికి నిజాయితీకి క్రమశిక్షణకు మారుపేరు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన నేటితరానికి స్ఫూర్తి దాత రాజకీయ నాయకులకు దార్శనికుడు దామోదర సంజీవయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవిపండితుడు బూరోజుగిరిరాజాచారి కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్ల దేవన్న నాయుడు పెద్దమందడి మాజీ జెడ్పీటీసీ మెంబర్ కొమ్ము వెంకటస్వామి తెలంగాణ కళాకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు బాలేమియా గంగపుత్ర సంఘం నాయకుడు మద్దిలేటి, వాల్మీకి సంఘం నాయకుడు తిరుపతయ్య, వెంకటేష్, యుటిఎఫ్ నాయకుడు వెంకటేష్, ఎం ఇ ఎఫ్ నాయకుడు రాంబాబు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు రమేష్ చారి మాల మహానాడు నాయకుడు రంగస్వామిమొదలగు వారు పాల్గొన్నారు.

# దేదీప్యమానంగా కొనసాగుతున్న దేవి భాగవత పురాణ ప్రవచనం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 14)శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహా స్వామి ఆశ్రమం 29వ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని రెండవ రోజు షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి వారి సానిధ్యమున శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మహాస్వామి రుద్రాభిషేకం చండీ హవనము మహా మంగళహారతి , తదుపరి సాయంకాలం డాక్టర్ మహంతయ్య స్వామి తెలంగాణ రాష్ట్ర వీరసేవ ఆగమ సలహాదారు వారిచేత శ్రీ దేవి భాగవత పురాణ ప్రవచనం నిర్వహించినట్లు అర్చకులు జంగం మహేష్ స్వామి అన్నారు. డాక్టర్ మహంతయ్య స్వామి దేవి భాగవత పురాణంలో అమ్మవారి యొక్క వైశిష్టాన్ని అమ్మవారి యొక్క తత్వాన్ని ఎంతో అద్భుతంగా వర్ణించి



వివరించి భక్తులకు తెలియజేశారని నిర్వాహకులు అన్నారు. ఈ ప్రవచన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరశైవ సమాజం చౌకీమట్టం అధ్యక్షులు చీల మల్లన్న, కోశాధికారి పూలు మామిడి వీరేశం, మరియు తుమ్మలపల్లి శంకర్ శాంతప్ప సంగమేశ్వర్ సమాజ సభ్యులు మరియు మహిళా మణులు భక్తులు పాల్గొన్నారు ప్రవచన అనంతరం మహా మంగళహారతి మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు.

# డిజిటల్ క్రాఫ్ సర్వే ఎడిఎ సందర్శన

తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి14:మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం లో ఎఇఒ ముజాహిద్ చేపట్టిన డిజిటల్ క్రాఫ్ సర్వేనుఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. రైతుల నుంచి పంటలకు సంబంధించి సేకరించిన పోర్టల్ వివరాలను వెంటవెంటనే ఆన్ లైన్ చేయాలని సూచించారు. కాగా గ్రామంలో సుమారు 2000 ఎకరాల లో డిజిటల్ క్రాఫ్ట్ సర్వే చేయనున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సాంకేతిక అధికారి రాజు,ఎంఎఒ భూఖ్య మహేందర్,ఎఇఒ ముజాహిద్ రైతులు



పాల్గొన్నారు.

# బర్దిపురంలో శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం లో మహా మృత్యుంజయ

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14శుక్రవారం రోజు మధ్యాహ్నం బర్దిపురంలో శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం లో మహా మృత్యుంజయ శత సహస్ర జపయజ్ఞంలో పాల్గొన్న శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు రాజు పటేల్ వెంకటేశం సెట్ జహీరాబాద్ మునిసిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు అవధూత గిరి మహారాజ్ రాజయోగ పీఠాధిపతి రాజయ్య స్వామి పాండయ్య సార్ తదితరులు పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగింది. జైశ్రీరామ్

# అయ్యా తాసిల్దార్.. నీ ప్రతాపం..

# ముసలి వాళ్ళ పైనేనా..?

## వందల కొద్ది కబ్జారాయులను వదిలేసి ముసలోళ్లపై కక్ష సాధింపులా..?



మొదటి పేజీ తరువాయి

**అశ్వరావుపేట ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక):** రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో ఉద్యోగులు కొందరు అమాయక వృద్ధులపైనే కేసులు పెట్టడం వెనకాడటం లేదు వంద సంవత్సరాల పైబడిన వృద్ధులపై కేసులు పెట్టి తమ ప్రతాపం చూపించుకున్నట్లు విర్రవీగటం ఓ సర్వసాధారణమైంది వందల కొద్ది ఎకరాల భూములను కబ్జా చేసిన వారికి రెవెన్యూ అధికారులు దీవెనలు ఇస్తూ ు ఏళ్ల తరబడి వ్యవసాయుని నమ్ముకొని భూమిని కాపాడుకొని జీవనం కొనసాగిస్తున్న వృద్ధులపై తమ ప్రతాపం చూపించి కేసులు పెట్టి వేధించటం ఆ తాసిల్దార్ కి యమా సరదాకింద మారింది. నడవలేక మంచానికే పరిమితమై ఉండటం పోలీస్ శాఖ కోర్టులో కేసులు ఉన్నాయంటూ సమాచారం ఇవ్వటం అటువంటి ముసలి వాళ్లకు తీరని దుఃఖం కింద మారింది నిజానికి కబ్జా రాయుడు జోలికి వెళితే తమ తోలు తీస్తారని భయంతో చేసేదేమీ లేక అమాయకుల పైనే తమ ప్రతాపాన్ని చూపిస్తూ సరదాలు తీర్చుకుంటున్న ఓ రెవెన్యూ ఉద్యోగి ప్రస్తుతం ఎంత ఆనందిస్తున్నాడంటే చెప్పలేనంతగా ఉందంటూ అంటున్నారు ఆ ప్రజానీకం నిజానికి 2783 ఎకరాల భూములు ప్రభుత్వ భూములు అని పదేపదే చెప్పిన ఆ తాసిల్దారు కంట వందల కొద్ది భూములు కబ్జాలు చేసిన వారు కనిపించలేదా ! వాటిపై రైతుబంధు లక్షల రూపాయలు అనుభవిస్తున్న వారి చిరునామాలు తెలియలేదా ! 500 రూపాయలు ఇస్తే పట్టా పాసు పుస్తకాలు జారీ చేసిన ఘనత లేకపోలేదు పాపం 100 సంవత్సరాలు పైబడిన ముసలి వాళ్ళ పైనే నీ ప్రతాపమా ! ఇటువంటి ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలో చోటుచేసుకుంది.

**1228 సర్వేనెంబర్ అంతా ప్రభుత్వం భూమేనా..!?**

అశ్వరావుపేట పట్టణానికి అతి సమీపంలో ఉన్న అతిపెద్ద సర్వేనెంబర్ 1228 ఇటువంటి సర్వే నెంబర్లు వందల కొద్ది దళితులు 1975 సంవత్సరంలో పొజిషన్ సర్టిఫికెట్లు పొంది అప్పటినుండి నేటికీ అనుభవిస్తూ భూమి ధ్రువీకరణ పత్రాలైన పహాని వన్ బి పొందుతూ జీవన కొనసాగిస్తున్నారు ఇటువంటి సందర్భంలో కొందరు వైద్యం కోసమో లేక ఇతర ఇతర అవసరాల కోసం భూములను విక్రయాలు జరుపుకొని జీవనను కొనసాగిస్తున్నారు

కానీ నిజానికి ప్రభుత్వం కేటాయించిన ఇటువంటి సర్వే నెంబర్ గల భూమి పూర్తిగా ప్రభుత్వ భూమి కానీ ఎస్సైన్మెంట్ పట్టా పొందిన తదుపరి ఆ భూమి ప్రభుత్వం భూమి కాదని న్యాయస్థానం అయినా సుప్రీంకోర్టు సైతం వెల్లడించిన కొందరు అవగాహన లేని తహసిల్దార్లు ఇప్పటికీ అటువంటి భూమి ప్రభుత్వం భూమిని ఎస్సైన్మెంట్ పట్టా ఇచ్చే సందర్భంలో దానిపై నిబంధనలు ఉంటాయని కొత్త కొత్త నిబంధనలను చెబుతూ అమాయకులను మభ్యపెడుతూ తోచిన కాడికి దండుకోవటం ప్రారంభిస్తున్నారు.

**ముసలి వాళ్లపై కేసులు ఎందుకు పెట్టినట్లు ఆ తాసిల్దార్..?**

నిజానికి ప్రభుత్వ భూమిని ఒక్కసారి అసైన్మెంట్ చేసిన తర్వాత అది ప్రభుత్వం మరలా తీసుకునే సందర్భంలో అట్టి యాజమానికి మరల భూమికి బదులు భూమి గానీ లేఖ నష్టపరిహారం గాని చెల్లించిన పిమ్మటే భూమిని స్వాధీనం చేసుకోవాలి కానీ అశ్వరావుపేట పేరాయిగూడెం గ్రామానికి చెందిన దళితులకు 1977 సంవత్సరంలో తమ తండ్రిగారి పేరైన తగరం పేరయ్య పేరుపై అసైన్మెంట్ పట్టా మంజూరు 1228/139. ఐదు ఎకరాల భూమిని మంజూరు చేసి దానిపై జీవనం కొనసాగిస్తూ వస్తున్న సందర్భంలో 2019 సంవత్సరంలో విధులు నిర్వహణలో ఉన్న అశ్వరావుపేట రెవెన్యూ కార్యాలయంలో పనిచేసిన రాఘవరెడ్డి అనే తాసిల్దారు తప్పు దోవ పట్టించి అది ప్రభుత్వం భూమి అని మరలా కొత్త పేరు పెట్టి దానిపై కన్నేసి అట్టి భూమిని స్వాధీనం చేసుకొనుటకు తన అన్ని రకాలుగా ప్రయత్నాలు కొనసాగించి వీలుపడకపోవడంతో 102 సంవత్సరాలు కలిగిన వృద్ధులపై కేసులు నమోదు చేసి తన ప్రతాపాన్ని చాటుకున్నాడు. నిజానికి 1228 సర్వే నెంబర్లు 2783 ఎకరాలు భూముల్లో పూర్తిగా ఆంధ్రావాళ్లు ఉండటం వారికి %ఖ% నుండి %ఓ% వరకు పట్టా పుస్తకాలను మంజూరు చేసిన ఘనత ఆ రాఘవరెడ్డి తాసిల్దారిది.






**వందల కొద్ది కబ్జాలు చేసిన వారిని మందలిస్తే తోలు తీస్తారని భయపడ్డా తాసిల్దార్**

నిజానికి ప్రభుత్వం భూమి అంటే అది అందరికీ హక్కే కానీ ప్రభుత్వ అధికారులు నిద్ర వ్యవస్థలో ఉండటం కబ్జారాయుడు ముడుపులు ఇస్తే తీసుకోవడం వారికి అన్ని రకాలుగా అధికారులు సహకరించడం ఇటువంటివి రోజువారి సర్వసాధారణమైన పనులు కానీ1228సర్వే నెంబర్లు వందల కొద్ది ఆంధ్ర బడా బాబులు కబ్జాలు చేస్తే వారి జోలికిన వెళితే తాసిల్దారు తోలు తీస్తారని భయపడి అది ప్రభుత్వం భూమి అని తెలిసినప్పటికీ వారిని పలకరించే పరిస్థితి లేకపోవడం వారి వద్ద నుండి భూమిని స్వాధీనం పరుచుకునే పరిస్థితి లేకపోవడంతో చేసేదేమీ లేక అమాయక వృద్ధులైన దళితులపై తమ ప్రతాపాన్ని చూపించడం దానిని అతను ఆనందించటం నిజంగా ఒక పైశాచికమే అని చెప్పుకోవాలి.

**100 సంవత్సరాల కలిగిన వారిపై కేసుల అంటూ హేళన..!**

కబ్జారాయిలు ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి అట్టి ప్రదేశాన్ని స్వాధీనం పరుచుకోవాలి దానిపై ప్రభుత్వం నిబంధనలను తెలియజేసే విధంగా ఫ్లెక్సీలు గాని బోర్డులు గాని ఏర్పాటు చేయాలి. కానీ 2018 నుంచి 2019 సంవత్సరంలో పనిచేసిన తాసిల్దార్ రాఘవరెడ్డి ఆంధ్ర బడా బాబులకు అన్ని రకాలుగా సహకారాలు అందిస్తూ వారికి వందల కొద్ది పట్టా పాస్ పుస్తకాలను మంజూరు చేశారని మండల ప్రజలంతా కోడై కోస్తున్నారు. అటువంటి ఘనకార్యాలు చేసిన ఘనులకు తమ పదవీకాలంలో ఏదో ఒక ఘనత సాధించాలన్న తపనతో 100. సంవత్సరాల దాటిన వృద్ధులపై ప్రభుత్వం భూములను కబ్జా చేసావని ఆ భూమి నీది కాదని కేసులు పెట్టి పైశాచిక ఆనందాన్ని తమ కార్యాలయంలో పార్టీలు సైతం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారాలు నిజానికి వృద్ధాప్యంలో ఉన్న వారిపై కేసులు పెట్టడం ఎంతటి దురదృష్టకరమో! ఆ తాసిల్దారు ఇలాంటి వారిపై ఎలా కేసులు పెట్టారో ? తెలియని పరిస్థితిలో ఉందంటూ దళిత సంఘాలు సైతం మండిపడుతున్నాయి. నిజానికి 1977 సంవత్సరం నుండి 2019 వరకు జిల్లా కలెక్టర్లు కానీ. ఆర్డీవోలు కానీ. జాయింట్ కలెక్టర్లు కానీ. తాసిల్దార్లు కానీ తెలియని రహస్యం ప్రభుత్వం భూమి అని 2019లో పనిచేసిన రాఘవరెడ్డికి మాత్రమే తెలుసు అనుకుంటా బహుశా! గాని అంతకు ముందు ఉన్నఏఅధికారికి తెలియలేదా ! అని దళిత సంఘాలు సైతం మండిపడుతున్నారు. ఇటువంటి కేసులు బనాయించిన తాసిల్దారు అజ్ఞానానికి ఏ బిరుదులిస్తే సరిపోతుందో ! జిల్లా కలెక్టర్ల సైతం గ్రహించాలని ఇటువంటి అధికారులకు ఉద్యోగాలు ఇస్తే వారి ప్రతాపాలన్ని వృద్ధులు పైన చూపిస్తారే తప్ప కబ్జారాయుళ్ళ వైపు కన్నెత్తి చూసే పరిస్థితి ఉండదని కబ్జారాయుల వైపు వెళితే తమ ఒంటిపై తోలు తీసి ఆరవేస్తారని భయంతో వారి జోలికి వెళ్లే పరిస్థితి ఉండదని అందువల్లనే వృద్ధులను చూసి మరి కేసులు బనాయించే ఘనుడికి ఉత్తమ సేవకుడి అవార్డులను సైతం ఇచ్చే ప్రభుత్వం గౌరవ వేతనాలను పెంచి పోషించాలని అశ్వరావుపేట నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారు.



## శివాజీ యూత్ ఆధ్వర్యంలో బ్లాక్ డే

**జగిత్యాల జిల్లా తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 14:**

జగిత్యాల జిల్లా 47వార్డులో ఆటో స్టాండ్ చౌరస్తా వద్ద శివాజీ యూత్ ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించినరు. 2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథిపురా (అవంతిపురా సమీపంలో) కారుతో ఆత్మాహుతి బాంబు దాడి జరిగింది. ఈ దాడి కారణం గా 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్)ప సైనికులు మరణించారు.

అందుకు గాను ఈ రోజుని భారత దేశ బ్లాక్ డే గా పిలుస్తారు మాతృభూమి సేవలో వీర మరణం పొందిన మన ధీర సైనికుల ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకుంటు 47 పట్టణవాసులు మరియు సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ చౌక్ వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి కొండ నాగేంద్రమరియు 4748 వార్డ్ ఇంచార్జ్ జిల్లా రవి కొండ వేణుగోపాల్ శివాజీ యూత్ సభ్యులు మరియు వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది

## డిచ్పల్లిలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న నేరస్థుల అరెస్ట్



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14:** శుక్రవారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల నుండి హైదరాబాద్ కి అక్రమంగా గంజాయిని తిసుకువెళ్తున్నారనే పక్క సమాచారముతో డిచ్ పల్లి, ఎస్సై, వారి సిబ్బంధి మెంట్రాజుపల్లి గ్రామ జంక్షన్ దగ్గర, ఎన్ హెచ్-44 రోడ్డు పైన వాహనములు తనికి చేస్తుండగా, సాయంత్రము సమయము టీవీఎస్ స్పోర్ట్స్ బైక్ నెంబర్ టిజి 18 1151పైన గంజాయిని తరలిస్తున్న ఎ1 జాదవ్ వంశీ కృష్ణ , ఎ2 ఆకోజి అభిలాష్ వారిని పట్టుకుని ఎ1 జాదవ్ కృష్ణ దగ్గర 300 గ్రాములు గంజాయి, ఒక రెడ్మీ ఫోన్, ఎ2 అభిలాష్ దగ్గర నుండి 200 గ్రాముల గంజాయిని అలాగే రెడ్మీ 10 మొబైల్ ఫోన్ అలాగే, మరియు ఒక మోటార్ సైకిల్ నెంబర్: టిజి 18 1151 ని స్వాధీనము చేసుకొని, నింధితులు ఏ1, ఏ2 చూపిన ప్రకారము గంజాయిని అమ్మిన వ్యక్తుల పట్టుకొని, గంజాయి అమ్మిన ఏ3 తుకారాం రాతోడ్,ఏతాళ్ల ప్రమోద్ లను పట్టుకుని ఏ3 తుకారాం రాతోడ్ దగ్గర నుండి 200 గ్రాముల గంజాయి, రియల్ మీ ఫోన్ అలాగే ఏ4 తాళ్ల ప్రమోద్ నుండి 200 గ్రాముల గంజాయిని, వివో ఫోన్ ని స్వాధీనము చేసుకొని పంచనామా అనంతరము డిచ్పల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మొత్తం నాలగురు నేరస్తుల నుండి 900 గ్రాముల గంజాయి, 4 సెల్ ఫోన్లు ఒక మోటార్సైకిల్ సీజ్ చేసి వారిని గౌరవ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచటం జరిగింది. ఇట్టి కేసు చేదించడం లో కృషి చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎస్ హెచ్ ఓ డిచ్ పల్లి, వారి సిబ్బంది లను ఉన్నత అధికారులు అభినందించారు. ఇందు మూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా గంజాయి త్రాగడము, అమ్మడము చట్ట రీత్యా నేరము కనుక ఎవరికైనా గంజాయి అమ్మేవారి వివరాలు, గంజాయి త్రాగే వారి వివరాలు తెలిసినచో పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరాని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎల్. రాజా వెంకట రెడ్డి కోరారు.

# రామాయంపేట ఉమ్మడి మండలంలో

# బిఆర్ఎస్ కు భారీ షాక్..!

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరిక



**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14,(తెలంగాణ పత్రిక):** మెదక్ జిల్లా రామాయంపేటలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన, బిఆర్ఎస్ కు చెందిన రామాయంపేట పట్టణ అధ్యక్షులు గజవాడ నాగరాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, కౌన్సిలర్లు దేమే యాదగిరి, చింతల గంగాధర్, అనిల్ తదితర బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సుమారు 1500 మంది కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. అలాగే రాబోయే కాలంలో మెదక్ రామయంపేట అభివృద్ధికి, మెదక్ నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానన్నారు.

ఏ ఒక్కరు నిరుత్సాహ పడవద్దు అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కొత్తవారు పాతవారు అందరూ సమిష్టిగా కృషి చేసి విజయ దుందుభి మోగించాలన్నారు. అలాగే మొదటగా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు రామాయంపేటలోని సిద్దిపేట చౌరస్తా నుండి భారీ ర్యాలీతో స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు.

**గజమాలతో భారీ స్వాగతం..**

రామయంపేట పట్టణానికి చేరుకున్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే





మైనంపల్లి హనుమంతరావుకు స్థానిక మెదక్ చౌరస్తా వద్ద కాంగ్రెస్

నాయకులు కార్యకర్తలు భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో రామయంపేట నిజాంపేట మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

**రామాయంపేట ఉమ్మడి మండలంలో బిఆర్ఎస్ కు భారీషాక్..**

రామాయంపేట ఉమ్మడి మండలంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరడం వల్ల బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలినట్టు అయింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ మనుగడకే ప్రశ్నార్థకంగా మారింది. పార్టీ నుంచి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం వల్ల రామయంపేట, నిజాంపేట మండలాల్లో పెద్ద ఎదురుదెబ్బ తగిలిందని చెప్పవచ్చు.

ఈ పార్టీ చేరికల కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో పాటు మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సుప్రభాతరావు,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెప్పట ముత్యంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, గజవాడ నాగరాజు,సరాపు యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## పోలింగ్ కేంద్రాల జాబితా సిద్ధం చేయాలి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 14:** జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాల జాబితాలను అన్ని ప్రభుత్వ కార్యాలయంలో నోటీసు బోర్డులపై ప్రదర్శించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ శుక్రవారం తన కార్యాలయంలో జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలపై జెడ్పి సీఈవో శోభారాణితో కలిసి ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు.పోలింగ్ కేంద్రాల జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలో 178 ఎంపీటీసీ స్థానాలు,17జడ్పిటిసి స్థానాల కోసం 997 ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయే లేవా అని కూడా పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు.జిల్లాలోని ఎంపీడీవోలు సమావేశంలో పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక):మెదక్, రామాయంపేట మున్సిపాలిటీలు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులతో శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖలకు సంబంధించిన వివిధ దశలలో ఉన్న పనులను వాటి పురోగతిని సమీక్షించి సాధ్యమైనంత త్వరగా వాటిని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్, రామాయంపేట కమిషనర్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అతి నిరుపేద కుటుంబానికి సహాయం అందజేసిన పేరం కిషన్



చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 14.మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బోయిని లచ్చయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించారు.ఈ కుటుంబానికి తనవంతుగా రాగంపేటకు చెందిన పేరం కిషన్ తల్లిదండ్రులు క్రి.శే పేరం గంగమ్మ పేరం-బక్కయ్య మరియు భార్య క్రి.శే పేరం విజయలక్ష్మి గార్ల జ్ఞాపకర్థం పేరం కిషన్ వారి కుమారుడు-కోడలు పేరం సురేందర్ -సౌజన్య లు తాజా మాజీ గ్రామ సర్పంచ్ మామిడి లత -రాజేశం ఆధ్వర్యంలో బోయిని లచ్చయ్య కుటుంబ సభ్యులు భార్య బోయిని శాంతవ్వ, చంద్రవ్వ లు ,కుమారుడు బోయిని సాగర్ లకు రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మామిడి లత రాజేశం మాట్లాడుతూ ఇప్పటివరకు 17 నిరుపేద కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయాన్ని అందించారని కిషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్,సిరవేణి శ్రీనివాస్,నీలి లక్ష్మన్, ముంజల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-14 బోధన్: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం రెంజల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో మన ఊరు %-% మన బడి కింద ఇటీవల నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలకు కొత్త బియ్యం పంపడంతో అన్నం మెత్తగా అవుతోందని ప్రిన్సిపాల్ అర్షియా నజమ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన ఆయన సివిల్ సప్లయ్స్ డీఎంకు ఫోన్ చేసి పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు పాత బియ్యం నిల్వలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహశీల్దార్ శ్రావణ్ కుమార్, స్థానిక అధికారులు ఉన్నారు.

# అలుపెరగని కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ “ధర్మ భిక్షం”



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,ఉద్యమాల ఎర్ర ‘సూర్యుడు’ బొమ్మగాని ధర్మభిక్షం.పీడిత,తాడిత,బడుగు బలహీనవర్గాల ఆరాధ్యుడిగా ఇంటి మనిషై, యావత్ ఆంధ్రరాష్ట్ర ప్రజల నోట ఆయనపేరు తారకమంత్రమై, అఖండ భారతావని గర్వించదగిన ప్రజాప్రతినిధిగా,’ప్రజల మనిషి’గాచరిత్ర పుటల్లో సుస్థిరస్థానాన్ని దక్కించుకున్నారు.కామ్రేడ్ ధర్మభిక్షంగా సుపరిచితుడైన బొమ్మగాని ధర్మ భిక్షం భారత కమ్యూనిస్ట్ పార్టీలో అనుభవజ్ఞుడైన నాయకుడు.భారతదేశం యొక్క 10వ మరియు 11వ లోక్‌సభ సభ్యుడు.మూడుసార్లు అసెంబ్లీకి ఎన్నికైన జన నాయకుడు. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) రాజకీయ పార్టీ నుండి భారత పార్లమెంటు మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నల్గొండ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించాడు.సూర్యాపేట నియోజకవర్గం నుండి హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీకి కూడా ప్రాతినిధ్యం వహించాడు.నిజాం పాలనలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు.ప్రసిద్ధ ట్రేడ్ యూనియన్ వాది మరియు ఆల్ ఇండియా టాడీ టాపర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు. ఇంతటి ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడికి భారత ప్రభుత్వం తామ్రపత్రాన్ని ప్రధానం చేసి సత్కరించింది.ఆయన సోదరుడు వెంకటయ్య కూడా స్వాతంత్ర్య సమరయోధుడు కావడం విశేషం.ధర్మభిక్షం హైదరాబాద్ రాష్ట్రంలోని నల్గొండ జిల్లా సూర్యాపేటలో 1922 ఫిబ్రవరి 15న గోపమ్మ మరియు ముత్తిలింగం దంపతులకు జన్మించాడు.తెలుగు,ఉర్దూ,ఇంగ్లీషు,హిందీ భాషలలో మంచి వక్త.స్వాతంత్ర్య పోరాట కాలంలో మీజాన్, రయ్యత్,గోల్కొండ పత్రికలకు జర్నలిస్టుగా కూడా పనిచేశారు.విద్యార్థి రోజుల్లో అతను హాకీ జట్టు కెప్టెన్ కూడా.

### అనన్య సామాన్యం ధర్మభిక్షం రాజకీయ జీవితం...

ధర్మభిక్షం తన పాఠశాల రోజుల్లోనే కమ్యూనిస్ట్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై 1942లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరాడు.అంతకుముందు విద్యార్థి నాయకుడిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విధించిన నిజాం పట్టాభిషేక రజతోత్సవ వేడుకలను బహిష్కరించిన ధీశాలి.విద్యార్థిగా ఉన్నప్పుడు కూడా అతను సూర్యాపేటలో విద్యార్థుల హాస్టల్‌ను నడిపాడు.ఇది విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడానికి మరియు ఆ రోజుల్లోని సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడటానికి శిక్షణా కేంద్రంగా ఉండేది. మాజీ మంత్రి వి.పురుషోత్తంరెడ్డి సీపీఐ(ఎం) నేత మల్లు వెంకట నర్సింహారెడ్డి, సినీనటుడు ప్రభాకర్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు ఆయన హాస్టల్ ఉంది చదివినవారే.1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ ప్రత్యేకించి తెలంగాణ,త్రిపుర మరియు కేరళలో తమ అధికారాన్ని వదులుకోవడానికి ఇష్టపడని స్థానిక చక్రవర్తుల శ్రేణికి వ్యతిరేకంగా సాయుధ పోరాటాలకు నాయకత్వం వహించింది. అంతకుముందు,అతను కొంతకాలం ఆర్యసమాజ్ కార్యకర్త,అప్పటి పాలకుడు మరియు అతని అనుచరులను బలవంతంగా మతమార్పిడి చేయడాన్ని వ్యతిరేకించాడు. తర్వాత ఆంధ్ర మహాసభలో చేరారు.హైదరాబాద్ నిజాంకు వ్యతిరేకంగా తెలంగాణలో జరిగిన తిరుగుబాటులో పాల్గొన్నందుకు ఐదు సంవత్సరాలకు పైగా జైలు శిక్ష అనుభవించాడు.ఆ సమయంలో అతను చీకటి గదిలో ఒంటరిగా బంధించబడ్డాడు.తరువాత జైల్లో ఖైదీలకు కన్వీనర్‌గా ఉన్నాడు మరియు ఖైదీల హక్కులను కోరుతూ జైళ్లలో సమ్మెలు చేయడంతో ధర్మభిక్షాన్ని అత్యంత ప్రమాదకరమైన రాజకీయ ఖైదీగా పరిగణించేవారు.నిషేధిత విప్లవ సాహిత్యాన్ని ప్రచారం చేయడం మరియు పంపిణీ చేయడం కోసం “అర్జున్ పుస్తక భండార్” అనే ఒక రహస్య లైబ్రరీ కూడా నడిపాడు.

### జనం మెచ్చిన సిసలైన ప్రజానాయకుడు...

ఎన్నికల్లో ఆయన సాధించిన విజయాలు చరిత్రాత్మకం.1952లో హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించారు.1957లో నకిరేకల్ నియోజకవర్గం నుంచి, 1962లో నల్గొండ నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు.ధర్మభిక్షం మూడు వేర్వేరు నియోజకవర్గాల నుంచి వరుసగా హ్యాట్రిక్ విజయాలతో అరుదైన ఘనతను సాధించాడు.అలాగే రెండు రాష్ట్రాల అసెంబ్లీలకు, అంటే హైదరాబాద్ స్టేట్ (1952), ఆంధ్రప్రదేశ్ (1957, 1962) లకు ఎన్నికైన అతి కొద్దిమందిలో ఒకడు.అతను 10వ మరియు 11వ లోక్‌సభలో నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడానికి 1991 మరియు 1996లో రెండుసార్లు భారత పార్లమెంటు సభ్యుడుగా కూడా ఎన్నికయ్యారు.1991లో,దక్షిణ భారతదేశం నుండి సీపీఐకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక ఎంపీగా ఘనత సాధించాడు. 1996లో 480 మంది పోటీదారులను 76,000 కంటే ఎక్కువ ఓట్ల తేడాతో ఓడించి ఎన్నికల్లో గెలుపొందారు.ఈ భారీ సంఖ్యలో పోటీదారులు భిక్షం వ్యతిరేకం కాదు.ఫ్లోరైడ్‌తో బాధపడుతున్న నల్గొండ జిల్లా పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరిపై దేశం దృష్టిని ఆకర్షించడానికి జల సాధన సమితి ఇచ్చిన పిలుపు మేరకు పోటీ చేశారు.సీరియస్ కాని పోటీదారుల సంఖ్యను నివారించడానికి నామినేషన్ డిపాజిట్ మొత్తాన్ని భారీగా పెంచడం ద్వారా ఈ ఎన్నికలు భారతదేశంలో ఎన్నికల వ్యవస్థలో మార్పును తీసుకొచ్చాయి.

### కార్మికులను సంఘటితం చేసిన మార్గదర్శి...

ధర్మ భిక్షం ట్రేడ్ యూనియన్ వాది. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులను సంఘటితం చేశాడు కార్మికులకు మెరుగైన జీవనోపాధి కోసం లక్ష మంది కార్మికులతో చారిత్రక సమ్మెను నిర్వహించాడు.అతను హోటల్ కార్మికులు మొదలు అనేక అసంఘటిత కార్మికుల కోసం కార్మిక సంఘాలను కూడా ఏర్పాటు చేశాడు.అతను టాడీ టాపర్స్ కమ్యూనిటీ యొక్క అభ్యున్నతికి ప్రసిద్ధి చెందాడు.50 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కల్లుగీత కార్మికులకు ప్రధానమైన మరియు మొదటి యూనియన్ అయిన ఆంధ్రప్రదేశ్ గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో అతను టాడీ టాపర్లను నిర్వహించాడు.కల్లు గీత వృత్తిని శాస్త్రీయంగా అప్‌గ్రేడ్ చేయాలని,కల్లుతో చక్కెర,బెల్లం,చాక్లెట్లు,కూల్ డ్రింక్స్ తదితరాలను తయారు చేసి గ్రామీణ పరిశ్రమగా అభివృద్ధి చేయాలని సూచించారు.తాటి చెట్లపై నుండి పడిపోయిన కల్లు కుట్టేవారికి ఎక్స్‌గ్రేషియా సాధించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.కల్లు కుట్టేవారి కోసం సహకార సంఘాల ఏర్పాటుకు ఆయన సహకరించారు.వందేళ్ల సహకార ఉద్యమాన్ని పురస్కరించుకుని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆయన్ను ప్రత్యేకంగా సత్కరించారు.చివరి వరకూ ప్రజల కోసం బ్రతికిన ధర్మభిక్షానికి 2011లో కుడి కాలు ఫ్రాక్చర్ అవడం తరువాత ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ సోకడంతో ఆసుపత్రిలో చేరాడు.అది ఆయన మరణానికి దారితీసింది. ధర్మభిక్షం 2011 మార్చి 26న హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రిలో గుండెపోటుతో మరణించారు.దోపిడీ, వెట్టి చాకిరి దొరల దౌర్జన్యాలు,భూస్వాముల అరాచకాలు వేధింపులు నిర్మూలించబడాలంటే ప్రజల్లో చైతన్య రావాలని ప్రజల పక్షాన పోరాటాలు చేసిన విప్లవ యోధుడు కామ్రేడ్ ధర్మ బిక్షం ఆశయాలను స్మరించుకోవడం ఈ తరానికి ఎంతైనా అవసరం.




వ్యాసకర్త : పోతుగంటి సంపత్ కుమార్ జర్నలిస్ట్,యాదాద్రి భువనగిరి జిల్లా.

# గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు..!

**- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**- ఎన్నికల నియమావలిని అతిక్రమించరాదు**
**- ఎన్నికలు ప్రశాంతం వాతావరణంలో జరిగేలా అందరు సహకరించాలి**
**- గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక):రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని గజ్వేల్



పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా సూచించారు. శుక్రవారం ఆయన గజ్వేల్ మండలం పిడిచేడు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా మాట్లాడుతూ ప్రజల రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీ కోసం సీసీ కెమెరాలు చాలా ముఖ్యమన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు అని ఆయన అన్నారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

**- ఫిబ్రవరి 20న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**
**- సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక (ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల నాడు ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, ఈ నెల 20న నిర్వహించే చలో హైదరాబాద్ పోస్టర్ లను శుక్రవారం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం గూడూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తయిన ఇప్పటి వరకు, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు, రేషన్ కార్డు లేని పేద ప్రజలందరికీ వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు చేస్తామని, పూర్తిస్థాయిలో రుణ మాఫీ చేయడంలో విఫలం అయ్యారని అన్నారు. రైతు భరోసా పథకాన్ని 15 వేల నుండి 12 వేలకు కుదించి, అవి కూడా ఇవ్వడంలో విఫలం అవుతున్నారన్నారు. కల్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం తుంగలో తొక్కారన్నారు. పెన్షన్ లను పెంచే విషయాన్ని



విస్మరించారన్నారు. ఇవేకాక అనేక హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి, వాటి ఊసెత్తడమే మరిచారన్నారు. రోజుకో పార్టీలు మారే దొంగలను పార్టీలో చేర్చుకోవడం మీద ఉన్న శ్రద్ధ, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అనేక అవకతవకలకు పాల్పడుతూ, ఏండ్ల తరబడి ఉన్న వారికి ఇవ్వకుండా, వలస వచ్చిన వారికి ఇండ్లు పంపిణీ చేస్తున్నారని అన్నారు. కొన్నిచోట్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో కొందరు చోటా నాయకులు కమీషన్లు పుచ్చుకునే స్థితికి దిగజారారని అన్నారు. కమీషన్లు పుచ్చుకునే దొంగ నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఒకపక్క రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, పెట్టుబడులు పెరిగిపోయి అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే, కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా సంపదను లూటీ చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. వెంటనే ఇచ్చిన హామీల అమలుకై ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈనెల 20వ తేదీన ఇండ్లు, రేషన్ కార్డులు కావలసిన పేదలందరూ, రైతు రుణమాఫీ కావలసిన రైతులందరూ, రైతు భరోసా పథకం కావలసిన రైతులందరూ, పెన్షన్లు రావలసిన పెన్షన్ దారులందరూ, కల్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం రానటువంటి మహిళలందరూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కొట్టెం అచ్చన్న, గజ్జి లింగన్న, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, తిరుపతమ్మ, పెనక భరత్, కొట్టెం వజ్జయ్య, కొట్టెం సమ్మన్న, అడ్డూరి వెంకన్న, కాడబోయిన నరసయ్య, కొట్టెం లక్ష్మయ్య, గుండెబోయిన మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్నమ్మ సుష్మా స్వరాజ్ జయంతి వేడుకలు



పాలకుర్తి ఫిబ్రవరి14 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించిన తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ జయంతి వేడుకలను ఆ పార్టీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దాదాపు 1400 మంది ప్రాణ త్యాగము చేసి అమరులైతే వారి కుటుంబాలను చూసి చలించిన అప్పటి కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ పార్లమెంటు సమావేశాలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిందని ఈనాటి తెలంగాణ ప్రజల కల నేలవేరించేందుకు వారు పని చేసిన విధానం చాలా గర్వించదగినదని అన్నారు, సుష్మా స్వరాజ్ విదేశాంగ మంత్రిగా పనిచేసినప్పుడు ప్రపంచంలోని అన్ని దేశాలతో భారతదేశానికి ఉన్న మైత్రి గొప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి ,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శిలు వేల్పుల దేవరాజు ,పెనుగొండ సోమేశ్వర్ ,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, మండల ఉపాధ్యక్షులు ఈర్ల రాజు, మండల గిరిజన మోర్చా జిల్లా నాయకులు శంకర్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు బానోత్ రవి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి రాణా ప్రతాప్ చారి , పూజారి మహేష్ ,మండల కార్యదర్శి గనగని రాజు ,హరీష్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:- 14ఆర్మూర్: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిజామాబాద్ అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. శుక్రవారం ఆర్మూర్ పట్టణంలోని సంక్షేమ హాస్టల్లో మధ్యాహ్న భోజనాన్ని మున్సిపల్ కమిషనర్ రాజుతో కలిసి ఆయన తనిఖీ చేశారు. వంటగదిని, వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు.

## మృతుడి కుటుంబానికి చేయూతనిచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



### - మంచిమనసును చాటుకున్న మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య సూచనల మేరకు, కొత్తగూడ మండలంలోని కార్లయి గ్రామానికి చెందిన, కొట్టం కుమార స్వామి ఇటీవల వాహన ప్రమాదం లో మృతి చెందాడు. ఆ కుటుంబానికి అండగా నిలవాలని భావించినా, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్, ఆ బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆపదలో ఆ కుటుంబానికి ఆసరా గా నిలిచిన మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శిర బోయిన కళ్యాణ్, బీసీ సెల్ మండల నాయకుడు భిక్షపతి, కార్లయి మాజీ సర్పంచ్ ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకన్న, ముత్తయ్య, దేశీయనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి..

### - ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి..

హుజురాబాద్ ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక)రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం విస్మరించొద్దని,సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయక తప్పదని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కులకు గడ్డు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముందని,ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యలపై పోరాటాలు చేయడానికి ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో గానీ,దేశంలో గానీ జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత టీ ఆర్ ఎస్,బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, వెంకట్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ స్కీంతో పాటు జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకున్న రైల్వే రాయితీ పాస్ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం తీసేయడం అన్యాయమని, ఈ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫెడరేషన్ పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, కొమ్ము గణేష్ తదితరులు పాల్గొన్నారు



# బిజెపి జిల్లా అధ్యక్షులుగా ఊట్కూరు అశోక్ గౌడ్

### - మొదటిసారిగా రాజపేటకు వరించిన జిల్లా అధ్యక్ష పదవి
### - పార్టీకి కట్టుబడి ఉన్న వ్యక్తికి పట్టం కట్టారన్న బిజెపి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 14 మొట్టమొదటిసారిగా రాజపేట మండలానికి జిల్లా పార్టీ పగ్గాల బాధ్యతలు బిజెపి నుండి దక్కాయి.బిజెపి సంఘటన పర్వ 2024 ఎన్నికల నియమాల ఆధారంగా ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ బిజెపి జిల్లా అధ్యక్షులుగా రాజపేట మండల కేంద్రానికి చెందిన ఊట్కూరు అశోక్ గౌడ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.గతంలో ఏ పార్టీ నుండి జిల్లా పార్టీ బాధ్యతలు రాజపేట మండలానికి దక్కలేదు. దీంతో బిజెపి పార్టీ క్రెడిట్ ను దక్కించుకుంది.పార్టీని నమ్ముకొని సైనికుడిలా పనిచేసే వారికి బిజెపి గుర్తింపు ఇస్తుందని సామాన్యుడైన ఊట్కూరు అశోక్ గౌడ్ నియామకంతో మరోసారి రుజువు చేసినట్లయింది.నిరంతర శ్రమ, సేవ, అంకితభావం లాంటి అర్హతలతో అశోక్ కు అధ్యక్ష పదవి దక్కింది.1994లో ఏబీవీపీ కార్యకర్తగా జైశ్రీరామ్ ఫౌండేషన్ ఏర్పాటు ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా,సేవా కార్యక్రమాలలో ముందుండడం,కరోనా సమయంలో ఎనలేని సేవలందించడం,బిజెపి నాయకుడిగా వార్డు సభ్యులుగా,ప్రజా ప్రతినిధిగా, జిల్లా ఉపాధ్యక్షులుగా,జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఒక్కొక్క మెట్టు పార్టీ పదవులలో అధిరోహిస్తూ అందరికీ తలలో నాలుకలా ఉండే ఉట్కూరు అశోక్ గౌడ్ కు జిల్లా పార్టీ పగ్గాలు వరించాయి.ఈ సందర్భంగా రాజపేటలో సంబరాలు అంబరాన్ని అంటాయి.కార్యకర్తలు నాయకులు అభిమానులు బాణాసంచా కాల్చారు మిఠాయి పంపిణీ చేశారు. ప్రత్యేక వాహనంలో ఊట్కూరు అశోక్ గౌడ్ ను ఊరేగించారు.పలువురు అశోక్ గౌడును పూలమాలలు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించి కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు.పార్టీ పదవికి మరింత వన్నె తెచ్చే విధంగా కార్యకర్తలకు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.పార్టీ కోసం కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉండే ఊట్కూరు అశోక్ గౌడ్ మార్గదర్శకుడని బిజెపి శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు.ఉట్కూర్ అశోక్ గౌడ్ నియామకంతో రాజపేట మండల బిజెపి శ్రేణుల్లో అభిమానుల్లో ఎనలేని ఆనందం చోటుచేసుకుంది.అన్ని పార్టీల నాయకులు సైతం అశోక్ గౌడ్ ను అభినందించారు.



# జామియా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో అరబీ విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు బహుమతులు అందజేత

నార్సింగి ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రం లోని జామియా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో జామియా మస్జిద్ లో షబ్ ఎ బరాత్ ను పురస్కరించుకుని ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మస్జిద్ లో అరబీ విద్యను అభ్యసిస్తున్న బాలలు, బాలికల చేత ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలకు బహుమతులను అందజేశారు. షబ్ ఎ బరాత్ పర్వ దినాన మస్జిద్ ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణంలో పిల్లలను ప్రత్యేక కార్యక్రమం కోసం పిల్లలకు తర్ఫీదు నిచ్చెన మస్జిద్ ఇమామ్ అహ్మద్ రజా గారిని ప్రశంసించారు. పిల్లలు చురుగ్గా పాల్గొనడం పట్ల పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షుడు చాంద్ ఖురేషి, ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, ప్రధాన కార్యదర్శి రబ్బానీ, క్యాషియర్ యూసఫ్, అక్కౌంటెంట్ సలీం షేక్, సాదఖ్, గౌస్, బాఖర్ పాషా, ఫరీద్, జమీర్, ఏజాజ్ గ్రామ మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అధ్యక్ష ప్రమాణ స్వీకారానికి తరలిన యువజన కాంగ్రెస్

### - జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్...

హుజురాబాద్ ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక)యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా జక్కిడి శివ చరణ్ రెడ్డి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండలం పక్షాన ప్రమాణ స్వీకారోత్సవానికి యువకులంతా పెద్ద ఎత్తున గాంధీభవన్ కు తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా భవిష్యత్తులో పార్టీ మరింత పటిష్టం చేయడం కోసం,పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడప గడపకు చేరవేసే విధంగా యువజన కాంగ్రెస్ ముందుంటుందని జమ్మికుంట అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని స్థానిక మోత్కులగూడెం చౌరస్తా నుండి యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు రవి, అజయ్, వెంకటేష్, యువజన నాయకులు జావిద్, శివ, సతీష్, సల్మాన్, రాకేష్, అస్రఫ్, సురేష్, పవన్, రాజు, రవి, రాజేష్, ఆదర్శ్, ఆనంద్ తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక ముఖ్యకార్యకర్తల భారతీయ జనతా పార్టీ సమావేశం

ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 మండలంలోనిఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతి రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మండల ఇన్చార్జిలు శరత్ రెడ్డి పరశురాములు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - అదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ బిజెపి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ సి.అంజి రెడ్డి మరియు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య గెల్పించటానికి చేపట్టవలసిన కార్యక్రమాలను గురించి వివరించి, కార్యకర్తలతో పట్టభద్రుల అభ్యర్థి అంజి రెడ్డి మరియు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య గారికిమొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించేలా కార్యాచరణ రూపుదిద్దుకోవాలని , కార్యకర్తలకు దిశా నిర్దేశం నాయకులు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మద్దుల బుగ్గారెడ్డి కోనేటి సాయిలు నంది నరేష్ బంధారపు లక్ష్మారెడ్డి కృష్ణ హరి ప్రదీప్ రెడ్డి కిరణ్ నాయ క్ రవి నాయక్ బొమ్మాడి స్వామి వంగల రాజు మేడిశెట్టి లక్ష్మణ్ శ్రీశైలం ప్రకాష్ ప్రశాంత్ బాలయ్య రేపాక రామచంద్ర రెడ్డి శ్రీకాంత్ రెడ్డి చందుపట్ల రామ్ రెడ్డి సత్యం రెడ్డి ఎలేందర్ మహేష్ బాబు బాలా గౌడ్ దయాకర్ కిషన్ రెడ్డి శ్రీనివాస్ రవి వేణు రెడ్డి మల్లయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# రాష్ట్ర యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా తూంకుంట ఆకాంక్ష రెడ్డి...


**- శాలువాతో సన్మానించిన దుబ్బాక అసెంబ్లీయువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్.**

దుబ్బాక ప్రతినిధి, ఫ్రిబ్రవరి14(తెలంగాణ పత్రిక):రాష్ట్ర యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా తూముకుంట ఆకాంక్ష రెడ్డి శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపా ధ్యక్షులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ గాంధీ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఆకాంక్షరెడ్డి బాధ్యతలు స్వీకరించడం పట్ల శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు.గాంధీ భవన్ లో దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, సిందం శశికాంత్ సిద్దిపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్, అనిల్ గౌడ్ ప్రధాన కార్యదర్శి, రాయపోల్ మండల్ ప్రెసిడెంట్



దయాకర్ ముదిరాజ్ ప్రమాణ స్వీకారాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిషత్ ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# కుల గణన మరియు ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్లో పాల్గొన్న నారాయణ్ రావు పటేల్...





నిర్మల్ జిల్లా బైంసా లోకేశ్వరం ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిసి కుల గణన మరియు ఎస్సీ వర్గీకరణలపై గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల అధ్యక్షతన గాంధీభవన్లో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్లో ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ పాల్గొని నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేశారు. తదనంతరం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు వివిధ శాఖల మంత్రులతో నియోజకవర్గ సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏఐసిసి ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ధనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు,నియోజకవర్గ ఇన్చార్జీలతో కలిసి నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను తెలియజేశారు.

# మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డిని కలిసిన బిజెపి నాయకులు

మఠంపల్లి, ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలానికి చెందిన బి జె పి నాయకులు హుజుర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, బి జె పి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతం కోసం ఐక్యంగా కృషిచేయాలనీ సూచించిన ట్లు పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పతల్ల పుల్లయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షులు దుండిగల్ల ఎల్లయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సంపతి ఆదినారాయణ యాదవ్, మాజీ ఎంపిటిసి గుండెపంగు కొండలు, హస్సేన్, గుండెబోయిన నాగరాజు, అంజి, జోష్, కోటి, సుధాకర్ తదితరులు ఉన్నారు.



# ఆదర్శప్రాయుడు దామోదరం సంజీవయ్య

**-మాజీ దళిత ముఖ్యమంత్రి చిత్రపటానికి ఘన నివాళులు**

**- మాడుగుల శ్రీనివాస్,డాక్టర్ జాడి రాజు**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 14:షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయ చరిత్రలో 39 సంవత్సరాల అతి చిన్న వయసులోనే దళిత ముఖ్యమంత్రిగా సేవలందించి హైదరాబాదు చుట్టుపక్కల కులమత బేధాలు లేకుండా పేద ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు సాగు భూములు ఆరు లక్షల ఎకరాల భూమీ పంపిణీ చేసిన ఘనుడు మహోన్నత వ్యక్తిత్వం గల దామోదర సంజీవయ్య నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం 1960 నుంచి 1962 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగి తర్వాత కాలంలో నెహ్రూ క్యాబినెట్లో కేంద్ర మంత్రిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా పని చేసిన మొట్టమొదటి దళిత నాయకుడు దామోదర సంజీవయ్య అన్నారు.సొంత గుడు కూడా నిర్మించుకొలేని సంజీవయ్య నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ప్రతి ఒక్కరూ



ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ జాడీ రాజు అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులు మంగళగిరి కాంతయ్య రాష్ట్ర నాయకురాలు పెరుమల్ల ధనమ్మ వనపట్ల శోభ మాజీ సర్పంచ్ దైద బిక్షం సీనియర్ జర్నలిస్ట్ జంగా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి హాజరైన మందమర్రి యూత్ కాంగ్రెస్ నాయకులు

మందమర్రి టౌన్ ఫిబ్రవరి14 (తెలంగాణ పత్రిక)యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా మందమర్రి యూత్ కాంగ్రెస్ మరియు చెన్నూరు నియోజకవర్గం యూత్ నాయకులు హైదరాబాదులో గల కాంగ్రెస్ పార్టీ గాంధీభవన్ కి వెళ్లడం జరిగింది. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం అనంతరం మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్, చెన్నూరు నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జలంపల్లి సృజన్,యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీ బియ్యపు రవి కిరణ్ మరియు యూత్ నాయకులు ఎండి తౌసిఫ్,ఒజ్జ గణేష్,రాజేష్,సూరజ్,శశి,మహేష్,సురేందర్,అజయ్ కలిసి శాలువాతో సన్మానించి పూల బొకె ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# లింగమంతుల స్వామి జాతరకు మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 14 లింగమంతుల స్వామి జాతరకు మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ఆహ్వానం అందజేశారు హుజూర్ నగర్ మండలం అమరావరం లింగమంతుల స్వామి దేవాలయ కమిటీ సభ్యులు శుక్రవారం హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే , బీజేపీ నాయకులు శానంపూడి సైదిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఈ నెల 16,17,18 తేదీలలో అమరవరం గ్రామంలో జరిగే లింగమంతుల స్వామి గంగమ్మ జాతరకు ఆహ్వానించడం జరిగింది. ఆహ్వానం అందించిన వారిలో బీజేపీ మండల అధ్యక్షులు నారపరెడ్డి , నిర్వహణ కమిటీ, యాదవ సంఘ చైర్మన్ మద్దుల కృష్ణ యాదవ్, వైస్ చైర్మన్ పిన్నెబోయిన రమేష్ యాదవ్, కోశాధికారి కలకుంట్ల నాగరాజు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

భీమారం ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక): మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13న నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొని గెలుపొందారు.ఈ మేరకు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పాఠశాలకు చెందిన విద్యార్థులు కె.వైష్ణవి (షాట్ పుట్)జి.కార్తీక్ (షాట్ పుట్)జే. రాఖీ (జావీలిన్ త్రో) ఎస్.రాకేష్ (లాంగ్ జంపు)సిహెచ్ చరణతేజ లు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు మరియు డైరెక్టర్ మారయ్య పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు అభినందించారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 14 రాజాపేట మండలం కుర్రారం ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.పూర్తిగా పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులు గా అధికారులుగా,ప్రజా ప్రతినిధులు గా బాధ్యతలు స్వీకరించి స్వయంగా పాఠశాలను పరిపాలించుకున్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి. కోటి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా చక్కటి పాత్రను పోషించారని అభినందించారు. దీని వలన పిల్లల యొక్క ఆత్మస్థైర్యాన్ని మేనేజ్మెంట్ స్కిల్ ను పెంపొందిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో పదవులు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గా పాండవుల శృతి,విద్యాశాఖ మంత్రిగా గడ్డం రేవతి, ఎమ్మెల్యేగా వల్లూరి వైష్ణవి, కలెక్టర్ గా ఎర్రగుంట అంజలి, ఆర్జేడిగా కల్పకూరి అభినయ్ డిఈఓ గా రాగుల సౌమ్య, ఎమ్ఈఓ గా సోలిపురం ప్రసన్న, మరికొందరు ఉపాధ్యాయులుగా నాన్ టీచింగ్ స్టాఫ్ గా చక్కగా వ్యవహరించారు.పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు న్యాయ నిర్ణయాలుగా వ్యవహరించారు.కుర్రారం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సందడి ఆహ్లాద వాతావరణం నెలకొంది.

# శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:- 14నగరంలోని వినాయక నగర్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ వీరేశం తెలిపారు. ఇందులో భాగంగా గాయత్రి నగర్, ఆకుల పాపయ్య కాలనీ, చింత చెట్టు మైసమ్మ, కాశీనగర్, సిద్ధి వినాయక రోడ్, ఆర్యవైశ్య సంఘం, సాయి కృపానగర్, న్యాల్కల్ రోడ్డు ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.




# మినీ మేడారం జాతర అన్ని ఏర్పాట్లతో సందడిగా జరుగుతున్నది...

**- జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

ఏటూరునాగారం(మేడారం) ఫిబ్రవరి14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:జిల్లాలోని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల గ్రామాల్లో జరుగుతున్న మినీ మేడారం జాతరను జిల్లా అధికారుల సమన్వయంతో విజయవంతం చేశామని, రానున్న మేడారం మహా జాతరకు ఇదే తరహాలో ఏర్పాట్లు చేసి భక్తులకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ఎస్.ఎస్. తాడువాయి మండలం మేడారం గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దర్శించుకోగా ఆలయ పూజార్లు గిరిజన సంప్రదాయ పద్ధతిలో కలెక్టర్ ఆహ్వానం పలికి గద్దెల ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మినీ మేడారం జాతర ను పురస్కరించుకొని ఇప్పటివరకు ఐదు లక్షల మందికి పైగా భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని, మినీ మేడారం జరిగే ప్రదేశాలలో మూడు లక్షలకు పైగా మంది భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని తెలిపారు. మినీ మేడారం జాతర సందర్భంగా వచ్చే భక్తులతో పాటు ప్రతి శనివారం, ఆదివారం రోజులలో భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, రానున్న ఆదివారాన్ని దృష్టిలో ఉంచుకొని అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా ఏర్పాటు చేస్తున్నామని



వివరించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు, సాయంకాలం 6:00 నుండి రాత్రి 9:00 వరకు అధిక సంఖ్యలో భక్తులు అమ్మ వాళ్ళనిదర్శించుకుంటున్నారని వివరించారు. మినీ మేడారం జరిగే గ్రామాలలో సైతం భక్తులకు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ సమావేశంలో మేడారం ఈవో రాజేందర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.డి. రఫీక్, డిడబ్లూఓ శిరీష, ఐటి డి ఏ ఎస్ ఓ రాజ్ కుమార్, తహసీల్దార్లు జగదీశ్వర్, రవీందర్, సృజన్ కుమార్, పాల్గొన్నారు.

## సాక్షి విలేఖరి ని పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షులు శానుర్ బాబా.



గుండాల, తెలంగాణ పత్రిక: మండల సీనియర్ పాత్రికేయులు అట్ల మల్లారెడ్డి తండ్రి అట్ల సత్తిరెడ్డి ఇటీవల మృతిచెందగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానుర్ బాబా శుక్రవారం మండలంలోని మాసాన్ పల్లి గ్రామంలో సత్తిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లారెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు సూరారపు నరేష్, కోశాధికారి చిలుకూరి మురళీమోహన్, పొన్నగాని యాదగిరి, పగడాల అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు నీ పరామర్శించిన ఐఎంఏ డాక్టర్ల బృందం....



హుజురాబాద్ ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక):నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్ సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ మాతృమూర్తి అయిత రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్, డాక్టర్ కే సురంజన్, జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన రాధాకృష్ణ మాతృమూర్తి ఇటీవల మృతి చెందాయి విషయం తెలుసుకున్న ఐఎంఏ డాక్టర్ల బృందం వారి స్వగ్రామానికి వెళ్లి రాధాకృష్ణ మాతృమూర్తి చిత్రపటానికి ఘన నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆమె మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని భగవంతుడా కుటుంబానికి అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిత వేణుగోపాల్ విలాసాగర్ గ్రామం మాజీ ఉపసర్పంచ్ అశోక్ కుమార్ గౌడ్, గణేష్ తదితరులు ఉన్నారు.

## స్థంభంపల్లిలో ఎడ్ల బండిల పోటీలు



వెల్గటూర్ ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక ) వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి గ్రామంలో "శ్రీ వేంకటేశ్వర స్వామి" బ్రహ్మోత్సవాలు వారం రోజుల పాటు ఘనంగా జరిగాయి. శుక్రవారం నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు చూపరులను అలరింపజేశాయి. ఇక్కడ నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలో గొల్లపల్లి మండలంలోని షకల్ల గ్రామానికి చెందిన వెల్గటూర్ రమేష్, జగదేవ్ పేట గ్రామానికి చెందిన మెట్పల్లి అజయ్ లకు సంబంధించిన ఎడ్ల బండ్లు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలువగా, షేక్ ఇమ్రాన్ , పత్తిపాక పెంటయ్య కు సంబంధించిన ఎడ్ల బండ్లు తృతీయ స్థానంలో నిలిచాయి. కాగా ప్రథమ బహుమతిగా పావుతులం "బంగారం " ను గొల్లపల్లి మండలంలోని శకల్ల గ్రామానికి చెందిన జంగిలి లక్ష్మణ్ అందజేయగా, ద్వితీయ బహుమతిగా ఎనిమిది తులాల వెండిని జగిత్యాలకు చెందిన జిజిఎం పవన్, తృతీయ బహుమతి గా నాలుగు వెండిని స్థంభంపల్లి గ్రామానికి చెందిన పాదం అన్విక్ పటేల్ లు విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతల రాజయ్య, కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అలి కోల్ తండా ప్రజల సంక్షేమమే నా లక్ష్యం

### ...మాజీ సర్పంచ్ కేతావత్ రాజు

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 14,తెలంగాణ పత్రిక.. అల్లికోల్ తండా అభివృద్దే నా ధ్యేయం తండలో ఉన్న ప్రజలందరి సంక్షేమమే నా లక్ష్యం అని అలికొలతండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు అలికొల్ తండ మాజీ సర్పంచ్ కెతవత్ రాజు అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం అలికొల్ తండ గ్రామం నుండి మదనపల్లి వరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు కోట్ల 60 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా అల్లికోల్ తండా మాజీ సర్పంచ్ రేణుక రాజు మాట్లాడుతూ తాండ అభివృద్ధి చేయాలని నా స్థాయశక్తుల ప్రయత్నిస్తూ ఉంటానని తండావాసులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడమే నా కృషి అన్నారు. గ్రామ అభివృద్ధి చేయడమే నా యొక్క లక్ష్యం అని అన్నారు. రోడ్డు నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి, ఉన్నత అధికారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జూకల్ ఎంపిటిసి బుక్కు ప్రవీణ్, ఉపసర్పంచ్ కేమన్య, రాంబాబు,పరమేష్,గణేష్ జె హెమ్లు జే పాండు ,మాజీ సర్పంచ్ జె.ఊమ్లా మాజీ ఎంపీటీసీ హరి , వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు ఆధార్ కార్డును కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 14:– శుక్రవారం సాయంత్రం హైదరాబాదు ప్రాంతీయ ఆధార్ కార్యాలయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఆధార్ కేంద్రాలలో సులువుగా ఆధార్ నమోదు, పేరు, చిరునామ తదితర వివరాలు మార్పులు, చేర్పులు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురి లో గల ప్రధాన తపాలా కార్యాలయంలో పూర్తిస్థాయి ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని నూతన ఆధార్ కార్డు, ఆధార్ లో మార్పు చేర్పులు చేసుకోవచ్చునని తెలిపారు. ఆధార్ సేవలలో సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇప్పటికే జిల్లాలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులలో ఆధార్ సేవా కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రుల్లో శిశువులు జన్మించిన వెంటనే వారి తల్లిదండ్రుల నుంచి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకొని శిశువులకు తగు ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు కలిగి ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆధార్ కార్డులలో మార్పులు చేర్పులకు సంబంధించి సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. త్వరలోనే ప్రత్యేక శిబిరాలను ఏర్పాటుచేసి, ఆధార్ కార్డులలో తప్పుగా ముద్రించబడిన వివరాలను సరిచేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని పాఠశాలలను విద్యార్థుల యొక్క ఆధార్ కార్డులలో తప్పులు ఉన్నట్లుగా గుర్తిస్తే వాటిని సరి చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డిఈఓ పి. రామారావు, పోస్ట్ మాస్టర్ వెంకటరావు, డిటిడివో అంబాజీ, సిడిపివో నాగలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక (ఫిబ్రవరి 14)యాదాద్రి భువనగిరి జిల్లా డీ.ఎం%డ% హెచ్.ఓ డా.మనోహర్ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం,యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహిళా ఆరోగ్య కార్యకర్తలకు సమీకృత అధిక ప్రమాదకర సమస్యలను గుర్తించుట, నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని ఆర్మన్ స్వచ్ఛంద సంస్థచే ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతు రావు మాట్లాడుతూ..గర్భిణీకి వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించి ప్రత్యేక వైద్య నిపుణులతో పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ఆరోగ్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రతి గర్భిణిని కలిసి పోషక ఆహారం, రెగ్యులర్ చెకప్స్,వ్యాయామాలు గురించి అవగాహనా కల్పించాలన్నారు. ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.మనోహర్ మాట్లాడుతూ..అధిక ప్రమాద గర్భ దారలణును మొదటి నుండి చివరి వరకు సమగ్ర మార్గదర్శకాలు లేక పోవడం అధిక ప్రమాదాల పరిస్థితి,నిర్వహణలలో అరోగ్య కార్యకర్తలకు పాత్ర తెలియకపోవడం ఫలితంగా చాలా మంది మహిళలు నవజాత శిశువులు,పిల్లలకు అదిక మరణాలు మరియు అనారోగ్యలకు దారి తీస్తుంది ప్రసవానంతర అరోగ్య సంరక్ష అవసరంఉంది అని ఈ సంరక్షన ప్రదాతలకు నైపుణ్యం లోటును తగ్గించడానికి మెరుగు పరచడానికి ఈ ట్రైనినింగ్ మంచి అవకాశం అని, దీని ద్వార అరోగ్య కార్యకర్తలకు ఆత్మ విశ్వాసం, ధైర్యం పెరుగుతుందని బావిస్తునంఅని, ఇంటిగ్రేటెడ్ హైరిస్క్ ప్రేగ్నన్సీ ట్రాకింగ్ అండ్ మేనేజేమేంట్ ప్రోగ్రాం వేగవంతమైన పురోగతిని సాధించాలని సూచించారు.డా. యశోద, మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారిని ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం, జిల్లాలో గర్భిణులకు మెరుగైన సేవలు,సురక్షిత ప్రసవాలు, మాతృ మరణాలు లేకుండా చేయడం,హై రిస్క్ గర్భధారణ, గుండె సంబంధిత వ్యాధులు, శ్వాస సమస్యలు,క్షయ వ్యాధి, పిల్లల పుట్టుక,సంబంధిత సమస్యలు, జ్వరం వంటి అంశాలపై తెలియజేశారు.కార్యక్రమంలో డిప్యూటీ డీఎం%డ% హెచ్ఎ డాక్టర్.శిల్పిని, హెల్త్ ఎడ్యుకేటర్లు, జిల్లాలోని మహిళా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

చంద్రుగొండ మండలం ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామ శివారు ప్రాంతాల్లో ఉన్న సమ్మక్క సారక్క రెండవ రోజు బోనాల పండుగ మినీ మేడారం జాతర లో చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించుకొని తీర్థ ప్రసాదాలు తీసుకొని ,అమ్మవారిని సకల జనులు సంతోషకరంగా ఉండాలని మండల నాయకులు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గం సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ భక్ష్ ని మండల నాయకుల సమక్షంలో సమ్మక్క సారక్క దేవాలయ కమిటీ సన్మానించడం జరిగినది. ఫజల్ భక్ష్ ముస్లిం యువకుడై ఉండి కూడా అమ్మవారి జాతరకు ఖర్చు గాను ముప్పై వేల రూపాయలు అందించారు. గతంలో కూడా వినాయక చవితి, శ్రీరాముని కళ్యాణానికి కూడా తన సొంత ఖర్చులతో బెండాలపాడు గ్రామంలో చేసేవాడని సమ్మక్క సారక్క కమిటీ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చంద్రుగొండ మండల అధ్యక్షులు దారం



గోవిందరెడ్డి ,జిల్లా నాయకులు మాళోత్ భోజ్య నాయక్, తుమ్మలపల్లి సురేష్, సారేపల్లి శేఖర్, దిశా కమిటీ చైర్మన్ బొర్రా సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కారం చిట్టిబాబు, ఉపాధ్యక్షులు రాజేష్, ఓర్సు రామకృష్ణ, శివ, ఈసం రాములు, మల్లం కృష్ణయ్య, కారం సైదులు, చాపలమడుగు లక్ష్మణ్, బుంగ శీను, అన్వర్ హుస్సేన్, కడియాల పుల్లయ్య, చాపలమడుగు మనోహర్, వెంకటేశ్వర్లు మరియు గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో దాసారం గ్రామంలో ఉచితకుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి :–ఫిబ్రవరి 14లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో దాసారం గ్రామంలో క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు ఈ శిక్షణ కేంద్రాన్ని గురించి అధ్యక్షులు జిలకర రామస్వామి క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దాసారం గ్రామంలో పేద మహిళలకు ఉపాధి కల్పన కోసం లయన్స్ క్లబ్ ఇట్టి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడం హర్షినియమని తెలియజేశారు ఇది గ్రామీణ ప్రాంతాలలో మహిళలు మంచి నైపుణ్యాన్ని పొంది న వారికి ఉపాధి కల్పన ఏర్పడుతుందని తెలియజేశారు ఈ శిక్షణా కేంద్రానికి క్లబ్ మాజీ జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి ఒక మిషన్ను కేంద్రానికి ఉచితంగా అందించడం జరిగింది. మరియు ఈ శిక్షణా కేంద్రం మూడు నెలల పాటు జరుగుతుందని తెలియజేశారు ఈ శిక్షణను దాసారం గ్రామానికి చెందిన మహిళలందరూ ఉపయోగించుకోవాల్సిందిగా క్లబ్ తరఫున కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గుండ్రెడ్డి సైదిరెడ్డి పురుషోత్తం రెడ్డి చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి ఉప్పాల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు ఈ శిక్షణా కేంద్రానికి ఉచితంగా ఒక మిషన్ ను ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి అందించినందుకు క్లబ్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారుట్రైనర్ రహణా సుల్తానా శిక్షణ పొందు వారు కల్పన ప్రవలిక రమ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# రెక్కల రామక్క గుడి దగ్గర వాటర్ ట్యాంక్ పెట్టించిన దాతలు.కొమరం సుమతి. మోహన్

(తెలంగాణ పత్రిక):ఫిబ్రవరి. 14: ఆళ్లపల్లి మండలం:మండలపరిధిలోని పెద్దూరు గ్రామంలో ఈనెల 18 వ తారీకు నుండి జరగబోయే రెక్కల రామక్క మహా జాతరకు వచ్చే భక్తులకు తాగునీరు అందించాలని ముందుకు వచ్చి (30000) వేల రూపాయలతో మినీ వాటర్ ట్యాంక్ కట్టించిన దాతలు కొమరం సుమతి,మోహన్,ని కొమరం వారి వంశీయులు అభినందించారు కొన్ని ఏళ్ల సంవత్సరాల నుండి జరుగుతున్న రెక్కల రామక్క మహా జాతర భద్రాద్రి జిల్లాలోనే అతి పెద్దదిగా రూపు దిద్దుకుంటుందని కొమరం వారి వంశీయులు తెలియజేశారు రెక్కల రామక్క వన దేవతలకు భక్తులు ముక్కలు చెల్లించుకుని మూడు రోజులు జరగబోయే జాతరకు అక్కడే ఉండి కొమరం వంశీయులు పెద్ద పండుగ చేసుకుంటారని కొమరం రవి కొమరం బన్నీ మాట్లాడుతూ తెలిపా తెలిపారు పెద్దూరులో జరగబోయే రెక్కల రామక్క మహా జాతరకి అన్ని జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ఏ సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలియజేశారు వాటర్ ట్యాంక్ పనులు దగ్గర ఉండి పూర్తి చేస్తున్నామని తెలిపారు.

## వంద పడకల ఆసుపత్రి పనులను పరిశీలించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో ఫరూక్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ (అలీ సాబ్ గూడా) లో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రిని షాద్‌నగర్ గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించారు.అసుపత్రిలో నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.ప్రత్యేకంగా డయాలసిస్ సెంటర్ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. డాక్టర్లు, సిబ్బందితో సమావేశమై రాబోయే 4–5 నెలల్లో ఆసుపత్రిని పూర్తిగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు.మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి,బాలరాజ్ గౌడ్,లింగారెడ్డిగూడ అశోక్, రమేష్ గౌడ్, సురేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, శ్రీధర్ గౌడ్,ఫకీర్ భాష, లక్ష్మీకాంత్ రెడ్డి, మంగలి మల్లేష్, షాబాద్ శంకరయ్యరాయికల్ శ్రీనివాస్, ముబారక్, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, శేఖర్, కిట్టు తదితరులు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి త్వరితగతిన పూర్తవ్వాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హితవు పలికారు.

## ఘనంగా విశ్వేశ్వర స్వామి చిన్న రథోత్సవం



హుజురాబాద్ ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం 86వ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం జమ్మికుంట పురవీధుల మీదుగా స్వామివారి చిన్న రథోత్సవం కోలాటాలు తపస్వి డాన్స్ అకాడమీ శ్వేతా, హుజురాబాద్ మరియు భవాని భజన మండలి కోలాటాలు మరియు కూచిపూడి భరతనాట్యలతో భక్తులను మంత్ర ముగ్దలను చేసింది భక్తి పాటల తో చిన్న పిల్లలు వేష దారణాల తో పట్టణ పురవీధుల మీదుగా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వారి చిన్న రథోత్సవాన్ని ఘనం గా నిర్వహించారుఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు మండల లేముల వేణుగోపాల శర్మ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## పలు శుభ కార్యక్రమంలో పాల్గొన్న. టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రేగా కాంతారావు.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు పినపాక మాజీ ఎమ్మెల్యే మాజీ విప్ పలు శుభ కార్యక్రమాలు పాల్గొనడం జరిగింది, మాజీ మున్సిపల్ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు, చంద్రుగొండ మండలం బి ఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు , విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు అనుదీప్ , పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## న్యాయమూర్తి పై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ.

హుజురాబాద్ ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక)హైదరాబాద్‌లో మహిళా న్యాయమూర్తిపై ఓ నేరస్థుడు బహిరంగ కోర్టులో దాడి చేయడాన్ని హుజురాబాద్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. అందుకు నిరసనగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం విధులను బహిష్కరించారుగురువారం కేసు విచారణ జరుపుతున్న ఎల్ బి నగర్ సెషన్స్ జడ్జిపై నిందితుడు చేసిన దాడిని న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. కరడుగట్టిన నేరస్తుల కేసులు నిత్యం విచారించే జ్యుడీషియల్ అధికారు ల భద్రత కోసం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడికి గురైన మహిళా న్యాయమూర్తి ఇటీవలే హత్యాయత్నం కేసులో ఆ నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. అదే వ్యక్తి యొక్క ఇతర క్రిమినల్ కేసును విచారిస్తున్నప్పుడు, ముద్దాయి ఆకస్మాత్తుగా బహిరంగ కోర్టులో ఆ మహిళా జడ్జిపై దాడి చేసి, అతనిని శిక్షించినందుకు తీవ్ర పరిణామాలు ఉంటాయని న్యాయమూర్తిని మరియు ఆమె కుటుంబ సభ్యులను బెదిరించడం చాలా అమానుషమని వారు పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, న్యాయవాదులు ముక్కెర రాజు, మంచికట్ల శ్రీనివాస్, భానుకిరణ్, గోపు సమ్మిరెడ్డి,ఆకుల శ్రీనివాస్, కేశబోయిన అశోక్, పిట్టల రాజేశ్, రాజు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.




## చేర్యాల పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మృతి బాధాకరం



చేర్యాల, ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక):చేర్యాల పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న కరోల్ల భాస్కర్ హఠాన్ మరణం చెందడం బాధాకరమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నరసయ్య, పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, మున్సిపల్ తొలి చైర్మన్ అంకుగారి స్వరూపరాణి శ్రీధర్ రెడ్డి, తొలి వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి, తొలి కౌన్సిలర్స్ పచ్చి మడ్ల సతీష్ గౌడ్, జుబేదా ఇక్బాల్ , యాట కనకమ్మ, యాదగిరి, టౌన్ కార్యదర్శి బురగోని తిరుపతిగౌడ్, సీనియర్ నాయకులు శివగారి అంజయ్య, పూర్మ వెంకట్ రెడ్డి, మంచాల కొండయ్య, పచ్చి మడ్ల సిద్ధిరాములుగౌడ్, ఎర్రోల్ల రామచంద్రం, బిరెడ్డి ఇన్నారెడ్డి, కూరపాటి మధు తదితరులు మాట్లాడుతూ ఆయన మరణం పార్టీకి తీరనిలోటు అని అన్నారు.

# కింగ్ కోఠీ టూ ఆర్మూర్‌విస్తరించిన 'బైక్స్' స్కామ్



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-14 యదేచ్ఛగా బైక్స్ మాఫియా ఆగడాలు కొత్త బైకుల చోరీ డ్రామా, క్లైయిమ్ చేసుకుం టున్న బీమా తరువాత పత్రాలు లేకుండా సగం ధరలకే బైకుల అమ్మకాలు అమాయకులను నిలువునా ముంచుతున్న మాఫియా వెలుగు చూసిన బోగస్ ఏజెన్సీల బండారం వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు, రంగంలోకి దిగిన పోలీసులు కేటుగాళ్ల కోసం వేట, ఆర్మూర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున బైకుల సీజ్ ఈ భారీ కుంభకోణం వెనుక బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి హస్తం ఎమ్మెల్యే ముఖ్య అనుచరులే బైక్ స్కామ్ పాత్రధారులు కేసుల మాఫీకి ఎమ్మెల్యే యత్నాలు వేగవంతంగా సాగని దర్యాప్తు, పోలీసుల తీరుపై జిల్లా ఎస్పీ ఆగ్రహం న్యాయం చేయాలని బాధితుల డిమాండ్ కింగ్ కోఠీ టూ ఆర్మూర్ వరకువిస్తరించిన బైక్స్ స్కామ్ వెలుగు చూసింది. భారీ కుంభకోణంగా పోలీసులు భావిస్తున్న ఈ బైక్స్ స్కామ్ ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మెడకు చుట్టుకుంటోంది. యధేచ్ఛగా సాగుతున్న ఈ బైక్స్ మాఫియా ఆగడాలకు సంబంధించి వివరాలలోకి వెళ్ళితే... కొందరు అక్రమార్కులు హైదారాబాద్ లోని కింగ్ కోఠీలో వివిధ సంస్థలకు సంబంధించిన కొత్త బైకులను విక్రయించే ఏజెన్సీలను ఏర్పాటు చేసుకున్నారు. ఆ ఏజెన్సీలు పేరుమోసిన కంపెనీల నుంచి కొత్త బైకులను కొంటా రు. అనంతరం వాటిని నిబంధనల ప్రకారం వినియోగదారులకు విక్రయించకుండా ఆ బైకులు చోరీకి గురయ్యాయని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేస్తారు. ఆ బోగస్ ఏజెన్సీల మాటలు నమ్మి పోలీసులు కేసులు నమోదు చేస్తారు. ఆ కేసులకు సంబంధించిన ఎఫ్ ఐ ఆర్ ఆధారంగా బోగస్ సంస్థలు ఎన్ని బైకులు చోరీకి గురైనట్టు చిత్రీకరిస్తారో అన్ని బైకులకు బీమా సొమ్ము క్లైయిమ్ చేస్తారు. అనంతరం ఆ బైకులు ఎలాంటి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా గ్రామీణ ప్రాంతాలకు చెందిన అమాయకులకు విక్రయిస్తూ మరోమారు సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా బయటకు వచ్చిన సమాచారం ప్రకారం కొన్ని ముఠాలు ఈ దందాను వ్యవస్థీకృతంగా నడిపిస్తూ కొన్ని బైకులను సగం ధరలకే అమ్ముకోవడం, మరి కొన్ని బైకులను విడి భాగాలుగా అమ్ముకోవడం చేస్తున్నారు. ఈ బైకులను ఇతర రాష్ట్రాలు లేదా ఇతర జిల్లాల్లోని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరకు వాటిని విక్రయించడమే పనిగా పెట్టుకున్నారు. అమాయకులను నిలువునా ముంచుతున్న మాఫియా ఆగడాలు ఆర్మూర్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా సాగుతున్నాయి. గుట్టుచ ప్పుడు కాకుండా సాగుతున్న ఈ బోగస్ ఏజెన్సీల బండారం వెలుగుచూడటంతో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కేటుగాళ్ల కోసం వేట మొదలు పెట్టారు. ఒక్క ఆర్మూర్ నియోజకవర్గంలోనే పెద్ద ఎత్తున విక్రయించిన దొంగ బైకులను పోలీసులు సీజ్ చేశారు. అంకాపూర్ లో 5 మిర్దాపల్లిలో 10, డొంకేశ్వర్ లో 2, మైలారంలో15 దొంగ బైకులను పోలీసులు సీజ్ చేయడం ఆర్మూర్ నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది. ఇదిలా ఉండగా ఈ భారీ కుంభకోణం వెనుక ఆర్మూర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి కుడిభుజంగా



చెప్పుకునే పలువురు అనుచరులతో పాటు ఆయన బావమరిది సంతోష్ రెడ్డి ఈ బైక్ స్కామ్ పాత్రధారులని పోలీసులు భావిస్తున్నారు. ఇటీవల భూకబ్జాలు, మొరం దందా, అంకాపూర్ సొసైటీకి చెందిన గోదాం కొనుగోలుపై వివాదం, ఎర్రచందనం స్మగ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపా లకు సంబంధించి పెద్ద ఎత్తున వచ్చిన ఆరోపణలతోనే ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తాజాగా ఈ బైకు స్కామ్ సూత్రధారిగా ప్రజల దృష్టిలో మరింత చులకనయ్యారు. కాగా బైకుల కుంభకోణానికి సంబంధించిన కేసుల మాఫీకి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ప్ర యత్నాలు చేస్తున్నారు. దీంతో ఈ స్కామ్ దర్యాప్తు వేగవంతంగా సాగడం లేదన్న విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై జిల్లా ఎస్పీ ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. ఇకనైనా పోలీస్ శాఖ ఈ బైకుల కుంభకోణంపై సమగ్ర విచారణ చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన బాధితులు కోరుతున్నారు.

## మణికొండ మున్సిపల్ లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 14,తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో శుక్రవారం నాడు రూ.5.50 కోట్ల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభోత్సవాలు చేశారు. నిక్నామ్పూర్, పుప్పాల గోడలలో బస్తీ దౌఖానాలను ప్రారంభోత్సవం చేశారు.వార్డ్ నెంబర్ 8, 18, 4, రూ.2.31 లక్షలతో కాళోజి పార్క్‌కు శంకుస్థాపన చేశారు కె పి ఆర్ పార్క్,అబ్దుల్ కలాం పార్కులో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేశారు.రూ 95 లక్షలతో వార్డు నెంబర్ 18 పుప్పాలగూడలో నిర్మించిన సీవరేజ్ లైను సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. రూ 30 లక్షలతో వార్డు నెంబర్ 11 నెమలినగర్ లో నిర్మించనున్న బస్తీ దవఖానాన్ని ప్రారంభించారు. రూ.1.95 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని వర్గాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. పార్టీలకతీతంగా ప్రజా అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం తనకు తెలుసని ఆయన అన్నారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు స్థానికులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 14:- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జిల్లాలో 10వ తేదీ నుంచి చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణంలోని కలెక్టరేట్ చౌరస్తా రహదారి విభాగిని మధ్యలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలను నాటారు. విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షపై అవగాహన కలిగి ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కలెక్టర్ అన్నారు. సమాజంలో మెరుగైన పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం ఆవశ్యకతను విద్యార్థులు కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, పరిశుభ్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పట్టణాన్ని స్వచ్ఛ నిర్మల్ గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఈఓ పి. రామారావు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డిఈ హరి భువన్, అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా అమ్మాయిని మాకు తిరిగి అప్పజెప్పండి

### మా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఆడ బిడ్డల మానప్రాణాలు కాపాడండి.

### ఎస్పీ కి వినతి పత్రం అందించిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు కస్తూరిబా పాఠశాలలో ఈనెల 1వ తారీకు మిస్ అయిన అమ్మాయి సుమారు 14 రోజులైనప్పటికీ ఇంతవరకు అమ్మాయి ఆచూకీ తెలవదని మిస్ అయిన అమ్మాయి ఎక్కడ ఉందో కూడా తెలియని పరిస్థితిని ఉందని దయచేసి మా అమ్మాయిని ట్రాప్ చేసి తీసుకువెళ్లిన అందరిపై కఠినమైన కేసులు నమోదు చేయాలని తల్లితండ్రుల అనుమతి లేకుండా బయటికి పంపించిన కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పై కూడా కిడ్నాప్ కేసు ఫోక్సో కేసు నమోదు చేయాలని మైనర్ బాలికలని మాయ మాటలు చెప్పి ప్రొవిజన్ కొనిస్తామని బయటకు తీసుకువెళ్లి నయవంచన చేసే ముఠా ఆట కట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంగ్ అండ్ డైనమిక్ పోలీస్ ఆఫీసర్ ఎస్పీ రోహిత్ రాజు ని కోట శివశంకర్ కలిసి ఆ కుటుంబానికి న్యాయం చేసి అమ్మాయి పోయిన బాధలు వర్ణనాతీతం అని ఆ తల్లితండ్రుల 14 రోజుల ఆవేదనకి ముగింపు పలకాలని త్వరగా ఒక స్పెషల్ టీం ని ఏర్పాటుచేసి రెండు రాష్ట్రాలలో ఇటు ఆంధ్ర తెలంగాణలో రెండు రాష్ట్రాలలో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి ఆ అమ్మాయిని తల్లిదండ్రులకు అప్పజెప్పేలా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్లో గురుకుల



పాఠశాలలో కళాశాలలో కస్తూరిబా పాఠశాలలో పకడ్బందీ చర్యలు తీసుకునేలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా ప్రత్యేకమైన అధికారాలు ఉపయోగించి మైనర్ బాలికలపై జరుగుతున్న అన్యాయాలపై అక్రమాలపై కిడ్నాపింగ్లపై మాయ మాటలు చెప్పి ప్రేమ పేరుతో నయవంచన చేసే పోకిరి వెధవల ఆట కట్టాలని మహిళల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని మహిళల పట్ల జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ని కోరడం జరిగింది.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుని ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న వలిగొండ యూత్ కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 14.స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నూతన అధ్యక్షునిగా జక్కిడి శివ చరణ్ రెడ్డి, మరియు జిల్లాల అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం గాంధీభవన్ లో జరుగుతున్న సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ కు బయల్దేరి వెళ్లారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షునికి వారు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పలుసం మచ్చగిరి, మండల ప్రధాన కార్యదర్శి తోట సాయి,మండల కార్యదర్శి మధు, కుందారపు శివ, మైసోళ్ళ వినోద్,



ఎమ్మె నవీన్,బిక్షపతి,కృష్ణ రాము,మధు,బాలు,కీర్తి శివ,విజయ్, గణేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని కెమికల్ ఫ్యాక్టరీ-ఇష్టనురీతిలో నిర్వహణ-కబ్జా భూముల్లో అక్రమ కట్టడం- అనుమతులు గోరంత- నిర్వహణ కొండంత

తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మం గ్రామపంచాయతీ అనుమతులు లేకుండానే నెలకొండపల్లి మండలం అప్పల నరసింహాపురం గ్రామపంచాయతీలో ఓ కెమికల్ ఫ్యాక్టరీ వ్యవహారం జిల్లాలో సంచలనగా మారింది , కొద్ది మోతాదులు భూమి కొనుగోలు చేసి చుట్టుపక్కల ఉన్న గవర్నమెంట్ భూమిని అధిక మోతాదులో ఆక్రమించి దర్జాగా వ్యాపారం కొనసాగిస్తు ఒక వైపు గవర్నమెంట్ కు చెల్లించాల్సిన రాయితిని కట్టకుండా కోట్ల రూపాయల వ్యాపారం కొనసాగిస్తున్న ఫ్యాక్టరీ ఆహ్వానం రోజు రోజుకు సంచలంగా మారుతుంది ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఒక ఎకరం ఇరవయి కుంటలు భూమిని అనుమతికి పొంది చుట్టుపక్కల ఉన్న గవర్నమెంట్ భూమిని ఐదు ఎకరాల వరకు ఆక్రమించి దర్జాగా వ్యాపారం కొనసాగిస్తూ ఒకపక్క గ్రామపంచాయతీకి అనుమతి తీసుకోకుండా ,కనీసం కట్టవలసిన పన్ను కూడా కట్టకుండా ఫ్యాక్టరీని కొనసాగిస్తున్న యజమాన్యం అంతేకాకుండా ఈ ఫ్యాక్టరీ వల్ల చుట్టుపక్కల ఉన్న రైతులు ఇబ్బంది పడుతు అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా అధికారులు మాత్రం ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్య తీసుకోకపోవడం పై చర్చనీయంగా మారింది ఇప్పటికైనా దీనిపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించి రైతులకు , ఒకపక్క ప్రజలకు , న్యాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నా



## నిరుద్యోగ పట్టభద్రులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది

- నిరుద్యోగ భృతే ఇవ్వనోళ్లు పట్టభద్రుల సమస్యలు పరిష్కరిస్తారా...?
- గ్రాడ్యుయేట్,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి
- బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు...



చిగురుమామిడి,ఫిబ్రవరి14 (తెలంగాణ పత్రిక):నిరుద్యోగ పట్టభద్రులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, నిరుద్యోగ భృతి ఇవ్వనులు పట్టబదుల సమస్యలు పరిష్కరిస్తారా అని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు ప్రశ్నించారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.పట్టభద్రులు,ఉపాధ్యాయుల ఎన్నికల సన్నాహక సమావేశంలో బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ ప్రతి నెల నిరుద్యోగ భృతి కింద రూ.4వేలు ఇస్తామని నిరుద్యోగుల ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని,బిజెపి పట్టభద్రుల,టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి,మల్కకొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించడానికి బిజెపి శ్రేణులు కృషి చేయాలని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు.ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పట్టభద్రులను,ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యల మురళీ మనోహర్,గునుకుల మధుసూదన్ రెడ్డి,బుధర్థి మహేందర్,మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గర్ధసు సతీష్,మండల ఉపాధ్యక్షులు కంది శంకర్ పటేల్,గందే చిరంజీవి,పడాల శ్రీనివాస్,నక్క రాజేందర్,సంధవెన బాలయ్య,శ్యమకూర శేఖర్ రెడ్డి, దొంత కర్ణకర్,పేసరి హరీష్,సాగర్ రెడ్డి,నదిగొట్టు కిరణ్,ఆకుల అజయ్,బుర్ర సతీష్,బొల్లి సాయి, పొన్నం శ్రీకాంత్,ఆరేళ్ల శ్రీనివాస్, కనవేని రజినీకాంత్,పైడిపల్లి తిరుపతి,పెంటం కళ్యాణ్,యామ రాము,ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, అయోధ్యాపురం గ్రామం, ఎస్సీ కాలనీకి చెందిన గుండెపాక సుగుణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, మెరుగైన వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని కారణం చేత, ఆరోగ్యం విషమించి మృతి చెందింది. ఈమెకు కూతురు అనిత, కుమారుడు వెంకటేష్ లు ఉన్నారు. కూతురికి వివాహం కావడంతో, తల్లి మృతితో ఒంటరైనా గుండెపాక వెంకటేష్. ఈ నిరుపేద కుటుంబానికి చెందిన గుండెపాక సుగుణ కుటుంబానికి, మనసు కలిసి చలించిన, అయోధ్యాపురం కాకతీయ యూత్ అసోసియేషన్ వారు ఈరోజు గుండెపాక సుగుణ అకాల మరణానికి చింతిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్నిస్తూ, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. గుండెపాక వెంకటేష్ కు, 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యం సురేష్ గౌడ్, ముత్యం మహేష్ గౌడ్, బూరుగు సాయికుమార్ గౌడ్, కోల శ్రీనివాస్ గౌడ్, వంగ సందీప్ గౌడ్, కోల ముక్తేశ్వర్ గౌడ్, భాష్కాల రాజు లు ఉన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-14 రంగారెడ్డి జిల్లాకోర్టులో అదనపు న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న హరీషపై దాడి చేయడం హేయమైన చర్య అని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ అన్నారు. దాడికి నిరసనగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ముద్దాయిల పట్ల ముందస్తుగా సమాచారం తీసుకొని కోర్టులోకి అనుమతించాలని కోరారు. అనంతరం జిల్లా జడ్జికి వినతి పత్రం అందజేశారు. సీనియర్ న్యాయవాదులు గణపతి, గంగాధర్, గంగా ప్రసాద్, ఆశ నారాయణ, శంకర్, రాజు, సురేష్, దీపక్, మాణిక్ రాజ్, సాయిరెడ్డి, సదానంద గౌడ్, రత్నాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన పుల్లూరు పంచాయతీ సెక్రటరీ

ఫిబ్రవరి, 14గద్వాల్/పుల్లూరు(తెలంగాణ పత్రిక)డీపీవో సూచన మేరకు ?2లక్షలు లంచం తీసుకుంటుండగా ఉన్నపట్టుకున్న ఏసీబీ అధికారులు జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం లో ఏసీబీకి చిక్కిన పుల్లూరు పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి. పుల్లూరు గ్రామ శివారులో ఓ వెంచర్ మేనేజర్ తో డీపీవో శ్యామ్ సుందర్ సూచనమేరకు రూ. 2 లక్షల రూపాయలు తీసుకుంటుండగా తన సిబ్బంది తో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ.. డీపీవో కార్యాలయంలో సోదాలు చేస్తున్న అధికారులు..పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## బాహుబలి మోటార్ల ద్వారా ఎత్తిపోసిన నీరు ఎండిపోయే పంటలకు ఎత్తిపోతలే ఆధారం

### మాజీ సర్పంచ్ వెల్మల రాంరెడ్డి పూడూరు

కొడిమ్యాల ఫిబ్రవరి 14. తెలంగాణ పత్రిక:కొడిమ్యాల మండలంలోని పోతారం చెరువు మత్తడి దూకి గ్రావిటీ ద్వారా గత వారం రోజులుగా కొడి మ్యాల పెద్ద వాగులపై నిర్మించిన మూడు చెక్ డ్యాములు పూర్తిగా నిండి పూడూరు వాగు పై నిర్మించిన నాలుగు చెక్ డ్యాములు నిండుకుండలాగా నిండుకుని ఎండిపోయే పంటలకు ప్రాణం పోసి రక్షించడం ఎల్లంపల్లి నుండి నంది మేడారం మీదుగా నారాయణపూర్,మైసమ్మ చెరువు, పోతారం చెరువు వరకు గోదావరి నీటిని బాహుబలి మోటార్ల ద్వారా ఎత్తిపోసిన నీరు చివరికి కొడిమ్యాల గంగాధర మండలాల రైతులతో పాటు మైసమ్మ చెరువు గ్రావిటీ కాలువ ద్వారా బోయినపల్లి, వేములవాడ, చందుర్తి మండలాల రైతులు పంటలను కూడా ఈ నీరు కాపాడుతుందని మాజీ వ్యవసాయ విశ్వవిద్యాలయ సభ్యులు వెల్మ రామ్ రెడ్డి మాట్లాడుతూ ఇంత ముందు చూపుగా ఎత్తిపోతల్ని ప్రారంభించుటకు కృషిచేసిన చొప్పదండి, వేములవాడ శాసనసభ్యులకు, నీటి పారుదల శాఖ అధికారులకు, సిబ్బందికి.రైతుల తరఫున అభినందనలు తెలియజేశారు.ఈ నీటి ద్వారా మత్తల్లు దూకడంతో సమీప మండలాలకు కొత్త కళ వచ్చి చెక్ డ్యాముల దృశ్యాలను రావేప్ విద్యార్థులు, రైతులు తిలకించి సంతోషం వ్యక్తపరుస్తూ ఎండిపోయే పంటలకు నీరు అందించి ప్రాణం పోసిన రెండు నియోజక వర్గాల శాసనసభ్యులకు, సీనియర్ రైతు,పూడూర్ మాజీ సర్పంచ్ వెలుమల రాంరెడ్డి, మరియు రావేప్ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



# మల్కపేట నీళ్లు కెసిఆర్ పుణ్యమే

### ఏఎంసి మాజీ చైర్మన్ అందె సుభాష్



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని పార్టీ,బి ఆర్ఎస్ ,మెట్ట ప్రాంతమైన సిరిసిల్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు మల్కపేట రిజర్వాయర్ ను నిర్మించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ అని కొనియాడారు. రూ 550 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టు 22 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 12.5 కిలోమీటర్ల సొరంగ మార్గం, 6 కిలోమీటర్ల పైప్ లైన్ తో చేపట్టిన అద్భుతమైన ప్రాజెక్టు మల్కపేట రిజర్వాయర్ అని అన్నారు. గత కొంతకాలంగా మల్కపేట కాలువ పరివాహక రైతులు పంటలు ఎండి అధికారుల చుట్టూ నాయకుల చుట్టూ తిరిగితే ఎట్టకేలకు నీటి విడుదలకు ఒప్పుకుని ఇప్పుడు కొందరు ఏదో తాము గొప్ప పని చేసినట్లుగా పత్రికా ప్రకటనలు ఇచ్చుకుంటున్నారని విమర్శించారు. నీటి విడుదలకు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని రైతుల కోసం ఎంతటి పోరాటం చేసేందుకు అయినా సిద్ధమని ఆయన అన్నారు ఆనాడు దూర దృష్టితో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి అక్కడి నుండి మిడ్ మానేరు నిర్మించుకొని అక్కడినుండి మల్కపేట రిజర్వాయర్ ను పూర్తిచేసుకుని నర్మల ఎగువ మానేరుకు నీళ్ల తీసుకురావడమే కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకొని ప్రాజెక్టులు కట్టడం జరిగిందని ఈరోజు దాని ఫలితమే కాళేశ్వరం నుండి మిడ్ మానేరు లో నీళ్ల నింపి మిడ్ మానేరు నుండి మల్కపేట రిజర్వాయర్కు నీళ్ల తీసుకొచ్చి గ్రావిటీ ద్వారా గ్రామాలలో ఉన్నటువంటి చెరువులను నింపుకుంటూ అప్పర్ మానేరుకు నీళ్ల తీసుకురావడమే కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకొని రైతాంగానికి సాగునీరు త్రాగునీరు ఇచ్చుకుంటూ రైతులను ఆదుకోవాలని ఏకైక ఎజెండాగా ఆనాడు కెసిఆర్ నాయకత్వంలో రైతులకు పెద్ద పీట చేసినటువంటి ఘనత కేసీఆర్ బి ఆర్ఎస్ పార్టీకి దక్కిందని అదేవిధంగా సిరిసిల్ల శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల రైతాంగం కోసం సిరిసిల్ల నుండి అప్పర్ మానేరు వరకు 14 చెక్ డ్యాములు నిర్మించి రైతాంగాన్ని ఆదుకున్నటువంటి ఘనత ఈ ప్రాంత శాసనసభ్యులు కేటీఆర్ దని అన్నారు ఈరోజు కాంగ్రెస్ నాయకులు చేస్తున్నటువంటి తీరును చూస్తే నవ్విపోదురు గాక నాకెందుకు సిగ్గు అన్నట్లుగా సొమ్మొకడిది సోకొకడిది అన్నట్లుగా కాలువల వద్ద ఫోజులు కొడుతున్నారని అన్నారు ఈ సంవత్సరం కాలం పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏందో ఒరుగబెట్టిందేందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం ఆనాడు కెసిఆర్ నాయకత్వంలో వందలాది ప్రాజెక్టులు నిర్మించి అదేవిధంగా కరెంటు ఉత్పత్తి అయ్యే కేంద్రాలను నిర్మించి రైతులకు 24 గంటలు కరెంటు ఇచ్చినటువంటి గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ఎక్కడికక్కడ ప్రజల పక్షాన నిలదీస్తామన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వరస కృష్ణారి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి నరసింహారెడ్డి పార్టీ టౌన్ అధ్యక్షులు ఎడ్ల సందీప్ కుమార్ సీనియర్ నాయకులు మీసం రాజం ఎనగందుల నర్సింలు మాజీ సర్పంచ్ తిరుపతి నాయక్ సీతయ్య నాయక్ అసన్ బాల గౌడ్ బాల్రెడ్డి కొరి అనిల్ రాము తదితరులు పాల్గొన్నారు

# చేర్యాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### - విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి





ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి శుక్రవారం చేర్యాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి కిచెన్ హాల్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ లను పరిశీలించారు. అనంతరం పదవ తరగతిలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వారి విషయాలను అడిగి తెలుసుకున్నారు. పెరిగిన డైట్ చార్జీల ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలు మాత్రమే విద్యార్థులకు వడ్డించాలని ప్రిన్సిపల్ పుల్లయ్యను ఆదేశించారు. అదేవిధంగా విద్యాలయంలో ప్రహరీ గోడ మరమ్మత్తులు, డార్మెటరీలో కిటికీల రిపేర్లు రైస్ టీం యూనిట్లకు ఈడబ్ల్యూ ఐడిసి ఇంజనీర్ల ద్వారా ప్రతిపాదనలు పంపించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. అనంతరం ముస్త్యాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆసుపత్రుల గదులను పరిశీలించి ఏఎన్సి, ఈడిడి, ఓపీ, స్టాఫ్ అటెండెన్స్, ఆరోగ్య మహిళల తదితర రిజిస్టర్లను పరిశీలించి బాలింతల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఆరోగ్య మహిళల వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రి వైద్యాధికారి సెలవులో ఉన్నారని సిబ్బంది తెలుపగా జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ కు ఫోన్ చేసి నిర్ధారించుకున్నారు. మెడిసిన్ ఎంక్వయిరీ రిజిస్టర్ సరిగా మెయింటెన్ చేయకపోవడంతో కొంత అసహనం వ్యక్తం చేసి కొత్త రిజిస్టర్ మైంటైన్ చేయాలని ఎక్స్పైరీ రిజిస్టర్ మైంటైన్ చేస్తూ ఎక్స్పైరీ అయిన మందులను వాడకుండా వాటి స్థానములో ముందుగానే మందులు తెప్పించుకోవాలని ఫార్మాసిస్టును ఆదేశించారు. ప్రతి నెల ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలతో పిహెచ్సి రివ్యూ మీటింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని తహసిల్దార్ ను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయ భవనంలో నిర్వహిస్తున్న ఎస్సీ బాలుర హాస్టల్ ను సందర్శించి డార్మెటరీ కిచెన్ హాల్ స్టోర్ రూమ్లను పరిశీలించి పెరిగిన డైట్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజయ్య, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్యనారాయణను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట తహసిల్దార్ సమీర్ ఖాన్, ఎంపీడీవో మహమూద్ అలీ తదితరులు ఉన్నారు.

### సుష్మ స్వరాజ్ చిత్రపటానికి

# నివాళులర్పించిన గోనె శ్రీకాంత్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 14 ( తెలంగాణ పత్రిక )తెలంగాణ చిన్నమ్మ పద్మ విభూషణ్ మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ సుష్మా స్వరాజ్ జయంతి పురస్కరించుకుని బిజెపి చిల్కానగర్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. బిజెపి చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ సుష్మా స్వరాజ్ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షురాలుగా, ఢిల్లీ ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా దేశప్రజలకు తన సేవలు అందించారని సుష్మా స్వరాజ్ పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకురాలుగా ఉండి ఆనాడు తెలంగాణ ఏర్పాటు కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలని మేము మా పార్టీ భారతీయ జనతా పార్టీ చిన్న రాష్ట్రాలకు అనుకూలం అని తెలంగాణ ప్రజలది న్యాయమైన కోరిక అని కాంగ్రెస్ పార్టీని మీరు బిల్లు పెట్టడండిని మేము మద్దతు ఇస్తామని ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రం వస్తుందని ప్రత్యేక రాష్ట్రం కోసం బిజెపి కట్టుబడి ఉందని ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు అని రాబోయే తెలంగాణ ను మీరు చూడాలని తెలంగాణ యువతకు సుష్మా స్వరాజ్ బరోసా ఇచ్చారని అందుకే అమెను తెలంగాణ చిన్నమ్మగా తెలంగాణ ప్రజలు పిలుస్తామని గోనె శ్రీకాంత్ అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, వ్కెద్యుల వీరారెడ్డి, గొట్టిముక్కల ప్రదీప్ కుమార్, తిరుపతి సత్యనారాయణ యాదవ్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మా ముదిరాజ్ , పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్, ఎక్కలదేవి నర్సింహ్మాలు, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలి


### - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక):విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థుల సూచించారు. శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని బురుగుపల్లి గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్ ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలోని తరగతి గదులను వంటగదిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు గణితం, సైన్సు, ఇంగ్లీషు పాఠాలు బోధించి అందులో వారి సందేహాలను నివృత్తి చేశారు. తరగతి గదిలో విద్యార్థులను ఎక్కాలు, ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించారు. పదో తరగతి విద్యార్థులు రివిజన్ చేశారా.!? అని అడిగారు. పరీక్షలకు వెళ్లేముందు మూడు నాలుగు సార్లు రివిజన్ చేయాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చదువులో వెనక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలో (%ూా=ఔ%) నిష్ణార్థులు కావాలన్నారు.విద్యార్థులందరూ ఉత్తమ మార్కులతో పాసై పాఠశాలకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. సబ్జెక్టులలో ఎలాంటి సందేహాలు ఉన్న ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలన్నారు. టీవీ, ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి పరీక్షల సమయంలో దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్లో విద్యార్థులందరూ జాయిన్ కావాలని విద్యార్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లల పరీక్షల కాలంలో వారికి సహకరించాలన్నారు. బూరుగుపల్లి పాఠశాలలో విద్యార్థులు ఉత్తమంగా చదువుతున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



## రంగరాజన్ ను పరమర్శించిన మంద కృష్ణ మాదిగ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ఫిబ్రవరి 14ట తెలంగాణ పత్రిక)చిలుకూరు దేవస్థానం ప్రధాన అర్చకులు రంగరాజన్ ని పరామర్శించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మంద కృష్ణ మాదిగ రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు లో గల బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ ఇటీవల దాడికి గురి కాగా ఎం ఆర్ పి ఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ శుక్రవారం వారిని పరామర్శించడం జరిగింది.రంగరాజన్ తో మాట్లాడి సంఘటన జరిగిన తీరును వివరాలు తెలుసుకున్నారు.వారికి మనోధైర్యంతో ఉండాలని తెలిపారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



దమ్మపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట మండల కేంద్రంలో పరాంకుశం తాండవ కృష్ణ - కృష్ణవేణి దంపతుల కుమారుడు చైతన్య రిసెప్షన్ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం సోమవరపు మనోజ్ కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వారి వెంట అబ్దుల్ జిన్నా,పాకనాటి శ్రీను,యార్లగడ్డ శ్రీనివాస్ రావు,దారా జనార్ధన్,సోమవరపు శ్రీను,తదితరులు ఉన్నారు.

## దళిత తొలి ముఖ్యమంత్రి సంజీవయ్య జయంతి వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 క్రీస్తు శేషులు దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు స్వతంత్ర సమరయోధుడు దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి పరిపాలనలో సాటిలేని మేటి వృద్ధులు వికలాంగుల సంక్షేమ బాటసారి పెన్షన్లకు ఆద్యుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్యకు ఘన నివాళులు అర్పించిన వారిలో మాల మహానాడు జిల్లా బాధ్యులు మల్యాల రాజ్ వీర్ ఎడబోయిన రాజు ఎగదండి స్వామి బండ రమేష్ గన్నె నాగరాజు ఉన్నారు

## అమర జవానులకు కొవ్వొత్తులతో నివాళి

### దేశ భద్రతలో సైనికుల పాత్ర మరువలేనిది

#### కొండపాక కాంగ్రెస్ అధ్యక్షులు వాసరి లింగారావు

కొండపాక, ఫిబ్రవరి 14,(తెలంగాణ పత్రిక ) దేశ భద్రతలో సైనికుల పాత్ర మరువలేనిదని కొండపాక మండలపార్టీ అధ్యక్షులు వాసరి లింగరావు,కొండపాక మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మెరుగ ప్రభాస్ అన్నారు. భారత దేశ చరిత్రలో నేడు బ్లాక్ డే అని అన్నారు.ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిలో 40 మంది జవానులు వీర మరణం పొందిన విషాద సంఘటన పుల్వామా దాడులకు నేటితో ఆరేళ్ళు పూర్తి అయినా సందర్భంగాసైనికుల త్యాగాలను స్మరించుకుందామన్నారు. ఘన నివాళులు అర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ తీస్తూ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్వేల్ సుదర్శన్, అంజయ్య గౌడ్, ఎన్ ఎస్ యూఐ మండల ప్రెసిడెంట్ ఎర్రబోయిన త్రినేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు నరేష్, యూత్ కాంగ్రెస్ అబ్బబోయిన భాను, యూత్ కాంగ్రెస్ ప్రవీణ్, పవన్, ఆఫ్రిడ్, నీతిన్,ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనారోగ్య బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సందర్శించి అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామానికి చెందిన జారె నాగేశ్వరరావు మొద్దులగూడెం గ్రామానికి చెందిన బోబత్తుల మారేశ్వరరావు ములకలపల్లి మండలం చాపరాలపల్లి గ్రామానికి చెందిన మిరియాల లక్ష్మి పలు అనారోగ్య సమస్యలతో ట్రీట్మెంట్ పొందుతుం డగా వారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచిస్తూ ఏ అవసమున్నా తెలియజేయాలన్నారు అండగా ఉంటానని భరోసాఇచ్చారు...

## పార్టీ నేతలపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 14 ట తెలంగాణ పత్రిక )గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తన పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో వేధింపులు తట్టుకోలేక పోతున్నానని.. వెళ్లిపొమ్మంటే వెళ్లిపోతానని వాపోయారు.గోల్కొండ అధ్యక్ష పదవిని ఎస్ సీ లేదా బీసీ వ్యక్తికి ఇవ్వాలనితాను సూచిస్తే ఎంఐ ఎం తో కలిసి తిరిగే వ్యక్తికి ఇచ్చారని మండిపడ్డారు. ప్రత్యర్థులతో పాటు సొంత పార్టీలోనూ యుద్ధం చేయాల్సి వస్తోందని, కొందరి బ్రోకరిజం వల్లే పార్టీ వెనుకబడిందని విమర్శించారు.

## లోకపేట గ్రామంలో స్పెషల్ డ్రైవ్



ఎలిగేడు, ఫిబ్రవరి14, (తెలంగాణ పత్రిక) – ఎలిగేడు మండల్, లోకపేట గ్రామంలో పారిశుద్ధ పనులపై, త్రాగునీటి బావులు, చేతి పంపులు, గెట్ వాళ్లు, పరిశీలించిన ఎంపీఓ ఎండి ఆరిఫ్, గ్రామ కార్యదర్శి మహమ్మద్ మసీనుఉద్దీన్ తో కలిసి గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వచ్చే వేసవికాలంలో సమస్యలు తలెత్తకుండా ముందస్తుగానే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు నిత్యం గ్రామంలో ఉన్న పనులను పరిశీలిస్తూ పారిశుద్ధ సిబ్బందికి తగు సూచనలు అందిస్తూ పైపులైన్లు లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు పూర్తి చేసి తాగునీటిని ప్రజలకు అందించాలని అన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 14: మండలంలోని కోమటిపల్లి హై స్కూల్ లో ఆంగ్ల భాష దినోత్సవం పురస్కరించుకొని ఇంగ్లీష్ ఉపాధ్యాయులు మద్ది మాధవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ,వ్యాసరచన, క్విజ్,చిత్రలేఖనం పోటీలలో విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను,ఆంగ్ల ఉపాధ్యాయులు మాధవ్ ను ఉపాధ్యాయ బృందం అభినందించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోలి శ్రీనివాస్,ఇల్లెందుల నరేందర్,రంగయ్య, మాధవ్,దయాకర్,బలరాం,మధుకర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు

కమాన్‌పూర్: అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజే యడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి అన్నారు. అలాగే వివిధ గ్రామాల్లో గుండారంలోలో 445 పేర్లు ఇందిరమ్మ గృహాల కొరకు 250 దరఖాస్తులు కొత్త రేషన్ల కార్డుల కొరకు అలాగే గొల్లపల్లిలో 101 ఇందిరమ్మ గృహాల కొరకు 17 కొత్త రేషన్ కార్డుల కొరకు రొంపిగుంటలో ఇందిరమ్మ గృహాలకు357 కొత్త రేషన్ కార్డుల కొరకు 61 దరఖాస్తుదారుల పేర్లను ఆయా గ్రామసభల్లో వినిపించారు.. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ గ్రామ సభలో మండల తహసిల్దార్ వాసంతి ,ఎంపీడీవో జీ లలిత, ఎస్సై కొట్టే ప్రసాద్, వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఎంపీ ఓ కాట భాస్కర్, ఆర్ఐ స్రవంతి ఏపీవో లావణ్య ,ఐకెపి ఎపిఎం శైలజ శాంతి, అలాగే గుండారంలో గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్ గొల్లపల్లి లో అమీనా బాను రొంపిగుంటలో సూది రెడ్డి ప్రవళిక పాల్గొన్నారు.

# "తెలంగాణ పత్రిక" కథనానికి స్పందన- విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తున్న శాఖ అధికారులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 14:– పట్టణంలో విద్యుత్ సమస్య ఉన్న ప్రాంతాలను పరిశీలించి సరి చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు "తెలంగాణ పత్రిక" ఈనెల 10వ తేదీన "నిర్మల్ నడిబొడ్డున వెలగని విద్యుత్ దీపాలు" అనే శీర్షికతో ప్రచురించిన వార్తకి స్పందించి వెలగని విద్యుత్ దీపాలను సరి చేశారు. దీంతో మంచిర్యాల చౌరస్తా వెలుగులతో నిండిపోయి కనిపిస్తోంది. ఎటకేలకు వార్త ప్రచురణ జరిగిన మరుసటి రోజునుండే మున్సిపల్ శాఖ అధికారులతో సహా విద్యుత్ శాఖ అధికారులు కలిసి పట్టణంలోని ప్రధాన రహదారులు మాత్రమే కాకుండా పలు వార్డుల్లోనూ విద్యుత్ సమస్య ఉన్నటువంటి ప్రాంతాల్లో బాగు చేస్తూ కనిపించారు. ఇనుప స్తంభాలు ఉన్నచోట సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. వెలగని విద్యుత్ దీపాల స్థానంలో మరియు విద్యుత్ వైర్ల సమస్యతో వెలగని విద్యుత్ దీపాలను సైతం సరి చేస్తూ శాఖ అధికారులు వారి పనిలో నిమగ్నమయ్యారు మొత్తానికి "తెలంగాణ పత్రిక" ప్రచురించిన కథనానికి స్పందించిన అధికారులకి తెలంగాణ పత్రిక తరపున పట్టణవాసులు విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.




## న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన గూడెం బార్ అసోసియేషన్

### న్యాయమూర్తి పై జరిగిన దాడికి సంఘీభావంగా విధులు బహిష్కరణ




కొత్తగూడెం క్రైమ్ రిపోర్టర్ ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం లీగల్ ::రంగారెడ్డి జిల్లాలో న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసనగా వారికి సంఘీభావం తెలుపుతూ ఏకగ్రీవంగా కొత్తగూడెం అసోసియేషన్ విధులు బహిష్కరించింది . ఈ సంఘటను తీవ్రంగా ఖండించి ,భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన అత్యవసర సమావేశంలో సభాధ్యక్షులు, అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి ఎమ్. ఎస్. ఆర్.రవిచంద్ర లు మాట్లాడుతూ రంగారెడ్డిలో న్యాయమూర్తి పై జరిగిన దాడిని మొత్తం న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా భావిస్తూ ఈ దాడిని కొత్తగూడెం బార్ అసోసియేషన్ గా తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. దాడికి సంఘీభావంగా ఏకగ్రీవంగా సమావేశం తీర్మానం చేసి విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు కటకం పుల్లయ్య మాట్లాడుతూ ఇలాంటి దాడులు సామాన్యులకు న్యాయవ్యవస్థపై నమ్మకం లేకుండా సామాన్య ప్రజలు బయాందోళనకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు ఏ కరుణాకర్, ఎస్ ప్రవీణ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు జలసూత్రం శివరాంప్రసాద్, జీవీకే మనోహర్ రావు, వివి సుధాకర్ రావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, మల్లెల ఉషారాణి, మునిగడప వెంకటేశ్వర్లు, మారపాక రమేష్, కట్టుకోజ్వల నాగేశ్వరరావు ,ఎన్వి రాజేష్, మనుబోతుల సత్యనారాయణ, రావిరాల రామారావు,తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య పింఛన్లు పితామహుడు దామోదరం సంజీవయ్య

భరతదేశ తొలి దళిత అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2వ ముఖ్యమంత్రి సంజీవయ్య గారి జయంతి సొంత లాభం కంటే ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బావించే వారిలో ముందు వరుసలో వుండే నాయకుడు దామోదరం సంజీవయ్య ఇందుకు అయన చేసిన సేవలే నేటికీ అమలవుతున్నయి అనడనికి అయన నిడరంబర జీవితనీకి నిదర్శనమే వృద్యప్ప పింఛన్ల పథకం తన తల్లితో పాటు దేశంలో ఉన్న వృద్దులలందరికి మంచి చేయాలనే తపన పడుతున్నపుడు అప్పుడు వారికోసం ఆ మనసులో నుంచి వచ్చిన గొప్ప పథకమే ఈ వృ ద్ధాప్య పింఛన్లు. దేశంలో మొట్టమొదటిసారిగా పింఛన్లు పథకాన్ని మన రాష్ట్రం నుండే అమలు చేశారు. మన రాష్ట్రంతో పాటు దేశంలో ఉన్న అర్హులందరికీ ఈ పథకం నేటికీ ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి.వారి ముందు చూపే నేడు వృద్ధుల ముఖంలో వెలుగులు




సేకరణ ఆనంద అనుదీప్

## ఏసీబీ కేసులో పంచాయతీ కార్యదర్శి కి ఏడాది జైలు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-14లంచం తీసుకున్న కేసులో గ్రామ పంచాయతీ కార్యదర్శి కి నాంపల్లి ఎసిబి న్యాయస్థానం ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. నిజామాబాద్ ఎసిబి డిఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోటగిరి మండల కేంద్రానికి చెందిన వడ్డే నర్సింహులు అతని తండ్రి పేరు మీద ఉన్న ఇంటిని తమ సోదరుల పేరు మీదకు బదలాయించాలని గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. నర్సింహులు వద్ద కోటగిరి పంచాయతీ కార్యదర్శి జి . సుధర్శన్ 10 వేల లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని నర్సింహులు ఎసిబిని ఆశ్రయించారు. 2014 ఫిబ్రవరి 21న నర్సింహులు నుంచి రూ.8,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ కేసులో ఏసీబీ అరెస్ట్ చేసిన సుధర్శన్ పై శుక్రవారం నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో వాదనలు జరిగాయి. ఎసిబి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తమ వాదనలు వినిపించగా ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి మహమ్మద్ అఫ్రోజ్ అక్తర్ తమ తీర్పు వెలువరించారు. లంచం తీసుకుంటూ దొరికిన అనాటి కోటగిరి పంచాయతీ కార్యదర్శి జి. సుదర్శన్ కు ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు . 20 వేల జరిమానా, మరో సెక్షన్ లో రూ.20వేల జరిమానా విధించారు. మొత్తంగా ఏడాది కాలం జైలు శిక్షతో పాటు రూ.40 వేల జరిమానా చెల్లించాలని లేని యెడల ఒక నెల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మాదిగ మేధావులు ఫోరం గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ కాసిం,రాష్ట్ర అధ్యక్షులు డా. ఆరేపల్లి రాజేందర్

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 14,తెలంగాణ పత్రిక.. ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా సామాజిక న్యాయం కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కట్టుబడి 04 ఫిబ్రవరి 2025 నాడు అసెంబ్లీలో చర్చించి తీర్మానించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది దేశంలోనే మొట్టమొదటిసారి ఎస్సీ వర్గీకరణను ఆమోదించిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలుస్తారని మాదిగల పట్ల ఉన్న నిబద్ధతకు ఎస్సీ వర్గీకరణను ఆచరణలో పెట్టినందుకు మాదిగ సమాజం తరపున మాదిగ మేధావులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మాదిగలు ఈ ఫలాలు అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని కొద్దిపాటి తేడాల కోసం మళ్లీ సంవత్సరాల తరబడి ఉద్యమాలు చేయవద్దని అభిప్రాయపడ్డారు. వచ్చే జనాభా లెక్కల ప్రకారం మళ్లీ జనాభా నిష్పత్తి ప్రకారం న్యాయబద్ధంగా రాబట్టుకోవాలని మేధావులు సీఎం సమక్షంలో అభిప్రాయపడ్డారు. అదేవిధంగా గత రెండు దశాబ్దాలుగా మాదిగల కులవృత్తి అయిన ఎల్ఐడి సిఏపి ప్రస్తుత టిజిఎల్ఐపిసిని అసెంబ్లీలో తీర్మానించిన విధంగా రాష్ట్రంలో రెండు మెగా లెదర్ పార్కులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని మాదిగ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించా లని తెలంగాణ మాదిగ చర్మకారుల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆరెపల్లి రాజేందర్ సిఎం కు విన్నవించారు. అందేవిధంగా ఎల్ ఐ డి సి ఏ పి సంస్థను పునరుద్ధరించి 12 వేల కోట్లు కేటాయించి చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని కోరగా దానికి సీఎం సానుకూల స్పందిస్తూ ఆర్థిక అభివృద్ధి తోపాటు భవిష్యత్ తరానికి ఈ వర్గీకరణ ఫలాలు అమలుతో విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాలలో తోడ్పడుతుందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో తీర్మాదించినందుకు మాదిగ మేధావుల ఫోరం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో



వేం నరేందర్ రెడ్డి, ముఖ్య మంత్రి సలహాదారు, ఎఐసిసి జనరల్ సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే ఏ. సంపత్ కుమార్, ప్రొఫెసర్ పురుషోత్తం, హైయర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం కుమార్ , ప్రొఫెసర్ కాశీం,ప్రిన్సిపల్ ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ అధ్యక్షులు మాదిగ మేధావుల ఫోరం, డా. ఆరేపల్లి రాజేందర్,రాష్ట్ర అధ్యక్షులు మాదిగ మేధావుల ఫోరం, జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ నతానియల్ , వైస్ ప్రెసిడెంట్ సాయి బాబా , ఎం నరసయ్య , ట్రెజరర్ రాంబాబు, ప్రొఫెసర్ మల్లేశం , పల్లేల వీరస్వామి , అధ్యక్షులు బందు సొసైటీ, డాక్టర్ చీమ శ్రీనివాస్,ప్రొఫెసర్ మధు,మహాత్మాగాంధీ యూనివర్సిటీ, మొలుగు రాజు అధికార ప్రతినిధి అండ్ మీడియా, జాన్ దర్శనం సెక్రెటరీ ,తదితరులు యూనివర్సిటీ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 2 లక్షల 50 వేల ఎల్ఓసి అందజేత




యాచారం ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక):–ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పాలనలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో,ఇబ్రహీం పట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చొరవతో తక్కళ్ళపల్లి గ్రామంలో ఒక నిరుపేద వైద్య ఖర్చులకోసం చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే రెండు రోజుల్లో 2 లక్షల 50 వేల వైద్యానికి అయ్యే ఖర్చులకు ఎల్ఓసిని కంబాలపల్లి పద్మ భర్త నరసింహకి శుక్రవారం అందజేసారు. అనంతరం కంబాలపల్లి పద్మ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ధన్యవాదములు తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల వెంకటేష్,మారేడుపల్లి నరేందర్ రెడ్డి,మాజీ మండల ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు,యూత్ అధ్యక్షులు తులసి కుమార్,జంగయ్య యాదవ్,పంతం ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## పాదాచారుని ప్రాణం తీసిన బుల్లెట్ బండి.

### - కేసు నమోదు చేసిన ఎస్ఐ రవి కాంతారావు.

తొగుట, ఫిబ్రవరి14(తెలంగాణ పత్రిక):నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని వెనక నుండి అతి వేగంతో బుల్లెట్ బండి ఢీకొన్న సంఘటన మండలంలోని ఘనపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. తొగుట ఎస్సై రవి కాంతారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... తుక్కాపూర్ గ్రామానికి చెందిన దొంతి యాదగిరి (34) గురువారం రాత్రి 9 గంటల సమయంలో ఘనపూర్ నుండి తుక్కాపూర్ కు నడుచుకుంటూ వెళ్తుంటే... మార్గమధ్యలో వెనక నుండి వస్తున్న టీఎస్07జిబి6655 నంబర్ గల బుల్లెట్ బండిపై శివంగి ప్రశాంత్ అతివేగంతో అజాగ్రత్తగా వచ్చి యాదగిరిని వెనకాల నుంచి ఢీకొట్టగా అతని తలకు, కాళ్లకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తము సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఆసుపత్రిలో మరణించాడు. మృతుని తల్లిదండ్రులు చిన్న వయసు లోనే చనిపోవడంతో మృతుని యొక్క మేనత్త తుక్కాపూర్ చిక్కుడు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పెద్దగట్టు జాతరకు సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి: షేక్ జానీ. తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14:తెలంగాణ రాష్ట్రంలో రెండేండ్లకు ఒకసారి జరిగే రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతరకు భక్తుల సౌకర్యార్థం సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ కె.జానిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ఈ నెల 16న తెల్లవారుజామున ప్రారంభమై ఈ నెల 20 వరకు జాతర కొనసాగనుందని తెలిపారు.లింగమంతుల స్వామి వారి జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని తెలిపారు.సూర్యాపేట నుండి పెద్దగట్టు జాతరకు బస్సు టికెట్ ధర పెద్దలకు రూ.40, పిల్లలకు రూ.20 అని తెలిపారు.జాతరకు టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి భక్తులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం, సుఖవంతమని అన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకం : మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 14):బంజారా గిరిజన సమాజానికి ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా సేవాలాల్ ను స్మరించుకుంటూ శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సేవాలాల్ మహారాజ్ సమాజ సేవకు, సామాజిక సమానత్వానికి చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని కొనియాడారు. బంజారా తెగల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం ఆయన పాటు పడటం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. బంజారా సమాజం ఐక్యంగా ఉంటూ, విద్యా, ఉపాధి రంగాల్లో మరింత పురోగమించాలని నామ ఆకాంక్షించారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరానికి దిశానిర్దేశం చేస్తాయని నామ తెలిపారు. సేవాలాల్ మహారాజ్ తన జీవితాన్ని తండాల్లోని మూఢనమ్మకాలను, సామాజిక అన్యాయాలను ఎదిరించి, నిరక్షరాస్యతను తగ్గించేందుకు, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు ఉద్యమంలా కృషి చేశారు. సేవే తన లక్ష్యంగా, సత్యం, సమానత్వం తన ఆయుధాలుగా నమ్మి, కేవలం మాటల్లో కాకుండా ప్రతి కార్యాన్ని ఆచరణలో పెట్టి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని నామ వెల్లడించారు.



# భగీరథున్ని దారి మళ్ళిస్తున్న అధికారులు..!?

**తాగే నీరుని పంటల సాగుకి మళ్లిస్తున్న మిషన్ భగీరథ సిబ్బంది**

**ఇంత జరుగుతున్న ఏమీ తెలియదు అన్నట్లు వ్యవహరిస్తున్న అధికారులు**

**ఇంటింటికి నీటి సరఫరా చేయాలి-గ్రామాల్లో 100 శాతం పన్నువసూలు చేయాలని చెప్పిన కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు..!?**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 14:-** ప్రజలకి ప్రతి గ్రామంలో త్రాగునీరు ముఖ్యంగా అందుబాటులో ఉండి నీటి సమస్యకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గత ప్రభుత్వం 'మిషన్ భగీరథ' అనే పేరుతో ప్రతి గ్రామానికి నీరు అందించే ప్రయత్నం చేసిన విషయం అందరికీ తెలిసిందే. వేల కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రతి గ్రామానికి పైప్ లైన్లతో మంచినీటి వసతి కల్పించేందుకు గత ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది. ఇప్పుడు అదే అటు అధికారులకు వేసవికాలంలోనూ పంటలు తీసే మరి కొంతమంది వ్యవసాయదారులకు వరంగా మారిందని చెప్పవచ్చు. అలా జిల్లా మొత్తం మీద మిషన్ భగీరథ మంచినీటిని మొక్కజొన్న పంటకి వరి పొలాలకి వ్యవసాయదారులు మళ్లించుకున్నప్పటికీ అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల ఆయా గ్రామాలకు మిషన్



భగీరథ మంచినీటి సరఫరా సరిగ్గా అందడం లేదని చాలా గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి మొదటి వారంలోనే జిల్లా కలెక్టర్ ప్రతి గ్రామానికి రానున్న వేసవికాలం దృష్ట్యా అధికారులు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన అవసరం అధికారులపై ఉందని తెలియజేస్తూ 100% ఇంటి పన్నును సైతం వసూలు చేయాల్సిందేనని చెప్పుకొచ్చారు. ఇంటి పన్ను మాత్రం 100 శాతం వసూలు చేస్తున్న అధికారులు ప్రజలకి త్రాగేందుకు ఉపయోగించుకునే మిషన్ భగీరథ నీటిని మాత్రం వ్యవసాయ పంట పొలాలకు దారి మళ్లిస్తున్నారు అనే ఆరోపణలు చాలా గ్రామాల నుండి వెల్లువెత్తుతున్నాయి. పంట పొలాలకు ఆనుకొని వెళ్లిన పైపులైన్ల ను కావాలని కొంతమంది వ్యవసాయదారులు తమ పంట పొలాలకు మిషన్ భగీరథ నీరును మళ్లించి పైప్ లైన్ సైతం వేసుకుంటూ పంటలను పండించుకుంటున్నారు. అలా అని ఏదో మారుమూల గ్రామాలకి అనుకుంటే పొరపాటే అవుతుంది మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారుల పక్కనే కావాలని మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు ఉంచుతూ కనిపించడం మరికొన్ని చోట్ల వ్యవసాయదారిలో ఏకంగా మిషన్ భగీరథ పైప్ లైన్ కి వారి సొంత వ్యవసాయ పొలానికి ఉపయోగించుకునే పైపులను జోడిస్తూ మిషన్ భగీరథ నీరుని వ్యవసాయానికి వినియోగించుకుంటున్నారు. ఈ విషయం ఆయా మండలాల మిషన్ భగీరథ ఏఈలకు తెలియదా అంటే వారి కనుసనల్లోనే ఇదంతా జరుగుతోందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ చిత్రంలో కనిపిస్తున్న దృశ్యం ముధోల్ నియోజకవర్గం లోని మూడు గ్రామాల పరిధిలో ఇలా కావాలని భగీరథ నీరుని వ్యవసాయ పంట పొలాలకి దారి మళ్లించేస్తున్నారు. రోజుల తరబడి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో





వారికే తెలియాలని అసహనం వ్యక్తం చేస్తున్నారు ముధోల్ నియోజకవర్గం లోని తాండూరు మండల కేంద్రానికి దగ్గరలో ఉన్న హిట్ నెల్లి గ్రామ సమీపంలో ఏకంగా పైపులతో మొక్కజొన్న పంటకి నీటిని మళ్లి చేస్తున్నారు ముదోలు మండలంలో ఉన్నటువంటి కారేగాం గ్రామంలో ఏర్పాటు చేసిన సంపు దగ్గర సైతం కావాలనే లీకేజీ ఉండేలా చేస్తున్నట్లు మరికొంతమంది అంటున్నారు మరోవైపు దిలవారు పూర్ మండలంలోని ప్రధాన రహదారులు కాకుండా గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాల ఉన్నటువంటి మిషన్ భగీరథ పైప్ లైన్ లకి అక్రమంగా నీటిని వ్యవసాయానికి వినియోగిస్తున్న నేపథ్యంలో అధికారులు మాత్రం ఎంత మాత్రం పట్టించుకోవడంలేదని ఆయా మండలాల గ్రామాల ప్రజలు అధికారుల తీరిపై ఆసనం వ్యక్తం చేస్తూ ఇప్పుడే ఇలా ఉంటే రానున్న వేసవికాలంలో అనేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించే మిషన్ భగీరథ అధికారులపై చర్యలు తీసుకోవాలని కుబీర్ మండల వాసుల సైతం కోరుతున్నారు.

## మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14.**మాజీ మంత్రి రాష్ట్ర ప్రభుత్వ ఎస్సి ఎస్టి బీసీ మైనారిటీ ముఖ్య సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని అభిమానులకు,కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కామారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మినుకూరి బ్రహ్మానందరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ప్రభుత్వ సలహాదారు, మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూన్నందున, అందులో భాగంగా రక్తదాన శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంగా అత్యధిక సంఖ్యలో మమ్మద్ అలీ షబ్బీర్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని రక్తదానం చేయాలని, రక్తదానం చేసిన వారికి హెల్మెట్, ధ్రువీకరణ పత్రం అందజేయనున్నారు. హాస్పిటల్లో పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నందున పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.



### బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్



రాజేంద్రనగర్,మహేశ్వరం ప్రతినిధి, ఫిబ్రవరి 14, ప్రజాక్షేత్రం. .మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం జరిగింది. మండలంలోని వెంకటేశ్వర స్వామి లక్ష్మీ సహిత కళ్యాణోత్సవంలో భాగంగా కేఎల్ఆర్,కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ని పురోహితులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణ, నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, రఘుపత్తి, రాజు నాయక్ తదితరులు పాలుగోన్నారు

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో నీటి కటకట

**- జలమండలి అధికారుల తీరుపై బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల మండిపాటు...**

**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 14, తెలంగాణ పత్రిక**..రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి వి.రాముడు యాదవ్, చంద్రావు, మాధవి నగర్, పీజీ కాలనీ, ఇతర కాలనీల మహిళలతో కలిసి జలమండలి అధికారులకు నీటి సమస్యలపై వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా బీజేఎంసీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్, బి జె ఎం సి బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి. రాముడు యాదవ్ మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాధవి నగర్ కాలనీ, పీజీ కాలనీ ఇతర కాలనీల వాసులకు నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో నీటి దాహార్తిని తీర్చాలని నీటి ఎద్దడి తలెత్తకుండా పరిష్కారం చూపాలని, వేసవి కాలం రాకముందే నీటి సమస్య ఏర్పడడం వారానికి ఒకసారి కూడా నీరు వచ్చే పరిస్థితి కనపడడం లేదు అని ఆందోళన వ్యక్తం చేశారు, ఉన్న బోర్లు అప్పుడే ఎండిపోయాయి వాటర్ ట్యాంకర్లు కొని పోయించుకునే పరిస్థితి సామాన్య మధ్యతరగతి వారికి లేదని, రోజు తప్పి రోజు ఖచ్చితంగా నీళ్లు ఇవ్వాలని, హిమాయత్ సాగర్ నుంచి వాటర్ వస్తాయని ఈ మధ్యనే వాటర్ గ్రిడ్ ప్రారంభోత్సవం చేశారు, మరి ఎందుకు వాటర్ రావడం లేదని, ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రజలకి నీళ్ల సమస్య



తలెత్తకుండా రోజు విడిచి రోజు క్రమం తప్పకుండా నీళ్లు రెగ్యులర్ గా ఇవ్వాలని వారు అన్నారు, గతంలో కేసీఆర్ సర్కార్ మిషన్ భగీరథ తో త్రాగు నీటి కష్టాలు తీర్చిందని మందువేశంలోనూ నీటి కష్టాలు లేకుండా తాగునీటి కష్టాలు తీర్చిందని గుర్తు చేశారు, నాలుగైదు సంవత్సరాల నుంచి లేని సమస్య మళ్లీ మొదలైందని వారం పది రోజులకు ఒకసారి నల్ల నీళ్లు వస్తున్నాయని ప్రజలు నల్ల నీరు ఎప్పుడు వస్తుందో అని ఎదురుచూస్తున్నారని అన్నారు, ఎన్నడూ లేని విధంగా ఫిబ్రవరిలోనే నీటి కష్టాలు మొదలయ్యాయని నగర జనాభాకు అనుగుణంగా ప్రణాళిక లేకపోవడం ఇదొక కారణమని, ఇప్పుడే ఇలా ఉంటే మునుముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు, మార్చి ఏప్రిల్ మే నెలలో తమ పరిస్థితి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు, ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి వాటర్ సమస్య లేకుండా రోజు విడిచి రోజు నీళ్లు సక్రమంగా విడుదల చేయాలని అధికారులను కోరారు.

## గాంధీభవన్ లో ప్రమాణ స్వీకారం చేసిన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు...

**కార్యక్రమానికి హాజరైన ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భోస్లే నారాయణరావు పటేల్**



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక):** ఇటీవల కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన యువజన కాంగ్రెస్ అసెంబ్లీ మరియు మండల అధ్యక్షుల ఎన్నికల్లో డిజిటల్ ఓటింగ్ ద్వారా ఎన్నికైన ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు మమ్మద్ షఫీ మరియు ఆయా మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గురువారం హైదరాబాదులోని గాంధీభవన్లో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ షఫీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన సంవత్సర కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని వాటిని ప్రజల వినియోగించుకోవాలని కోరారు.



ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాన్ని తెలంగాణ ప్రజానీకం నమ్మే పరిస్థితిలో లేదని అన్నారు. గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఎద్దేవా చేశారు. కానీ ఇప్పుడిప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. గత అసెంబ్లీ,లోక్సభ ఎన్నికల్లో పార్టీని ఆదరించిన విధంగానే ఇప్పుడు కూడా రానున్న ఎమ్మెల్సీ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల విజయం కోసం తాను ఎల్లప్పుడూ పాటు పడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ తో పాటు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సమరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు నుమాన్,లోకేశ్వరం, బాసర్, భైంసా,కుంటాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అర్ష ప్రసాద్, సంతోష్, దీక్షిత్, మహేష్ పాల్గొన్నారు.

## ప్రతీ వారంలో ఒక్కసారి యాక్సిడెంట్లు

**భద్రాచలం నుండి వాజేడు వరకు ప్రధాన రహదారికి మరమ్మత్తులు చెయ్యాలి**

**బీ ఎస్ పీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్**

**దుమ్ముగూడెం ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక ).**దుమ్ముగూడెం మండల రేగుబల్లి గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ సెక్టార్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్ మాట్లాడుతూ భద్రాచలం నుండి వాజేడు వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా డామేజ్ అయిందని ఎక్కడకక్కడ గుంతలు పడిపోయి సర్వ నాశనం అయిందన్నారు. ఇందుకు ప్రధాన కారణం ఇసుక ర్యాంపులేనని వాటి కారణంగా అడ్డు అదుపు లేకుండా అధికలోడుతో తిరిగిన లారీలే కారణమన్నారు. ఈ ప్రధాన రహదారిలో కల్వర్టులు కూడా మొత్తం డ్యామేజ్ అయ్యాయని అయినప్పటికీ వీటిని తిరిగి నిర్మించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఇటీవల కాలంలో రోడ్లు గుంతలుగా ఉండటం వల్ల కల్వర్టులు డామేజ్ లు రావడం వల్ల బైక్, ఆటో, ట్రాక్టర్, లారీ, కార్లు, బస్సులు వాహనాలకు విపరీతమైన



యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, ప్రజలకు ప్రాణ నష్టం జరుగుతుందని అన్నారు. ఇంత నష్టం జరుగుతున్నా ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకోకపోవడం సరైనది కాదని తక్షణమే ఈ రహదారికి మరమ్మత్తులు నిర్వహించి దారి పొడవున డ్యామేజ్ అయిన కల్వర్టును నిర్మించాలని, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణాని అందించాలని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలను ఐక్యం చేసి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు జక్కా వెంకట్, పార్టీ ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## గురుకుల పాఠశాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తాం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**




తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 14:నకిరేకల్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.శుక్రవారం కలెక్టర్ నకిరేకల్ లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్సీయల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్య ,భోజనం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు తమ పాఠశాలలో డ్రైనేజీ సమస్య ఉందని,అంతేకాక



విద్యార్థినిలు బట్టలు ఉతుక్కునేందుకు వాష్ ఏరియా కావాలని ,అలాగే రెండు అదనపు తరగతీ గదులు,లైబ్రరీ మంజూరు చేయాలని విన్నవించగా, ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ డ్రైనేజీ సమస్యను, వాష్ ఏరియా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. లైబ్రరీ అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని 3 నెలల్లో చేపడతామని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో వై.అశోక్ రెడ్డి,గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్ ,తదితరులు ఉన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-**14 డ్రంకన్ డ్రైవ్ కేసులోసెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ఒకరికి జైలు విధించిందని ట్రాఫిక్ ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ టి. నారాయణ ఆదేశాలతో శుక్రవారం 13 మందికి కౌన్సిలింగ్ నిర్వహించమన్నారు. అనంతరం వీరిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా 12 మందికి రూ.17,000 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.



## జెడ్పిహెచ్ఎస్ బినోలా విద్యార్థినికి డిఈఓ ప్రశంస..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-14 బినోల ఉన్నత పాఠశాల విద్యార్థిని కన్నం భవాని అడిగిన ప్రశ్నకు ప్రధానమంత్రి నుండి పరీక్ష పే చర్చలో భాగంగా జవాబు వచ్చింది. భారతదేశంలో కొంతమంది విద్యార్థులకు మాత్రమే వచ్చే ఈ అవకాశం మన జిల్లా విద్యార్థినికి రావడంతో జిల్లా విద్యాశాఖాదికారి అశోక్విద్యార్థినిని, గైడ్ ఉపాధ్యాయురాలు టి సరిత, పాఠశాల హెచ్ఎం మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులను ప్రశంసించారు.



# కస్తూర్బా గాంధీ పాఠశాల,ప్రాథమిక వైద్యశాలను ఆకస్మిక తనిఖీ

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 14:**విద్యార్థినిలు అనారోగ్యం పాలు కాకుండా కేజీబీవీ ల పరిసరాలతో పాటు వంట గది, ఇతర గదులను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ నల్గొండ జిల్లా శాలిగౌరారం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె వంటగదిని, డ్రైనేజీ ప్రాంతాన్ని పరిశీలించగా అవి రెండు అపరిశుభ్రంగా ఉండుట పై అసహనం వ్యక్తం చేస్తూ ఎప్పటికప్పుడు వంటగదిని, మురుగునీరు ప్రవహించే ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినీలతో ముఖాముఖి మాట్లాడి వారికి అందిస్తున్న భోజనం, విద్య తదితర విషయాలపై అడిగి తెలుసుకున్నారు.కేజీబీవీ పాఠశాలలో కోతుల బెడద ఉందని ,తమకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విద్యార్థినిలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే తన నిధుల ద్వారా సోలార్ పెన్సింగ్ ఏర్పాటు చేయిస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న శాలిగౌరారం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, తదితరులు ఉన్నారు.

# మల్కపేట నీల్లు కేసీర్ పుణ్యమే

## ఏఎంసి మాజీ చైర్మన్ అందె సుభాష్



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని పార్టీబి ఆర్ఎస్ మెట్ట ప్రాంతమైన సిరిసిల్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు మల్కపేట రిజర్వాయర్ ను నిర్మించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ అని కొనియాడారు. రూ 550 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టు 22 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 12.5 కిలోమీటర్ల సొరంగ మార్గం, 6 కిలోమీటర్ల పైప్ లైన్ తో చేపట్టిన అద్భుతమైన ప్రాజెక్టు మల్కపేట రిజర్వాయర్ అని అన్నారు. గత కొంతకాలంగా మల్కపేట కాలువ పరివాహక రైతులు పంటలు ఎండి అధికారుల చుట్టూ నాయకుల చుట్టూ తిరిగితే ఎట్టకేలకు నీటి విడుదలకు ఒప్పుకుని ఇప్పుడు కొందరు ఏదో తాము గొప్ప పని చేసినట్లుగా పత్రికా ప్రకటనలు ఇచ్చుకుంటున్నారని విమర్శించారు. నీటి విడుదలకు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని రైతుల కోసం ఎంతటి పోరాటం చేసేందుకు అయినా సిద్ధమని ఆయన అన్నారు ఆనాడు దూర దృష్టితో కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి అక్కడి నుండి మిడ్ మానేరు నిర్మించుకొని అక్కడినుండి మల్కపేట రిజర్వాయర్ ను పూర్తిచేసుకుని నర్మల ఎగువ మానేరుకు నీళ్లు తీసుకురావడమే కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకొని ప్రాజెక్టులు కట్టడం జరిగిందని ఈరోజు దాని ఫలితమే కాలేశ్వరం నుండి మిడ్ మానేరు లో నీళ్లు నింపి మిడ్ మానేరు నుండి మల్కపేట రిజర్వాయర్కు నీళ్లు తీసుకొచ్చి గ్రావిటీ ద్వారా గ్రామాలలో ఉన్నటువంటి చెరువులను నింపుకుంటూ అప్పర్ మానేరుకు నీళ్లు తీసుకురావడమే కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకొని రైతాంగానికి సాగునీరు త్రాగునీరు ఇచ్చుకుంటూ రైతులను ఆదుకోవాలని ఏకైక ఎజెండాగా ఆనాడు కెసిఆర్ నాయకత్వంలో రైతులకు పెద్ద పీట చేసినటువంటి ఘనత కేసీఆర్ గారికి బి ఆర్ఎస్ పార్టీకి దక్కిందని అదేవిధంగా గౌరవనీయులు సిరిసిల్ల శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల రైతాంగం కోసం సిరిసిల్ల నుండి అప్పర్ మానేరు వరకు 14 చెక్ డ్యాములు నిర్మించి రైతాంగాన్ని ఆదుకున్నటువంటి ఘనత ఈ ప్రాంత శాసనసభ్యులు కేటీఆర్ దని అన్నారు ఈరోజు కాంగ్రెస్ నాయకులు చేస్తున్నటువంటి తీరును చూస్తే నవ్విపోదురు గాక నాకెందుకు సిగ్గు అన్నట్లుగా సొమ్మొకడిది సోకొకడిది అన్నట్లుగా కాలువల వద్ద ఫోజులు కొడుతున్నారని అన్నారు ఈ సంవత్సరం కాలం పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏందో ఒరుగబెట్టిందేందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం ఆనాడు కెసిఆర్ నాయకత్వంలో వందలాది ప్రాజెక్టులు నిర్మించి అదేవిధంగా కరెంటు ఉత్పత్తి అయ్యే కేంద్రాలను నిర్మించి రైతులకు 24 గంటలు కరెంటు ఇచ్చినటువంటి గొప్ప నాయకుడు కేసీఆర్ గారు అని అన్నారు

ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ఎక్కడికక్కడ ప్రజల పక్షాన నిలదీస్తామన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వరస కృష్ణారి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి నరసింహారెడ్డి పార్టీ టౌన్ అధ్యక్షులు ఎడ్ల సందీప్ కుమార్ సీనియర్ నాయకులు మీసం రాజం ఎనగందుల నర్సింలు మాజీ సర్పంచ్ తిరుపతి నాయక్ సీతయ్య నాయక్ అసన్ బాల గౌడ్ బాల్రెడ్డి కొరి అనిల్ రాము తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన చీకటి కార్తీక్

## సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక )**కొత్తగూడెం ( ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా చీకటి కార్తీక్ ప్రమాణ స్వీకారం చేశారు. గాంధీభవన్ లో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, దీపాదాస్ మున్షి, మంత్రి కొండా సురేఖ తదితరుల సమక్షంలో మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా జక్కిడి శివచరణ్ రెడ్డి, భద్రాద్రి జిల్లా అధ్యక్షులుగా చీకటి కార్తీక్ లను ప్రమాణ స్వీకారం చేయించారు. యూత్ కాంగ్రెస్ నుండి ఎంతో మంది అనేక ఉన్నత పదవుల్లోకి వచ్చారని, రాబోయే రోజుల్లో పని చేసే వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులుగా పదవి భాద్యతలు చేపట్టిన చీకటి కార్తీక్ ను యూత్ కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్చం ఇచ్చి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మానాల మోహన్ రెడ్డి





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-14 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో కలిసి పుష్పాంజలి ఘటించిన రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి.వారితో పాటు సంజీవయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు చారగొండ వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తదితరులు

# కాళేశ్వరం టెన్షన్..



కరీంనగర్: బీఆర్ఎస్ కీలక నేతలకు కష్టాలు రెట్టింపు అయ్యాయి. కాలేశ్వరం ప్రాజెక్టులో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటెల రాజేందర్ చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు కనిపిస్తోంది. రేపో మాపో కమిషన్ వీరికినోటీసులు ఇవ్వాలని ఆలోచన చేస్తోంది. వారికి వ్యతిరేకంగా బలమైన సాక్షాధారాలను సిద్ధం చేసింది. ఇప్పటివరకే సేకరించిన ఆధారాలతో మాజీలను విచారించే పనిలో నిమగ్నమైనట్లు సమాచారంకేవలం పైసలు కోసం నిబంధనలకు తిలోధకాలు ఇచ్చినట్టు అంచనాకు వచ్చింది. ముఖ్యంగా రూల్స్ బ్రేక్‌చేసి మరీ,అప్పట్లో అధికారులు ఆనాటి ప్రభుత్వ పెద్దలకు అన్ని విధాలుగా సహకరించినట్టు గుర్తించింది.

ఈ ప్రాజెక్టుపై కాగ్ లేవనెత్తిన అంశాలు, విజిలెన్స్ రిపోర్టు, అఫిడవిట్లు వంటి నివేదికలను జ్యుడీషియల్ కమిషన్ పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటివరకు బ్యారేజీలు, పంప్ హౌస్‌ల నిర్మాణం, సివిల్ వర్క్స్ వరకు పరిమితమైన అవినీతి, చివరకు విదేశాల నుంచి తెచ్చిన మోటార్ల కోనుగోలులో భారీగా అవకతవకలు జరిగినట్టు గుర్తించింది కమిషన్. కాళేశ్వరంపై విచారణ చేపట్టిన పీసీ ఘోష్ కమిషన్, ఆసక్తికర విషయాలు బయటకు తీసినట్టు సమాచారం.కాళేశ్వరం కమీషన్ల ప్రాజెక్టుగా మారిపోయిన ట్టు తెలుస్తోంది. కింది నుంచి పైస్థాయి వరకు ఏజెన్సీలు ముడుపులు ముట్టజెప్పినట్టు ప్రభుత్వ వర్గాల మాట. ఈక్రమంలో ప్రాజెక్టు అంచనాలను అమాంతంగాపెంచేశారు. ప్రాథ మికంగా కొన్ని అంశాలను జ్యుడీషియల్ కమిషన్ నిర్ధారించినట్టు అంతర్గత సమాచారం. 204పేజీలతో ప్రాథమిక రిపోర్టు ఘోష్ క మిషన్ రెడీ చేసింది. మార్చిలోగా తుది నివేదికను ప్రభుత్వానికి ఇవ్వనుంది. కాలేశ్వరం కమిషన్ మళ్లీ ఓపెన్ కోర్టు నిర్వహించనుంది. అప్పటి ఫైనాన్స్ స్పెషల్ సీఎస్, ఇతర ఆర్థిక శాఖ అధికారులను మళ్లీ ప్రశ్నించనుంది. ఎందుకంటే గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు రుణాల సమీకరణ కోసం అనుమతుల జారీలో ఆర్థికశాఖ కీలకపాత్ర పోషించింది. కార్పొరేషన్‌కు లేని ఆదాయాన్ని ఉన్నట్లు చూపించి రుణాలు సేకరించినట్టు తెలుస్తోంది.క్రమంలో అధికారులతోపాటు అప్పటి బీఆర్ఎస్ నేత ప్రకాష్ తోపాటు బ్యారేజీల నిర్మాణ సంస్థల ప్రతినిధులను రెండురోజుల్లో విచారించనుంది. మొత్తానికి కాలేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పార్టీ కొంప కొల్లేరు చేయడం ఖాయమనే వాదన అప్పుడే నేతల్లో బలంగా వినిపిస్తోంది.

# పసుపు బోర్డు క్రెడిట్ వార్...




నిజామాబాద్: తెలంగాణకు మోడీ సర్కార్ ఇచ్చిన కానుకగా.. పసుపు బోర్డు అంటూ బీజేపీ చేసిన ప్రచారపు ఆనందం కాసేపైనా నిలవలేదు. తాము లేఖ రాయడం వల్లే ఇదంతా జరిగినట్టుగా కాంగ్రెస్ మంత్రి తుమ్మల కామెంట్ చేయడంతో కాక చెలరేగింది. మంత్రి తుమ్మల కామెంట్‌పై ఎంపీ అరవింద్ బదులిస్తూ.. ఎడ్లబండి వెళ్తున్నప్పుడు తుమ్మల అనే ఈగ వాలి తానే చక్రాలను తిప్పుతున్నట్లు భావిస్తుందని ఎద్దేవా చేశారు. దీంతో తుమ్మల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సైతం ఇదే అంశంపై స్పందించడంతో.. వ్యవహారం మరో మలుపు తీసుకుంది.కవితతో పాటు కేటీఆర్ సైతం సరిగ్గా ఇలాంటి అభిప్రాయమే వ్యక్తం చేయడంతో.. రఘునందన్ మరో కోణంలో ఈ అంశంపై స్పందించారు. ఏకంగా కవిత ఆరోగ్యంపై అనుచిత వ్యాఖ్యలు చేసి అడ్డంగా బుక్ అయ్యారు. పసుపుబోర్డును తాము స్వాగతిస్తున్నామనీ. అయితే ప్రారంభంపైనే తమకు తీవ్ర అభ్యంతరాలున్నాయన్నది కవిత వాదన. ఇదొక పార్టీ కార్యక్రమంలా నడిచిందని.తాము స్థానిక ప్రజా ప్రతినిధులమనీ.. మాకు ఆహ్వానాలు అందలేదనీ.. 2014 నుంచి 18 వరకూ పసుపుబోర్డు కోసం తాను పార్లమెంటు వేదికగా పోరాటం చేశాననీ.. పొలిటిక్స్ కోసం పసుపు బోర్డు ఏర్పాటు కాక పోతే దిగుమతులు ఆపాలి. రూ. 15 వేల మద్దతు ధర పసుపు రైతులకు ఇవ్వాలి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వెల్పూరులో ఉన్న 40 ఎకరాల స్పైసెస్ బోర్డు స్థలంలో పసుపు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు ఎమ్మెల్సీ కవిత.జక్రాన్ పల్లి దగ్గర ఎంపీ ధర్మపురి అరవింద్ ఎయిర్ పోర్టు తీసుకురావాలనీ,కంబోడియా మలేసియా లాంటి దేశాల నుంచి తక్కువ క్వాలిటీ పసుపు దిగుమతులు జరుగుతున్నాయనీ, ఇదే అంశంపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను తాను రెండు సార్లు కలిశాననీ, బోర్డుతో పాటు మద్దతు ధర ఉంటే రైతులకు న్యాయం జరిగిందని గతం నుంచీ తాము ఇదే డిమాండ్ చేశామనీ అంటారు ఎమ్మెల్సీ కవిత.పసుపు బోర్డు వచ్చిన ఆనందంకన్నా.. ఈ నేతల పోరే తమను తీవ్రంగా బాధిస్తోందని వాపోతున్నారు పసుపు రైతులు. ఎవరు చేసినా రాష్ట్రాభివృద్ధికే చేయాలి కానీ.. ఈ పేరు కోసం పోరాటాలేంటి? ఆ సమయంలో అధికారంలో ఉన్నవారు.. తమ తమ రాజకీయ అవసరాల కోసం ఆయా.. పనులు చేయడం కూడా ఒక గొప్పేనా?అంటున్నారు.ఈ మాటలను విన్న సామాన్యులు.

# వారసుల సక్సెస్ రేటు ఎంత..!

విజయవాడ: రాజకీయ పార్టీలు వారసులకు పగ్గాలు అప్పగించడం పరిపాటి. ప్రధానంగా ప్రాంతీయ పార్టీల్లో వారసులదే పార్టీలో ఆధిపత్యం.తండ్రులు, తాతలు స్థాపించిన పార్టీలను వీరు సక్రమంగా జనంలోకి తీసుకెళ్లి సక్సెస్ అవుతున్నారా? లేదా? అంటే సక్సెస్ రేటు మాత్రం తక్కువగానే ఉందని చెప్పాలి. దేశ వ్యాప్తంగా అనేక మంది ప్రాంతీయ పార్టీలను నెలకొల్పి తమ రాష్ట్రాల్లో అధికారాల్లోకి తెచ్చారు. కానీ వారసుల టైం వచ్చేసరికి మాత్రం పార్టీ వ్యవహారం మాత్రం తలకిందులవుతుంది. ఎక్కువ శాతం ఓటములు వారి ఖాతాల్లో పడుతున్నాయి. దీంతో వారసులు పార్టీని సక్రమంగా నడపలేకపోతున్నారని, తండ్రులే బెటర్ అన్న కామెంట్స్ పొలిటికల్ పార్టీల్లో ఉన్నాయి.. ఉత్తర్ ప్రదేశ్ లో సమాజ్ వాదీ పార్టీని ములాయం సింగ్ యాదవ్ నుంచి పగ్గాలు అందుకున్న తర్వాత అధికారంలోకి ఒకసారి మాత్రమే అఖిలేష్ యాదవ్ పార్టీని తీసుకు రాగలిగారు. ఎక్కువ సార్లు ఓటమి చవి చూశారు. తన తండ్రి స్థాపించిన పార్టీని సక్రమంగా నడపలేకపోయారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక బీహార్ లోనూ లాలూ ప్రసాద్ యాదవ్ రాష్ట్రీయ జనతా దళ్ నేతృత్వంలో పార్టీని అధికారంలోకి తేగలిగారు. పలుమార్లు ముఖ్యమంత్రిగా కూడా ఆయన చేశారు. కానీ ఆయన తనయుడు తేజస్వి యాదవ్ చేతుల్లోకి వచ్చిన తర్వాత అది పూర్తిగా ఓటమి అంచునే తిరుగుతూ ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీని తీసుకుంటే ఇందిరాగాంధీ పరావాలేదనిపించారు. తర్వాత రాహుల్ గాంధీ ఓకేలా పార్టీని విజయం వైపు నడిపించారు. తర్వాత వారసురాలిగా సోనియా గాంధీ కూడా రెండు సార్లు అధికారంలోకి తేగలిగారు. తర్వాత రాహుల్ గాంధీ నేతృత్వంలో రెండుసార్లు పార్టీ ఓటమి పాలయ్యింది. దక్షిణాది రాష్ట్రాల్లో... మహారాష్ట్రలో శివసేన కూడా అంతే. బాల్ థాక్రే ఉన్న సమయంలో ఒక ఊపు ఊపిన శివసేన నేడు వారసుడు ఉద్ధవ్ థాక్రే హయాం వచ్చేసరికి డీలా పడింది. రేపు ఆయన వారసుడు ఆదిత్య ధాక్రే ఏ మేరకు పార్టీని నడుపుతాడన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క ఒడిశాలో మాత్రమే తన తండ్రి స్థాపించిన పార్టీని ఐదు సార్లు అధికారంలోకి నవీన్ పట్నాయక్ తేగలిగారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అలాగే కరుణానిధిని లెగసీని స్టాలిన్ ఒకసారి అందుకున్నారు. రెండోసారి ఆయన పార్టీని అధికారంలోకి తెస్తారా? అన్నది చూడాల్సి ఉంది. కర్ణాటకలోనూ దేవెగౌడ పలుమార్లు అధికారంలోకి తెచ్చిన జేడీయూను ఆయన తనయుడు కుమారస్వామి పార్టీని అధోగతి పాల్జేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఏతా వాతా తేలిందేంటంటే దేశంలో అన్ని రాష్ట్రాల్లో వారసులను జనం పెద్దగా ఆదరించలేదు. తెలుగు రాష్ట్రాల్లో... ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఎన్టీఆర్ వారసులు ఎవరూ రాజకీయాల్లోకి రాకపోయినా ఆయన వారసుడిగా చంద్రబాబు నాలుగుసార్లు అధికారంలోకి తెచ్చారు. అదే తన తండ్రి పేరు మీద అన్న తెలుగుదేశం పార్టీ పెట్టి ఎన్టీఆర్ తనయుడు హరికృష్ణ నెగ్గుకురాలేకపోయారు. ఇక కాంగ్రెస్ పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండుసార్లు పార్టీని అధికారంలోకి తేగలిగారు.

# పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి



రామగుండం: రామగుండం నగర పాలక సంస్థలోని 33వ డివిజన్ లో నిర్వహించిన వార్డు సభలో అధికారులు పాల్గొని రేషన్ కార్డులు, మరియు ఇందిరమ్మ గృహాల దరఖాస్తుల స్వీకారణ ప్రారంభించడం జరిగిందన్నారు.ఫైట్ ఫర్ బెటర్ సొసైటి అధ్యక్షులు మద్దెల దినేష్ 33డివిజన్‌లోని అర్హులైన ప్రజలకు రేషన్ కార్డులవి మరియు ఇందిరమ్మ గృహల దరఖాస్తులు వ్రాసి, మరియు కొంతమందికి అవగాహన కల్పించి ఆధికారులకు ప్రజల పక్షాన ధరఖాస్తులు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకం అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు అందేలా చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని వారు అధికారులను కోరామన్నారు. పథకాల పేరుతో ప్రజలను అయోమయానికి గురి చేయద్దు అన్నారు. గత ఏడాది వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు సేకరించిన సంబదించిన అధికారులు చాలవరకు అర్హులైన వారికి విడుదల చేసిన జాబితాలలో పేర్లు లేక పోవడంతో అర్హులైన ప్రజలు నిరుత్సాహానికి గురైతున్నారని, పదే పదే దరఖాస్తులు పెట్టుకుంటున్నా అర్హత జాబితాలలోకి మాత్రం మా పేర్లు రావడం లేదని వాపోయారు. ముఖ్యంగా వితంతువులు, దివ్యాంగులు, దారిద్ర దిగువ రేఖకు చెందిన వారిని, అత్యంత నిరుపేదలను గుర్తించి మెదటి ప్రాధాన్యతగా వారి అర్హత జాబితా సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వము ప్రజలకు ఇవ్వదలుచుకొన్న సంక్షేమ పథకాలు పాలకులు, అధికారులు వారి వారి ఇష్టానుసారము వారికి అనుకూలమైన వారికో లేదా నచ్చిన వారికో ఇస్తే నిజంగా అర్హులకు మొండి చెయ్యి ఇయ్యక తప్పదన్నారు. కావున దయచేసి ఈ విధానానికి స్వస్తి పలుకుతూ ప్రజాపాలనలో భాగంగా నేడు పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలు నిజంగా అర్హులకే ఇస్తూ మీ పేరును పది కాలాలపాటు పదిలాంగా తలుచుకుంటారన్నారు. పాలకుల, అధికారులు వారి పొరపాటు, అత్యుత్సాహము కారణంగా ఒక పేదవాడు ఇంకా పేదవాడుగానే మిగిలిపోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మీరే కారకులు కావద్దని విన్నవిస్తూ ఏండ్ల నుండి ఈ పథకాల కోసం అర్హులైన వారు వేచిచుస్తున్నారన్నారు.కావున పారదర్శకంగా పథకాలను అర్హులకే అమలు చేయాలని దినేష్ అధికారులను కోరారు.